ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
12-5-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 101 పేజీలు : 10+4 వెల : 6.50

స్వర్ణాలయం సమీపంలో మళ్లీ భారీ పేలుడు 3లో

పంజాబ్‌లో ఆగని గ్యాస్ లీక్‌లు 5లో



## ఎన్నికైన సర్కార్‌కే అన్ని అధికారాలు

ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఊరటనిచ్చిన 'సుప్రీం'

అసెంబ్లీ అధికారానికి తిరుగులేదన్న ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం

ఢిల్లీపై కేంద్రం అధికారం పరిమితమే

2019 నాటి సింగిల్ జడ్జి తీర్పును కాదన్న బెంచి



**న్యూఢిల్లీ, మే 11:** దేశ రాజధాని ఢిల్లీలో పాలనా సర్వీసులపై నియంత్రణ ఎవరికి ఉండాలనే వివాదంలో కేంద్రానికి గట్టి షాక్ తగిలింది. ఢిల్లీ పాలన వ్యవహారాలపై సుప్రీంకోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. ఢిల్లీ ప్రభుత్వానికి అధికారాలు లేవన్న గత తీర్పును తోసిపుచ్చింది. 2019 నాటి సింగిల్ జడ్జి తీర్పుతో ఏకీభవించబోమని స్పష్టం చేసింది. ఎన్నికైన ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారి అని, నిజమైన అధికారాలు అసెంబ్లీకే ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. అధికారుల నియామకం సహా ఢిల్లీ ప్రభుత్వానికి అన్ని ≫2

రెండు 'సర్వోన్నత' విలక్షణ తీర్పులు

## సభ్యుల అనర్హతపై మా జోక్యం లేదు..



**న్యూఢిల్లీ, మే 11:** మహారాష్ట్రలో శివసేన సంక్షోభంపై సుప్రీంకోర్టులో విచారణజరిపిన సుప్రీం ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వ ఏర్పాటున చెల్లనేరదని చెప్పలేమని స్పష్టం చేసింది. అలాగే అసెంబ్లీలో బలపరీక్షను ఎదర్కొనకుండా నేరుగారాజీనామా చేసినందున ఇప్పటికిప్పుడు ఉద్ధవ్‌థాకరేను మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగించేందుకు అవకాశం లేదని, ఆదిశగా జోక్యంకూడా చేసుకోబోమని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. అలాగే తిరుగుబాటు ఎమ్మెల్యేలపై తాము అనర్హత వేటు వేయలేమని కూడా సుప్రీం బెంచ్ స్పషష్టంచేసింది. సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేస్తూ మహారాష్ట్ర గవర్నర్ బలపరీక్ష నిర్ణయాన్ని తప్పుబట్టింది. ఎమ్మెల్యేలు మహావికాస్ అగాఢీ ప్రభుత్వం నుంచి బయటికి వెళ్లారన్న సమాచారం లేకుండా, గవర్నర్ బలపరీక్ష అడగడాన్ని ≫2

స్పీకర్‌దే ఆ బాధ్యత

మహారాష్ట్ర షిండే సర్కార్‌కు ఊరట

గవర్నర్ నిర్ణయాన్ని తప్పుపట్టిన సుప్రీం

థాకరే పునర్నియామకానికి జోక్యం చేసుకోలేం

సుప్రీం కోర్టు



గురువారం హైదరాబాద్‌లో దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ లింబాద్రి

## 16 నుంచి దోస్త్ దరఖాస్తులు

### జూన్ 10 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్

20 నుంచి వెబ్ ఆప్షన్లు ప్రారంభం

### జులై 17 నుంచి క్లాసులు మొదలు: దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ లింబాద్రి

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023 దరఖాస్తులను ఈ నెల 16 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. 20 నుంచి వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను గరువారం జారీ చేశారు. దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిత్తల్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాస రావు, కళాశాల విద్య ఆర్‌జేడీలు యాదగిరి, రాజేంద్ర సింగ్, ≫7

# పార్టీల్లో 'కన్నడ' టెన్షన్



కింగ్‌లు, కింగ్ మేకర్లపై భారీగా బెట్టింగ్‌లు

ఎగ్జిట్ పోల్స్‌తో కాంగ్రెస్ నేతల్లో హుషారు

బిజెపి గెలుపు కోసం భారీగా ప్రచారం చేసిన తెలంగాణ నేతలు

హాంగ్ వస్తే జెడిఎస్ కీలక పాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే11:** యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తున్న దక్షిణాదిలోని కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పలితాలు శనివారం వెలువడనున్నాయి. దాదాపు ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్ వైపే మొగ్గు చూపాయి. ఒకటి,రెండు పోల్స్ మాత్రమే బిజెపికి ఎక్కువ సీట్లు వస్తాయని అంచనా వేశాయి. జెడీఎస్ కూడా గణనీయ సంఖ్యలో సీట్లు గెలుచుకుంటుందని లెక్కలు వేశారు. ఎగ్జిట్ పోల్స్‌ను పరిశీలిస్తే కర్ణాటకలో హాంగ్ ప్రభుత్వం ఏర్పడినా ఆశ్చర్యం లేదనిపిస్తోంది. ఈ కారణంగానే కన్నడిగుల తీర్పు ఎలా ఉండబోతుంది? అక్కడ అధికారంలోకి వచ్చే పార్టీ ఏదీ? తదుపరి ముఖ్యమంత్రి ఎవరు? అనే ఉత్కంఠ రేకెత్తిస్తోంది. కొన్ని గంటల్లోనే దీనికి తెరపడనుంది. నిజానికి కర్ణాటక ఫలితంపై దేశ వ్యాప్తంగా అసక్తి కనిపిస్తున్నప్పటికీ.. ప్రత్యేకించి తెలంగాణలో ఇంకాస్త ఎక్కువ ఆసక్తి నెలకొంది. కన్నడ తీర్పు రాబోయే తెలంగాణ ఎన్నికలపై ప్రభావం చూపుతుందని, అక్కడి ఫలితమే ఇక్కడ ప్రతిబింబిస్తుందంటూ మొదటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో చర్చలు జరుగుతున్నాయి. ఫలితాల ముందు ఈ చర్చ మరింత జోరందుకుంది. పైగా బెట్టింగ్‌లు కూడా కాస్తున్నారు. పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో కర్ణాటక ప్రాంతం కొంత ఉండేది. ఇప్పుడు లేకపోయినా తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు పొరుగు రాష్ట్రం కర్ణాటక. ఈ కర్ణాటకలో తెలుగు ఓటర్ల సంఖ్య గెలుపు ఓటములను నిర్దేశించే స్థాయిలో ఉంటూ వస్తోంది. అందుకనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి బిజెపి,కాంగ్రెస్ పార్టీల తరఫున కర్ణాటకలో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు సీనియర్ నేతలు వెళ్లారు. అక్కడే మకాం వేసి తెలుగు వారిని తమ పార్టీల వైపు తిప్పుకునే యత్నాలు చేశారు. ఈ కారణంతో పాటు కన్నడిగులకు, తెలుగువారికి ఉన్న అనుబంధాల కారణంగా కర్ణాటకలో జరిగే ప్రతి రాజకీయ పరిణామం ఆసక్తిని కనబరుస్తాయి. పైగా ఆరు నెలల తర్వాత తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితం ప్రధానంగా తెలంగాణలోని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తుందా? కర్ణాటక ఎన్నికలతో తెలంగాణ ఎన్నికలను ముడివేయడం దేనికి? అనేవి ఆసక్తికర అంశాలే.

కర్ణాటక ఎన్నికలు జరిగిన ఆరు నెలల తర్వాత... ఈ ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరుగబోతున్నాయి. దక్షిణాదిలో కర్ణాటక తర్వాత ఎన్నిలకు సిద్దమవుతున్న రాష్ట్రం తెలంగాణయే. అక్కడి పరిస్థితులు, ఇక్కడి పరిస్థితులు ఒకే మాదిరిగా ఉంటాయని, అక్కడక్కడా ప్రధానంగా మూడు పార్టీల మధ్యే పోటీ నెలకొనడం, అందునా ≫2



## రేణుక రాథోడ్ బెయిల్‌పై విడుదల

ప్రశ్నపత్రాల లికేజీ కేసు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే11:** టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో ఏ3గా ఉన్న రేణుక రాథోడ్ బెయిల్‌పై విడుదలయ్యారు. నాంపల్లి కోర్టు బుధవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసినప్పటికీ.. పూచీకత్తులు సమర్పించడంలో ఆలస్యమైంది. రేణుక తరపు న్యాయవాదులు గురువారం పూచీకత్తులు సమర్పించడంతో కోర్టు బెయిల్ ఆర్డర్ కాపీలను జారీ చేసింది. ఆమె తరఫు న్యాయవాది చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు బెయిల్ ఆర్డర్ కాపీ అందించడంతో జైలు అధికారులు రేణుకను సాయంత్రం విడుదల చేశారు. మార్చి 13న బేగంబజార్ పోలీసులు రేణుకతో పాటు మిగతా నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అప్పటి నుంచి రేణుక చంచల్‌గూడ మహిళా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. రేణుక అనారోగ్యం, మహిళ కావడం,దర్యాప్తు అంతిమ దశలో ఉందన్న కారణాలతో బెయిల్ మంజూరు చేయాలని ఆమె తరపు న్యాయవాది జి.శ్రీనివాసరావు ≫2



## ఉదయ్ కుమార్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దు

### అవినాష్ ప్రమేయమూ ఉంది: సిబిఐ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే11:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించిన డైరీని సిబిఐ అధికారులు న్యాయస్థానానికి సమర్పించారు. ఈ సందర్భంగా కేసులో ఏ6గా ఉన్న గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటీషన్‌పై గురువారం ఇరు వర్గాలు సిబిఐ కోర్టులో వాదనలు వినిపించాయి. హత్య కేసులో ఉదయ్‌కుమార్‌రెడ్డికి బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం ≫2

## ఆగని జెపిఎస్ సమ్మె

డిమాండ్‌లకు ప్రభుత్వం నో...

### చర్చలకు పిలిచారన్న ప్రచారం అవాస్తవం: మంత్రి ఎర్రబెల్లి

**హైదరాబాద్ మే 11 ప్రభాతవార్త:** జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శులు (జెపిఎస్) సమ్మె యధావిధిగా కొనసాగుతుంది. ప్రభుత్వం నుంచి తమకు సానుకూల నిర్ణయం వచ్చే వరకు సమ్మె చేస్తామంటున్నారు. గురువారం 14వ రోజులు కూడా యధావిధిగా సమ్మెను కొనసాగించారు. కాగా ప్రభుత్వం జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శులను చర్చకు పిలిచారన్న ప్రచారం అవాస్తవం అన్నారు. ప్రభుత్వం తరుపున ఎవరూ జెపిఎస్‌లను చర్చలకు పిలవలేదన్నారు. కార్యదర్శులు ఫోన్‌లో తనకు సమస్యలు చెప్పుకున్నారని, అయితే సమ్మె విరమించాలని వారికి సూచించినట్లు తెలిపారు. ప్రభుత్వం చర్చలకు పిలిచిందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. నిబంధనలు, ఒప్పందాలకు విరుద్దంగా చేస్తున్న సమ్మెను వెంటనే విరమించాలని మరోసారి ఎర్రబెల్లి స్పష్టం చేశారు. జెపిఎస్‌లు సమ్మె చేయడం ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందానికి విరుద్దంఅన్నారు. సంఘాలు ఏర్పాటు చేసి సమ్మెల చేస్తూ ఎలాంటి డిగమండ్‌లకు దిగబోమని ప్రభుత్వానికి జెపిఎస్ బాండ్ రాసిచ్చారన్నారు. ఒప్పందాలు ఉల్లంఘిస్తూ సమ్మెకు దిగిన తీరు సరైంది కాదన్నారు. సమ్మె విరమిస్తే జెపిఎస్‌ల విషయంలో సిఎం కెసిఆర్ ననానుకూలంగా నిర్ణయం తీసుకుంటారని ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమ్మెను విరమించి విధుల్లోకి చేరాలని జెపిఎస్‌లకు మంత్రి సూచించారు.

## 'పంచాయతి' సమ్మెకు పూర్తి మద్దతు


వచ్చేది బిజెపి ప్రభుత్వమే

సంగారెడ్డి నిరుద్యోగ మార్చ్ ర్యాలీలో బండి సంజయ్

**సంగారెడ్డి బ్యూరో మే 11,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని బిజెపి రాష్ట్రఅధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. గురువారం సంగారెడ్డిలో ఉమ్మడి మెదక్‌జిల్లా నిరుద్యోగ మార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన బంది సంజయ్ సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్దనిర్వహించిన బహిరంగా సభలో మాట్లాడుతూ రాష్ట్రంలోని బిఆర్‌ఎస్‌పార్టీకి చరమగీతం పాడాల్సి అవసరం అసన్నమైందని అన్నారు. రాష్ట్రంలోని 30లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం అడుతున్న రాష్ట్రప్రభుత్వానికి తగిర పమయంలో బుద్ధి చెప్పేందుకు నిరుద్యోగులు సిద్దంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలోని జూనియర్ పంచాయతీ కార్యాదర్శులు చేపట్టిన సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉంటుందని బండి సంజయ్ తెలిపారు. తమ సమ్మెను కొనసాగించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని ఆమలు చేయకుండా బెదిరింపులకు పాల్పడుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగనే జూనియర్‌పంచాయతీ కార్యదర్శులకు పేస్కేల్ ఇస్తుందని హామీ ఇచ్చారు. ఉద్యమ సమయంలో ఆడ్రస్‌లేని కెటిఆర్ రాష్ట్రఏర్పాటు ఆయ్యాక పదవులు అనుభవిస్తున్నాడని అన్నారు. ప్రధాని మెడిని విమర్శించే స్థాయి కెటిఆర్‌కులేదని అన్నారు. కెసిఆర్‌కు దోచుకోవడం,దాచుకోవడం తప్ప మరో ధ్యాస లేదని విమర్శించారు. కేంద్రం నిధులతో చేపట్టిన పనులను తమపనులంటూ చెప్పకుంటూ పబ్బంగడుపుకుంటున్నాడని ఆరోపించారు. ప్రజల దృష్టిమళ్లించి పాలన సాగిస్తున్నాడని అన్నారు. ఇక్కడ దాచుకున్న ధనాన్ని దుబాయ్, మస్కట్, లండన్‌లలో పెట్టుబడులు పెడుతున్నారని ఆరోపించారు. సంగారెడ్డి నిరుద్యోగ్ మార్చ్ అనంతరం ఖమ్మం,ఆదిలాబాద్, ఇందూర్,హైదరాబాద్‌లో నిర్వహించున్నట్లు బండి సంజయ్ తెలిపారు. ఈనెల 14న, హన్‌మాన్ జయంతి సందర్భంగా కరీమ్‌నగర్‌లో హిందు ఎక్తా యాత్ర నిర్వహించన్నునట్లు అయన తెలిపారు. ఇందులో అధిక సంఖ్యలో పాల్గొని కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని ≫2



గురువారం సంగారెడ్డి ఉద్యోగ మార్చ్ ర్యాలీలో ప్రసంగిస్తున్న బండి సంజయ్



## విద్యార్థి హారీశ సప్లిమెంటరీ రాసేలా అనుమతించాలి

-హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే11:** ఇటీవల పదో తరగతి హిందీ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో డీబార్ అయిన కమలాపురం విద్యార్థి హరీశ్ తండ్రి మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం విడుదలైన ఎస్‌ఎస్‌సి ఫలితాల్లో మాల్ ప్రాక్టీస్ కేటగిరీలో హరీశ్ ఫలితాలను బోర్డు నిలిపివేసింది. దీంతో తన కుమారుడి ఫలితాలను వెల్లడించేలా... సప్లిమెంటరీ పరీక్షలకు అనుమతించేలా ఆదేశించాలని కోరుతూ హరీశ్ తండ్రి ఉన్నత న్యాయస్థానంలో లంచ్‌మోషనన దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై వేసవి ≫2

## మరణించిన మానవత్వం!

### కన్న కూతురును గొడ్డలితో నరికి చంపిన కసాయి



నిందితుడు సదయ్య



చిన్నారి రజిత (ఫైల్)

నిందితుని అప్పగించాలని పోలీసులపై దాడి

భట్టుపల్లిలో ఉద్రిక్తత

**మంథని - ప్రభాతవార్త:** కంటికి రెప్పలాగా కాపాడాల్సిన కన్నతండ్రి కసాయిగా మారిన అభం శుభం తెలియని 10సంవత్సరాల కుతూరును అతి దారుణంగా గొడ్డలితో నరికి చంపిన సైకో సంఘటన గురువారం పెద్దపల్లి జిల్లామంథని మండలం భట్టుపల్లి గ్రామంలో జరిగింది. వివరాలు ఈవిధంగా ఉన్నాయి మండలంలోని భట్టుపల్లి గ్రామానికి చెందిన గుండ్ల సదయ్య ≫2



## సమయ పాలనలో బెస్ట్.. శంషాబాద్ ఎయిర్ పోర్టు

**శంషాబాద్ మే11,ప్రభాతవార్త:** జిఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రపంచంలోనే అత్యంత సమయపాలన కలిగిన విమానాశ్రయంగా గుర్తింపు పొందింది. ఏవియేషన్ ఎనలిటికల్ సంస్థ సిరియమ్ ఇటీవల విడుదల చేసిన నివేదికలో హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం మార్చి 23నెలలో 90.43శాతం ఆన్ టైమ్ పెర్ఫామెన్స్‌ను నమోదు చేసింది. ఈ నివేదికలో ప్రపంచంలోనే 90% మార్కును దాటిన ఏకైక హైదరాబాద్ విమానాశ్రయం..సిరియమ్ ఈ ఏడాది మార్చి నెలలో ప్రపంచవ్యాప్తంగా 5మిలియన్లకు పైగా విమానాలను సమీక్షించింది. హైదరాబాద్ ≫2



మంథని మండలం భట్టుపల్లి గ్రామంలో పోలీసులను అడ్డుకున్న గ్రామస్థులు

# గొడ్డలితో నరికి చంపిన కసాయి

తాగుడుకు బానిసగా మారి గతకొన్ని రోజులుగా సైకోగా వ్యవహారిస్తు గ్రామంలో కనిపించిన వారిని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసుకుంటూ జీవిస్తున్నాడు. గురువారం ఉదయం గ్రామంలోని బెల్టుషాపువద్ద కు పోయి మద్యం ఇవ్వాలని బెదిరించగా షాపు యజమాని దూపం శ్రీనివాస్ ఉద్దర ఇవ్వనని చెప్పటంతో ఇంటికి వచ్చిన సదయ్య అవేశంతో ఇంటిలోని గొడ్డలిని తీసుకుని బెల్టుషాపు వద్దకు వెళ్లి షాపు యజమాని తలపై తీవ్రంగా దాడిచేయటంతో షాపు యజమాని తలపగి ప్రమాదకర పరిస్థితిలోకి వెళ్లాడు. వెంటనే ఆవేశంతో సదయ్య అదే గొడ్డలిని తీసుకుని ఇంటికి ఇంటిలో నిద్రిస్తున్న చిన్నారి రజిత (10)పైన అమానుషంగా గొడ్డలితో దాడిచేసి తలపైన తీవ్రంగా గాయపర్చటంతో అక్కడికక్కడే మృతిచెందింది. తరువాత ఇంటి ముందు గొడ్డలి తో అడ్డువచ్చిన వారిపై దాడిచేసే ప్రయత్నం చేశారు. కాగా సదయ్య కొడుకు రాత్రి ఇంటిలో నిద్రించకపోవటంతో అతను బతికిపోయాడు. కాగా తన చెల్లిని దారుణంగా చంపిన తండ్రిపైకి కొడుకు దాడిచేయటానికి ప్రయత్నించగా కొడుకును కూడ చంపటానికి గడ్డపారతో సదయ్య దాడిచేయగా కొడుకు చేతికి గాయమైంది. ఇంతలోనే చుట్టుపక్కలవారు అక్కడిచేరుకుని సదయ్యపైన దాడిచేశారు. ఈ సంఘటన విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి నిందితున్ని అదుపులోకి తీసుకోవటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గ్రామస్థులు హంతకున్ని తమకు అప్పగించాలని అతనిని ఇక్కడే అంతమొందిస్తామని వారు పోలీసు వాహానానికి అడ్డుగా నిలిచి వాహనం వెళ్లకుండా రోడ్డుపైన కట్టెలు పెట్టారు. కాగా పోలీసు వాహనంలో ఉన్న హంతకుడు సదయ్యను గ్రామస్థులు తమకు అప్పగించాలని పోలీసువాహాన్ని సైతం ధ్వంసం చేశారు. ఒక దశంలో పరిస్థితి అదపుతప్పిపోయింది. గ్రామస్తులు కారంపొడిని పోలీసులపైన చల్లి నిందితున్ని అక్కడే హతమారుస్తామని ప్రయత్నం చేశారు. పరిస్థితి అదుపుతప్పుతుందని తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలానికి నికి గోదావరిఖని ఏసిపి గిరిప్రసాద్, మంథని సిఐ సతీష్, చేరుకోవటంతో పాటు అదనపు బలగాలను గ్రామానికి తీసుకవచ్చారు. దాదాపు 4గంటల పాటు గ్రామస్థులకు పోలీసులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదానికి దిగారు. పోలీసులు ఎంత నచ్చచెప్పినను వారు శాంతించలేదు. చివరకు ఎసిపి రంగంలోకిదిగి మైకుద్వార వారికి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. హంతకుడు సదయ్య ఎట్టిపరిస్థితితుల్లో బయటకు రాదని అతనిపైన చట్టపరంగా కఠిన శిక్ష పడేవిధంగా చూస్తామని అవసరమైతే ఫాస్ట్‌ట్రాక్ కోర్టుద్వారా విచారణ జరిపించే విధంగా చూస్తామని గ్రామస్తులకు హామి ఇవ్వటంతో వారు శాంతించారు. ఇదిలా ఉండగా గొడ్డలి దెబ్బతో తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్‌ను కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. చిన్నారి రజిత మృతదేహానికి పోస్టుమార్టం చేసిన తరువాత గ్రామస్థులు అశ్రునయాలతో అంత్యక్రియలు నిర్వహించారు. కాగా ఈ సంఘటనతో గ్రామంలోని ప్రజలు భయం గుప్పిట్లో ఉన్నారు.

# 'పంచాయతి' సమ్మెకు పూర్తి మద్దతు

కోరారు. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీ పరీక్షల్లో ఒక్కటి కూడ స్కామ్ జరగలేదని గుర్తుచేశారు. నిరుద్యోగులలో బరోస కల్పించడానికే నిరద్యోగ మార్చ్‌ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. సమావేశంలోమెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలా బిజెపి పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే రఘునందన్ రావు, నాయకులు బాబుమోహన్, రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, కొండాపురం జగన్ తదితరులు పాల్గొన్నారు.

# బెయిల్‌పై విడుదల

తాజాగా న్యాయస్థానానికి విన్నవించారు. దీంతో ఆమెకు న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. టిఎస్‌పిఎస్సీలో పనిచేస్తున్న ప్రవీణ్‌తో ఉన్న పరిచయం మేరకు రేణుక ఏఈ ప్రశ్నాపత్రం కొనుగోలు చేసింది. తన భర్త డాక్యానాయక్(ఏ4), సోదరుడు రాజేశ్వర్ నాయక్ ఆ పేపర్‌ను పలువురికి విక్రయించారు. వనపర్తిలోని గురుకుల పాఠశాలలో హిందీ పండిట్‌గా రేణుక పనిచేసే సమయంలో ప్రవీణ్‌తో పరిచయం ఏర్పడింది. మిదే కేసులో నిందితులుగా ఉన్న రమేశ్, ప్రశాంత్‌రెడ్డికి సైతం నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రమేశ్ బెయిల్ ఆర్డర్‌ను చంచల్‌గూడ జైలుకు సకాలంలో అందించకపోవడంతో ఆయన శుక్రవారం ఉదయం విడుదల కానున్నారు. ప్రశాంత్‌రెడ్డికి సంబంధించిన పూచీకత్తులు సమర్పించకపోవడంతో కోర్టు ఇంకా బెయిల్ ఆర్డర్ ఇవ్వలేదు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టు

విమానాశ్రయం గ్లోబల్ ఎయిర్‌పోర్టు, లార్జ్ ఎయిర్‌పోర్టు విభాగాలు రెండింటిలో అగ్రస్థానంలో నిలిచింది. ఈ విమానాశ్రయం నవంబర్ 22లో 88.44శాతం ఓటిపితో లార్జ్ ఎయిర్‌పోర్టు విభాగంలో 4వ స్థానంలో నిలిచింది. వాస్తవ నిష్క్రమణ సమయం 80శాతం లేదా మెరుగైన కవరేజీని కలిగి ఉన్న వాస్తవ గేట్ డిపార్చర్ సర్వీస్, మరియు మూడు ప్రాంతాలకు సేవలు అందించే విమానాశ్రయాల ప్రాతిపదికగా దీనిని నిర్ణయించారు. హైదారబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సీఈఎ ప్రదీప్ పనికర్ మాట్లాడుతూ....మా విమానాశ్రయాన్ని ప్రపంచంలోనే అత్యంత సమయపాలన కలిగిన ఎయిర్‌పోర్టుగా గుర్తించినందుకు సంతోషిస్తున్నాము నిరాటంకమైన ప్రయాణ అనుభవాన్ని అందించడం ప్రయాణికులు తమ గమ్యస్థానాన్ని సమయానికి చేరుకునేలా చేయడంలో మా అచంచలమైన నిబద్ధతను ఇది నిదర్శనం చాలా ఏళ్లగా మేము నూతన సాంకేతిక ఆవిష్కరణలను అమలు చేస్తూ మా కార్యచరణ పద్దతులను మెరుగుపరచాము విమానాశ్రయ పనితీరును మరింత పెంచడం కోసం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించామని తెలిపారు. ప్రయాణికులు సాఫీగా ప్రయాణించేలా చేయడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్న మా ఎయిర్‌లైన్ భాగస్వాములు, ఇతర వాటాదారులు మా సిబ్బందికి దన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ప్రారంభం నుంచి దేశంలోని విమానాశ్రయ రంగానికి అనేక నూతన సాంకేతిక ఆవిష్కరణలను అందించిందని ప్రదీప్ పనికర్ తెలిపారు.

# సభ్యుల అనర్హతపై మా జోక్యం లేదు..

తప్పుబట్టింది. ఉద్ధవ్ థాక్రే మెజారిటీ కోల్పోయారని గవర్నర్ నిర్ధారణకు రావడం సరికాదని వ్యాఖ్యానించింది. గవర్నర్ తన విచక్షణాధికారాలు అమలుచేసిన తీరు చట్టబద్ధంగా లేదని సుప్రీం వ్యాఖ్యానించింది. కొత్త విప్ నియామకం రాజ్యాంగ బద్ధం కాదనిసుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పునిచ్చింది. అనర్హత పిటిషన్లకు ఎన్నికల సంఘం ప్రొసీడింగ్స్‌కు మధ్య సంబంధం లేదని తెలిపింది. నబం రేజియా జడ్జిమెంట్, అనర్హత పిటిషన్లు పెండింగ్, స్పీకర్ పాత్ర తదితర అంశాలను ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనానికి బదలీ చేసింది. చీలిక వర్గానికి శివసేన అని చెప్పుకునే అధికారం లేదు. బలపరీక్ష ప్రాతిపదికన పార్టీ గుర్తు కేటాయించడం సరికాదు. మహారాష్ట్ర గవర్నర్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధం. పార్టీ వ్యవహారాల్లో గవర్నర్ జోక్యం రాజ్యాంగ సమ్మతం కాదు. ఉద్ధవ్ థాక్రే సిఎం పదవికి రాజీనామాచేశారు. బలపరీక్ష ఎదుర్కోలేదు. కాబట్టి స్టేటస్‌కోను పునరుద్ధరించడం సాధ్యం కాదు. అందువల్ల థాకరేను తిరిగి సిఎంగా నియమించలేం అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అలాగే గోగ్వాలేను స్పీకర్ విప్‌గా నియమించడం ఎంతమాత్రం చెల్లదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో స్పీకర్ పాత్రను విస్తృత ధర్మాసనం శంకించింది. థాకరే ఎలాంటి బలపరీక్షను ఎదుర్కొనలేదని, ఆయన రాజీనామా చేసారని, అందువల్ల గవర్నర్ షిండే బలమైన బిజెపితో కలిసి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేయడానికి మద్దతిఇచ్చారనిసుప్రీం వివరించింది. అలాగే తిరుగుబాటుచేసిన 15 మంది ఎమ్మెల్యేల అనర్హతపై సహేతుకమైన వ్యవధిలోపు తన నిర్ణయాలుప్రకటించాలని స్పీకర్‌కు సూచించింది. సిఎం ఏక్‌నాథ్‌షిండేతో సహా 15 మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటుచేసిన సంగతి తెలిసిందే. అలాగే పార్టీలమధ్య నెలకొన్న అగాథానికి తెరదించేందుకు అసెంబ్లీలో ఎలాంటి బలపరీక్ష కూడా నిర్వహించలేదని, పార్టీ రాజ్యాంగం ప్రకారమే అసమ్మతిని పరిష్కరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అనర్హత వేటు విచారణ పిటిషన్లు పెండింగ్‌లో ఉండగానే గవర్నర్ షిండేను ప్రభుత్వం ఏర్పాటుచేసేందుకు ఆహ్వానించారని, అలాగే తిరుగుబాటుచేసిన అసమ్మతి ఎమ్మెల్యేల అనర్హత విచారణ అప్పటి డిప్యూటీస్పీకర్ నరహరి జిర్వాల్‌వద్ద పెండింగ్‌లో ఉండగానే షిండేను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించారన్నారు. అనర్హత వేటు పరిశీలించాల్సిఉంది స్పీకర్ పరిధిలో ఉందని, సహేతుకమైన గడువులోపు వాటిపై నిర్ణయం తీసుకోవాలని మహారాష్ట్ర స్పీకర్‌కు సూచించింది. థాకరే బలపరీక్షను కోరుకోలేదని, ముందుగానే రాజీనామాచేసారని అందువల్ల గవర్నర్ ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించడం సబబేనని బెంచ్ అభిప్రాయపడింది. శివసేన విప్‌గా షిండేశిబిరం గోగావాలేను నియమిస్తూ తీసుకున్న నిర్ణయం ఎంతమాత్రం చెల్లనేరదని చట్టబద్ధం కాదని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. షిండే ప్రభుత్వంలోకానీ, థాకరేను తిరిగి ముఖ్యమంత్రిగా కొనసాగించాలన్న నిర్ణయంలో తాము జోక్యంచేసుకోలేమని కూడా సుప్రీం వ్యాఖ్యానించింది. బలపరీక్షను కూడా ఎదుర్కొనని సిఎంను కోర్టు జోక్యంచేసుకుని ముఖ్యమంత్రిగా ఎలా పునర్నియామకానికి ఆదేశాలిస్తుందని జస్టిస్ ఎంఆర్‌షా ప్రశ్నించారు. బలపరీక్ష ద్వారా థాకరే అధికారంనుంచి ఉద్వాసనకు గురయిన నాయకుడు కాదని అందువల్ల విశ్వాసపరీక్ష ఓటును సరైన మార్గంలో గవర్నర్ ప్రయోగించలేకపోయారని, అంతేకాకుండా థాకరేకూడా బలపరీక్షను కోరుకోలేదని వెల్లడించారు. అందువల్లనే ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించినట్లు సుప్రీం అభిప్రాయపడింది.

# ఎన్నికైన సర్కార్‌కే అన్ని అధికారాలు

అధికారాలు ఉంటాయని తెలిపింది. శాంతి భద్రతలు, భూ వ్యవహారాలపై మాత్రమే కేంద్రానికి అధికారం ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. ఢిల్లీ ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ మధ్య చాలా కాలంగా వివాదాలు తలెత్తుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో వీరి అధికారాల పరిధిపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఢిల్లీ ప్రభుత్వానికి, కేంద్రానికి అధికారాలు ఉంటాయని, కానీ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి వారి అభీష్టం మేరకు నిర్ణయాలు తీసుకునే అధికారం ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దీంతో అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి భారీ ఊరట లభించినట్లయింది. దేశరాజధాని ప్రాదేశిక ప్రభుత్వం(జిఎన్‌సిటిడి) పరిధిలో ఉన్న అఃలభారత సర్వీసులు కూడా జిఎన్‌సిటిడి పరిధిలోనే ఉంటాయని, పోలీసులు, శాంతిభద్రతలు మినహాయించి ఇతరత్రా అన్ని వ్యవహారాలు ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానిదేనని చంద్రచూడ్ ఆధ్వర్యంలోని బెంచ్‌స్పష్టంచేసింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలకు అధికారాలు లేనిపక్షంలో వారి బాధ్యతలు నిర్వర్తించలేరని అధికారులు మంత్రులకు బాధ్యతాయుతంగా రిపోర్టుచేయనిపక్షంలో సమిష్టి బాధ్యతల తత్వం దెబ్బతింటుందని చెప్పారు. మంత్రులకు సివిల్ సర్వీసుల్లోని అధికారులను పర్యవేక్షించే అధికారాలు లేకపోవడం రాజ్యాంగ విరుద్ధమని బెంచ్ వ్యాఖ్యానించింది. 2019లో జస్టిస్ భూషణ్ ఇచ్చిన తీర్పుతో తాము ఏకీభవించలేమని, ఢిల్లీ ప్రభుత్వానికి ఎలాంటి పాలనాపరమైన సర్వీసుల్లో అధికారాలు లేవనడం అంగీకరించలేమని చంద్రచూడ్ అధ్వర్యంలోని న్యాయమూర్తుల బెంచ్ వ్యాఖ్యానించింది. కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం మధ్య తలెత్తిన అధికారాల వివాదంపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేయాలని తమకున్న విధులు అధికారాలను కూడా స్పష్టంచేసేవిదంగా ఉత్తర్వులు జారీచేయాలన ఇకోరుతూ సుప్రీంలో పిటిషన్‌దాఖలుచేసింది. ఐఎఎస్, ఐపిఎస్, డానిక్స్, డానిప్స్ వంటి సర్వీసుల అధికారులు బదలీలు, నియామకాల్లో కేంద్రానికే అధికారాలని చెప్పడంపై కేజ్రీవాల్‌ప్రభుత్వం తీవ్రనిరసన వ్యక్తంచేసింది. జస్టిస్ భూషణ్ తన తీర్పులో ఆనాడు ఢిల్లీప్రభుత్వానికి పాలనాపరమైన సేవల్లో ఎలాంటి అధికారాలు లేవని స్పష్టంచేసారు. జాయింట్‌డైరెక్టర్ ఆపై అదికారులను బదలీ, నియామకంచేసే అధికారాలు కేవలం కేంద్ర ప్రభుత్వానికే ఉంటుందని ఇతర అధికారులు అందరూ కూడా ఢిల్లీప్రభుత్వ పరిధిలోనే ఉంటారని స్పష్టంచేసింది. లెఫ్టినెంట్ గవర్నర్ అధికారాలపై కేజ్రీవాల్‌ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. సేవలపై అధికారాలు లేనిపక్షంలోప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగించడం కూడా కష్టం అవుతుందని కేజ్రీవాల్‌ప్రభుత్వం వాదనలు వినిపించింది. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలకు తమ ప్రభుత్వంలోని అధికారుల బదలీలు, నియామకాలు, ఉద్యోగుల కేటాయింపు వంటివి తప్పనిసరిగా ఉండాలని ఆప్‌ప్రభుత్వం వాదనలు వినిపించింది. రాజ్యాంగంలోని 239 ఎఎ అధికరణం ఢిల్లీ అసెంబ్లీకి కార్యనిర్వాహక అధికారాలను కూడా దఖలుపరిచిందని, అంతేకాకుండా చట్టాలురూపొందించుకునే హక్కులు కూడా కల్పించిందన్నారు. ఎన్నికైన ప్రభుత్వాలు తమకున్న కార్యనిర్వాహక అధికారాలను వినియోగించవచ్చని వాదించింది. అయితే దేశరాజధాని ప్రాంతంలో మొత్తం అధికారాలు కేంద్రానిక ఇమాత్రమే ఉంటాయని, లెఫ్టినెంట్ గవర్నర్ పాత్రను కేవలంపరిమితంచేయకూడదని ఎన్నికైన ప్రభుత్వం తీసుకనే నిర్ణయాలను సమీక్షించే అధికారాలు ఎల్జీకి ఉంటాయని వాదించింది. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం బెంచ్ చివరకు ఎన్నికైన ప్రభుత్వానికే అధికారాలుంటాయని స్పష్టంచేసింది.



నేషనల్ టెక్నాలజి డే సందర్భంగా గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు వస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ తదితరులు

# పార్టీల్లో 'కన్నడ' టెన్షన్

బిజెపి, కాంగ్రెస్ బరిలో ఉండటం ఈ చర్చకు ఆజ్యం పోస్తున్నాయి. దీంతో అక్కడ ఫలితమే ఇక్కడ ప్రతిబింబిస్తుందనే చర్చ ఇందులో భాగమేనని అంటున్నారు. కన్నడనాట కాంగ్రెస్ గెలిస్తే ఇక్కడ కాంగ్రెస్‌కు సానుకూలమవుతుందని... ఒకవేళ అక్కడ బిజెపి గెలిస్తే ఇక్కడ బిజెపికి మైలేజ్ లభిస్తుందని, ఒకవేళ అక్కడ కాంగ్రెస్ గెలిస్తే ఇక్కడ కాంగ్రెస్‌కు ఊపు వస్తుందని అంచనా. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే దాని ప్రభావం తెలంగాణలో ఉంటుందని, ఎన్నికల ఖర్చుల సమస్య కూడా తీర్చుకోవచ్చని టిపిసిసి భావిస్తోంది. అదీగాక ప్రియాంకగాంధీని పార్లమెంట్ ఎన్నికల బరిలో దింపాలని ఇక్కడ కాంగ్రెస్ నేతలు ప్రణాళికను సిద్ధం చేసుకునే అవకాశం ఉంది. ఒకవేళ కర్ణాటకలో హంగ్ వస్తే జెడిఎస్ కీలక పాత్ర వహించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రాజకీయాల పరంగా చర్చించుకునే అవకాశం ఉంటుందని బిఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నాయి. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కర్ణాటకలో జెడిఎస్ మిత్ర పక్షంగా ఉండి బిఆర్ఎస్ పలు ఎంపీ స్థానాల నుంచి పోటీ చేయాలని భావిస్తోంది. తెలంగాణలో ఈసారి హాట్రిక్ విజయం సాధిస్తామని, మూడోసారి ముఖ్యమంత్రి కెసిఆర్ అవుతారని బిఆర్ఎస్ ధీమా వ్యక్తం చేస్తోంది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణలో ఏ పార్టీకి సానుకూలం? ఏ పార్టీకి ప్రతికూలం? అనే చర్చలో అర్థం లేదని, హేతుబద్దత కొరవడిందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. కర్ణాటకలో బిజెపి అధికార పార్టీగా, కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఎన్నికల బరిలో తలపడ్డాయని గుర్తు చేసుకోవాలని అంటున్నారు. అక్కడ పార్టీలను ఇక్కడ పరిస్థితులతో ముడిపెట్టడం అర్థవంతంగా లేదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపిలు విపక్ష పార్టీలుగా ఉన్నాని, బిఆర్ఎస్ అధికార పార్టీ అనే విషయాన్ని మరచిపోకూడదని అంటున్నారు. కర్ణాటకలో జెడిఎస్ ప్రభావవంతమైన పార్టీగా ఉన్నప్పటికీ తెలంగాణలో బిఆర్ఎస్‌తో సరిపోల్చలేము. బిజెపి తెలంగాణలో పుంజుకంటున్నా అధికారాన్ని ఏర్పాటు చేసే పరిస్థితి ఆ పార్టీకి రాకపోవచ్చని, ఈసారి ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలుచుకుని ప్రధాన ప్రతిపక్షంగా ఎదగడమే బిజెపి లక్ష్యమనే ప్రచారం ఉంది. ఏదీ ఏమైనప్పటికీ కర్ణాటక ఎన్నికల ఫలితం కోసం తెలంగాణ ప్రధాన రాజకీయ పక్షాలు ఎదురు చూస్తున్నాయి.

## వారం - వర్జ్యం

12-5-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
సప్తమి ఉ.10-32; శ్రవణం మ.02-36
వర్జ్యం సా.06-19 ల 07-48
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రశాంతంగా గడుస్తుంది. వృత్తి వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** ధన లాభం. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**మిథునం:** అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**కర్కాటకం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**సింహం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**కన్య:** కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. ప్రయాణ సూచన.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

**వృశ్చికం:** ఉద్యోగులకు బాగుంటుంది. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**ధనుస్సు:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**మకరం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక వత్తిడి ఉంటుంది.

**కుంభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. చిరు వ్యాపారులకు శుభ యోగం.

**మీనం:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఓర్పు అవసరం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# బెయిల్ ఇవ్వొద్దు

చేస్తారని సిబిఐ తెలిపింది. హత్య కేసులో ఉదయ్ కుమార్‌రెడ్డి ప్రమేయంపై ఆధారాలు సేకరించాకే అరెస్ట్ చేశామని కోర్టుకు వివరించింది. ఈ మేరకు సిబిఐ కౌంటర్ దాఖలు చేస్తూ బెయిల్ ఇవ్వొద్దని కోరింది. వాదనలు విన్న న్యాయస్థానం... బెయిల్ పిటిషన్‌పై ఉత్తర్వులను ఈనెల 15కు వాయిదా వేసింది. మరోవైపు వివేకా హత్యకు కుట్ర, సాక్ష్యాల ధ్వంసంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రమేయం ఉందని కౌంటర్‌లో సిబిఐ పునరుద్ఘాటించింది. వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, గంగిరెడ్డితో కలిసి పన్నిన కుట్రలో, సాక్ష్యాలు చెరిపివేయడంలో ఉదయ్‌కుమార్‌రెడ్డి పాత్ర పోషించాడు కాబట్టి ఆయనకు బెయిల్ ఇవ్వొద్దని సిబిఐ కోరినట్లు సమాచారం. తనకు ఏ సంబంధం లేకున్నా సిబిఐ ఈ కేసులో ఇరికించిందని, మొదటి నుంచి కూడా తనను వేధించిందని, తనపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారని ఉదయకుమార్‌రెడ్డి కోర్టులో పేర్కొన్నారు. వివేకా హత్య కేసు విచారణ దాదాపుగా ముగింపులో ఉందని, తనను ఇంకా జైలులో పెట్టాల్సిన అవసరం లేదని, ఎలాంటి శరతులు పెట్టినా పాటిస్తానని, ఈ నేపథ్యంలో తనకు బెయిల్ ఇవ్వాలని కోరారు. ఇరువైపుల వాదనలు విన్న సిబిఐ కోర్టు బెయిల్ పిటిషన్‌పై ఉత్తర్వులను ఈనెల 15కు వాయిదా వేసింది.

# అనుమతించాలి

సెలవుల ప్రత్యేక కోర్టు అత్యవసర విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా విద్యార్థి హరీశ్ అప్పుడు రాయలేకపోయిన రెండు పరీక్షలను సప్లిమెంటరీలో రాసేలా అనుమతించాలని ఎస్ఎస్‌సి బోర్డును ఆదేశించింది. రెండు పరీక్షలను సప్లిమెంటరీ ఫీజు స్వీకరించాలని బోర్డుకు తెలిపింది. ఈ మేరకు తదుపరి విచారణను జూన్ 5కు వాయిదా వేసింది. వరంగల్ జిల్లాలోని కమలాపూర్ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో టెన్త్ హిందీ క్వశ్చన్ పేపర్ లీకైన సంగతి తెలిసిందే, ఈ వ్యవహారంలో విద్యార్థి హరీశ్ వద్ద నుంచి పేపర్ బయటకు వచ్చినట్లు తేలడంతో ఐదేళ్ల పాటు డిబార్ చేశారు. ఇంగ్లీష్ రాసేందుకు వచ్చిన అతడి వద్ద నుంచి హాల్ టికెట్ తీసుకుని... పరీక్షకు అనుమతించలేదు. ఈ విషయంలో హరీశ్ తండ్రి గతంలో హైకోర్టులో హౌజ్ మోషన్ పిటీషన్ దాఖలు చేశారు. పిటీషనర్ వాదనలు విన్న హైకోర్టు మిగిలిన పరీక్షలు రాసేందుకు హరీశ్‌కు అనుమతి ఇవ్వాలని విద్యాశాఖను ఆదేశించింది. దీంతో విద్యార్థి రెండు పరీక్షలు మినహా మిగతావి రాశాడు. హైకోర్టు ఆదేశాలతో హరీశ్ పరీక్షలు రాసినా బుధవారం విడుదలైన ఫలితాల్లో మాల్ ప్రాక్టీస్ కేటగిరి కింద హరీశ్ ఫలితాలను నిలిపివేయడంతో అతడి తండ్రి మరోసారి హైకోర్టును ఆశ్రయించాల్సివచ్చింది. తాజా పిటిషన్‌పై విచారించిన హైకోర్టు... హరీశ్‌ను సప్లిమెంటరీ పరీక్షలకు అనుమతించాలని ఆదేశించింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:11/05/23

| DAY - SINGAM SERIES Dr No:186 | DAY - KUIL SERIES Dr No:186 |
|---|---|
| 1st Prize Rs.100000/- 571121 | 1st Prize Rs.100000/- 354276 |
| 2nd Prize Rs.7000/- 07999 | 2nd Prize Rs.7000/- 53120 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00104 04451 10308 46351 46535 | 04103 15302 17844 34081 51365 |
| 48615 69827 94878 98118 98702 | 51945 55567 58084 70486 80180 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1694 1704 1798 2966 3895 4025 4574 | 2952 3635 4062 5494 5666 6328 7649 |
| 5649 5905 9018 | 9140 9611 9824 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0103 0379 0406 1019 1304 1357 2148 | 0003 0273 0638 0784 3429 4404 4694 |
| 2714 3969 5548 | 6324 8970 9645 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0084 1872 3483 4964 6111 7472 9057 | 0046 1657 3638 4847 6211 7645 8889 |
| 0347 1919 3789 5263 6180 7548 9151 | 0076 2015 3740 5095 6224 7702 9036 |
| 0475 2232 3825 5325 6201 7673 9236 | 0081 2017 3821 5130 6264 7714 9169 |
| 0693 2309 3832 5364 6228 7959 9248 | 0231 2079 3882 5187 6544 7774 9197 |
| 0732 2427 3835 5460 6269 8026 9305 | 0307 2201 4006 5223 6702 7780 9335 |
| 0847 2662 3886 5492 6380 8059 9370 | 0643 2708 4086 5267 6725 7910 9474 |
| 0919 2852 4365 5504 6396 8159 9503 | 0678 2787 4225 5274 6906 7931 9573 |
| 1098 2856 4375 5533 6399 8177 9721 | 0906 3078 4320 5300 7147 7934 9729 |
| 1268 2934 4388 5596 6402 8208 9810 | 1062 3087 4423 5747 7170 7940 9748 |
| 1303 3034 4393 5784 6499 8409 9878 | 1152 3117 4669 5855 7176 7997 9867 |
| 1331 3159 4431 5843 6567 8434 | 1288 3149 4700 5876 7303 8061 |
| 1504 3194 4542 5984 7084 8473 | 1505 3185 4732 5884 7407 8103 |
| 1732 3267 4711 6011 7337 8520 | 1530 3310 4746 5892 7408 8295 |
| 1747 3270 4737 6031 7363 8568 | 1602 3387 4842 5893 7424 8416 |
| 1816 3376 4783 6097 7380 8959 | 1630 3443 4845 5932 7588 8577 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:11/05/23

| DAY - ROSA SERIES Dr No:186 | DAY - DEAR SERIES Dr No:186 |
|---|---|
| 1st Prize Rs.100000/- 231853 | 1st Prize Rs.100000/- 679184 |
| 2nd Prize Rs.7000/- 77570 | 2nd Prize Rs.7000/- 71316 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10533 18281 37729 44637 56329 | 06361 21477 21632 27266 47720 |
| 65126 66606 78224 78509 91296 | 58625 65629 82054 82254 90101 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2317 2346 2823 3213 3350 4075 4183 | 0635 0655 2479 2514 3207 3695 7124 |
| 6395 8811 9381 | 7322 8109 9126 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0069 0081 0262 1310 3024 3039 3412 | 0893 1682 2028 2043 3228 4171 5883 |
| 3550 6440 8785 | 8275 8485 8965 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 1458 3076 4687 5760 7361 8940 | 0077 1527 3092 4844 5672 7278 8767 |
| 0091 1551 3137 4695 5857 7409 9155 | 0128 1605 3204 4956 5804 7360 8986 |
| 0250 1678 3179 4696 5887 7526 9245 | 0262 1609 3386 5049 5887 7618 9200 |
| 0423 1768 3303 4741 5941 7715 9383 | 0293 1635 3415 5077 5925 7646 9240 |
| 0427 1880 3461 4817 6018 7782 9384 | 0438 1725 3553 5135 5938 7961 9319 |
| 0542 1906 3542 5021 6042 7861 9397 | 0521 2034 3570 5145 6413 8000 9430 |
| 0636 2016 3595 5123 6117 7863 9612 | 0524 2063 3578 5200 6493 8071 9720 |
| 0681 2019 3615 5137 6152 8063 9824 | 0570 2266 3696 5228 6607 8085 9726 |
| 0822 2201 3645 5255 6316 8342 9835 | 0588 2318 4015 5273 6893 8093 9748 |
| 0836 2282 3745 5269 6459 8359 9930 | 0619 2367 4255 5315 6991 8095 9820 |
| 0851 2513 4124 5347 6552 8397 | 0624 2436 4370 5540 7081 8142 |
| 0852 2765 4146 5431 6910 8647 | 0772 2620 4580 5552 7159 8257 |
| 0947 2846 4317 5485 6955 8787 | 0875 2649 4659 5562 7180 8258 |
| 1148 2956 4472 5515 7241 8881 | 1022 2766 4761 5599 7198 8371 |
| 1455 2982 4606 5708 7276 8905 | 1083 2858 4798 5658 7242 8464 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:11/05/23

| DAY - THANGAM SERIES Dr No:186 | DAY - VAIRAM SERIES Dr No:45 |
|---|---|
| 1st Prize Rs.100000/- 965492 | 1st Prize Rs.50000/- 417349 |
| 2nd Prize Rs.7000/- 28988 | 2nd Prize Rs.7000/- 47914 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02410 05124 13571 46472 49319 | 06519 11456 44625 49052 74710 |
| 65348 67992 77261 91373 96460 | 81943 87057 93761 94523 94679 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0788 1548 1905 2518 4476 4985 6251 | 0552 0700 1229 4408 4908 6173 6673 |
| 8330 8626 9942 | 7759 7764 9836 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1907 2023 4319 5501 5986 7390 7936 | 1785 1870 3720 3744 3885 4217 4803 |
| 8327 8884 9215 | 5011 5407 6291 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 2101 3800 4991 5721 7561 9113 | 0125 2058 3386 5216 6240 7938 8818 |
| 0129 2340 3847 5021 5873 7610 9443 | 0379 2104 3668 5229 6249 7984 9132 |
| 0222 2617 3942 5054 6288 7627 9506 | 0494 2153 3789 5248 6320 7990 9227 |
| 0224 2656 3966 5071 6308 7781 9777 | 1021 2166 3891 5348 6570 8044 9246 |
| 0308 2886 3968 5218 6700 7932 9805 | 1058 2401 3953 5570 6615 8190 9354 |
| 1171 3136 4062 5259 6834 7937 9870 | 1211 2420 4054 5572 6622 8211 9495 |
| 1172 3157 4120 5327 6866 8218 9888 | 1213 2638 4065 5580 6706 8287 9584 |
| 1396 3219 4156 5414 6899 8267 9957 | 1245 2748 4126 5719 6718 8328 9643 |
| 1470 3250 4536 5416 6918 8418 9963 | 1334 2838 4300 5825 6747 8347 9793 |
| 1550 3272 4622 5512 6956 8511 9972 | 1477 2878 4330 5970 6808 8390 9876 |
| 1551 3278 4650 5675 7067 8625 | 1520 3085 4504 6101 7157 8407 |
| 1604 3389 4696 5681 7256 8696 | 1712 3105 4766 6122 7346 8435 |
| 1690 3464 4798 5687 7451 8811 | 1890 3227 4839 6166 7679 8490 |
| 2055 3504 4833 5696 7473 9003 | 1955 3275 4924 6212 7681 8647 |
| 2072 3645 4951 5707 7509 9098 | 2047 3283 5214 6221 7690 8792 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:11/05/23

| DAY - NALLANERAM SERIES Dr No:186 | DAY - MANI SERIES Dr No:45 |
|---|---|
| 1st Prize Rs.50000/- 538204 | 1st Prize Rs.50000/- 255641 |
| 2nd Prize Rs.7000/- 39111 | 2nd Prize Rs.7000/- 90270 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04523 15304 16540 24525 28739 | 03651 07879 16377 16583 33493 |
| 40971 67281 72381 89414 99905 | 34972 47183 64748 85688 87630 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0341 1787 2983 3565 4225 4763 7889 | 0343 2386 2441 3433 3694 5906 8125 |
| 8080 9085 9696 | 8273 9243 9537 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0458 1290 1806 4960 5222 6088 6595 | 0698 0808 1374 4546 4865 6540 6975 |
| 8150 8450 8884 | 8690 9904 9995 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0056 1774 2842 4503 5761 6977 9164 | 0285 1364 2573 3888 5512 7165 8484 |
| 0157 1828 2973 4631 5768 7107 9212 | 0348 1437 2660 3889 5667 7326 8579 |
| 0170 1938 3053 4723 5888 7135 9264 | 0420 1526 2895 3971 5743 7503 9219 |
| 0425 1941 3335 4892 6020 7174 9370 | 0443 1680 2989 4246 5837 7518 9237 |
| 0492 1965 3364 5067 6276 7613 9444 | 0478 1769 2993 4291 5904 7649 9492 |
| 0654 2151 3382 5162 6305 7762 9461 | 0661 1888 3059 4322 5930 7697 9584 |
| 0729 2174 3535 5181 6395 7844 9632 | 0681 1942 3156 4367 5973 7752 9637 |
| 0763 2202 3797 5218 6425 7945 9738 | 0714 1964 3271 4420 6121 7770 9659 |
| 0908 2300 3965 5243 6436 7956 9742 | 0735 2169 3304 4424 6394 7861 9684 |
| 1033 2304 3979 5266 6612 7999 9934 | 0820 2354 3442 5030 6614 8052 9723 |
| 1145 2422 3993 5317 6623 8267 | 1014 2380 3453 5074 6703 8099 |
| 1236 2449 4006 5367 6681 8510 | 1023 2399 3698 5129 6723 8178 |
| 1388 2662 4397 5399 6786 8606 | 1066 2485 3734 5136 6910 8292 |
| 1529 2683 4423 5407 6878 9008 | 1111 2548 3737 5312 7004 8312 |
| 1587 2778 4430 5654 6943 9095 | 1291 2570 3766 5440 7011 8393 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:11/05/23

| DAY - KUMARAN SERIES Dr No:186 | DAY - VISHNU SERIES Dr No:186 |
|---|---|
| 1st Prize Rs.50000/- 454789 | 1st Prize Rs.50000/- 745429 |
| 2nd Prize Rs.7000/- 33104 | 2nd Prize Rs.7000/- 82882 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01167 06904 10430 15328 37416 | 06092 21504 30871 40029 42958 |
| 42599 63390 92358 95897 98911 | 54098 56949 84381 86916 98375 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0045 1377 2113 2287 3225 4376 5779 | 1033 2068 4630 5935 5949 6657 6711 |
| 6122 7434 8179 | 8461 8606 9960 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0536 2285 4214 4486 6833 6948 8128 | 3103 3740 5560 5907 5984 6432 6822 |
| 9132 9212 9864 | 8396 8712 9307 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 1498 3593 5174 6574 7889 8625 | 0050 1777 2949 4311 6335 8104 9253 |
| 0153 1505 3692 5287 6621 7930 8728 | 0478 1783 3036 4449 6555 8115 9360 |
| 0310 1722 3746 5413 6643 7935 8901 | 0535 1789 3072 4483 6971 8184 9362 |
| 0319 1822 3898 5519 6748 7964 9075 | 0560 1865 3120 5008 7019 8209 9424 |
| 0373 1967 3909 5754 6855 7990 9142 | 0593 1876 3213 5102 7211 8333 9447 |
| 0512 1996 3911 5957 6874 7999 9202 | 0652 2175 3342 5103 7427 8475 9647 |
| 0662 2171 3963 5973 7026 8018 9444 | 0658 2192 3370 5233 7445 8571 9658 |
| 0766 2245 4230 6074 7474 8049 9733 | 0881 2307 3445 5314 7569 8695 9670 |
| 0798 2280 4373 6119 7548 8228 9990 | 0903 2319 3527 5342 7619 8725 9680 |
| 0899 2570 4411 6155 7713 8238 9995 | 1057 2328 3666 5370 7735 8747 9864 |
| 0966 2691 4519 6260 7727 8250 | 1104 2475 3675 5486 7790 8939 |
| 0987 2734 4632 6322 7745 8399 | 1139 2567 3728 5602 7860 9055 |
| 1117 2879 4657 6436 7782 8462 | 1153 2755 3973 5979 7947 9075 |
| 1137 3247 4675 6505 7818 8485 | 1218 2813 4192 6027 8002 9087 |
| 1433 3250 4897 6517 7827 8517 | 1371 2945 4219 6329 8003 9249 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:11/05/23

| SWARNALAXMI SERIES Dr No:186 | DAY - LION SERIES Dr No:45 |
|---|---|
| 1st Prize Rs.50000/- 948808 | 1st Prize Rs.50000/- 725157 |
| 2nd Prize Rs.7000/- 61510 | 2nd Prize Rs.7000/- 36772 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15837 26213 37217 48146 48646 | 14524 25907 36131 47258 58481 |
| 59522 61853 72334 83837 94249 | 69849 71737 71905 82575 93613 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1854 1953 2054 2280 3403 4159 4624 | 0216 0447 1916 2085 3095 3515 5846 |
| 5028 6672 7676 | 6000 9330 9788 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0139 2886 2944 4295 4542 5191 6661 | 0400 1193 1858 1866 2933 4710 5196 |
| 7313 7880 8100 | 6270 7323 9937 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0051 2254 3303 4443 5879 7574 9014 | 0094 1305 3058 4454 6715 7945 9309 |
| 0184 2324 3333 4456 6038 7626 9107 | 0121 1331 3117 4983 6760 8010 9331 |
| 0236 2373 3345 4478 6236 7793 9190 | 0247 1442 3154 5158 6864 8383 9529 |
| 0302 2428 3438 4822 6351 7893 9236 | 0283 1513 3571 5276 6987 8457 9676 |
| 0417 2576 3469 4930 6358 8070 9362 | 0314 1861 3605 5291 7073 8482 9745 |
| 0495 2607 3620 5164 6469 8177 9449 | 0506 1930 3744 5611 7104 8584 9757 |
| 0550 2618 3695 5235 6583 8271 9605 | 0552 2326 3746 5616 7193 8609 9894 |
| 0783 2678 3772 5344 6808 8297 9664 | 0663 2329 3832 5819 7278 8674 9914 |
| 1424 2774 3864 5372 6970 8354 9798 | 0677 2335 3857 5943 7294 8743 9979 |
| 1533 2825 3885 5373 7062 8375 9946 | 0914 2432 3902 6029 7314 8766 9997 |
| 1652 2830 4004 5512 7071 8569 | 1084 2479 3990 6133 7527 9014 |
| 1691 2919 4282 5569 7219 8608 | 1179 2506 3999 6312 7698 9070 |
| 1946 2928 4333 5577 7269 8787 | 1182 2539 4186 6342 7750 9076 |
| 2164 3181 4354 5616 7394 8969 | 1201 2639 4245 6462 7822 9271 |
| 2200 3250 4386 5833 7395 8999 | 1247 2797 4372 6683 7855 9292 |

# సుప్రీంకోర్టు సరైన తీర్పులను ఇచ్చింది

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, మహారాష్ట్ర గవర్నర్ వ్యవహరించిన తీరుపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సరైన తీర్పులను ఇచ్చిందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ వ్యాఖ్యానించారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ డిఫ్యాక్టో ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తూ ఎన్నికైన ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అధికారాలను లాగేసుకున్నారని.. దీనిపై ఆ రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు వెళ్లిందని నారాయణ గుర్తు చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఎన్నికైన ప్రభుత్వాలకు ఉండే అధికారులలో జోక్యం చేసుకొనే అధికారం లేదని తీర్పునివ్వడాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. అలాగే మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వాన్ని కూలగొట్టిన సమయంలో గవర్నర్ వ్యవహరించిన తీరును తప్పుబడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నారాయణ సమర్థించారు. భారత రాజ్యాంగం సమాఖ్య వ్యవస్థతో కొనసాగుతున్నదని స్పష్టంగా చెబుతోందని.. అయినప్పటికీ గవర్నర్ ఎన్నికైన ప్రభుత్వాల హక్కులను లాగేసుకోవడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికే తెలంగాణ, తమిళనాడు, కేరళ గవర్నర్లు ఆయా అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను నెలల తరబడి ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టారని నారాయణ గుర్తు చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతోనైనా గవర్నర్ తమ తీరును మార్చుకోవాలని లేదంటే ప్రజలు తిరగబడతారని నారాయణ హెచ్చరించారు.

# ముగిసిన అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల ప్రవేశపరీక్ష

## నేటి నుంచి ఇంజినీరింగ్ కోర్సుల పరీక్ష

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్–2023 పరీక్షలో భాగంగా బుధవారం ప్రారంభమైన అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల ప్రవేశ పరీక్ష గురువారంతో ముగిసింది. రెండోరోజు కొనసాగిన పరీక్షలకు రెండు తెలుగు రాష్ట్రాల్లో 92.91 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండో రోజు కూడా ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించారు. ఉదయం సెషన్‌లో 92.31 శాతం మంది విద్యార్థులు హాజరు కాగా.. మధ్యాహ్నం సెషన్‌లో 93.52 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో 95 పరీక్షా కేంద్రాల్లో.. ఆంధ్రప్రదేశ్‌లో 18 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. పరీక్షను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. గురువారం కూడా కొన్ని చోట్ల నిమిషం ఆలస్యంతో విద్యార్థులు రావడంతో అధికారులు వారిని పరీక్షకు అనుమతించలేదు. నేటి(శుక్రవారం) నుంచి 14 వరకు ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించనున్నారు. ఇంజనీరింగ్‌కు తెలంగాణలో 1,53,841 మంది.. ఆంధ్రప్రదేశ్‌లో 51,454 మంది దరఖాస్తు చేసుకోగా.. మొత్తంగా 2,05,295 మంది దరఖాస్తు చేసుకున్నారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 22

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 11:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 22 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,940పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4528మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,50,828మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,692 మంది కోలుకోగా (99.49శాతం) గురువారం 36 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 187కు చేరింది. గురువారం జిహెచ్ఎంసి పరిధిలో 11 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.



## స్వర్ణ దేవాలయం సమీపంలో

# భారీ పేలుడు

### ఐదుగురి అరెస్ట్, వారంలో మూడోసారి

**ఛండీగఢ్, మే 11:** అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం సమీపంలో గురువారం తెల్లవారుజామున భారీ పేలుడు సంభవించింది. తాజా ఘటనకు సంబంధించి ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా స్వర్ణ దేవాలయం సమీపంలో పేలుళ్లు జరగడం వారం రోజుల్లో ఇది మూడోసారి. బుధవారం అర్థరాత్రి దాటిన తర్వాత 12.30 గంటలకు పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. దీనికి కారకులుగా అనుమానిస్తున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ ప్రాంతంలో అశాంతి నింపడమే లక్ష్యంగా పేలుళ్లు జరుపుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. తాజా పేలుడు సమయంలో అక్కడికి సమీపంలోని ఓ గదిలో ఉన్న ఇద్దరు పురుషులు, ఓ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. పేలుడు కోసం పొటాషియం క్లోరేట్‌ను ఉపయోగించినట్లు పోలీసులు తెలిపారు. అనుమానితులను అదుపులోకి తీసుకున్నామని, దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీస్ కమిషనర్ నౌనిహాల్ సింగ్ తెలిపారు. అంతకుముందు మే 6, మే 8న కూడా స్వర్ణ దేవాలయం వీధిలో పేలుళ్లు సంభవించాయి. దీంతో స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. 30గంటల వ్యవధిలో సంభవించిన ఈ రెండు పేలుళ్లపై విచారణ కోసం పంజాబ్ పోలీసులు దర్యాప్తు సంస్థల సాయం తీసుకున్నారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) ఇటీవల రెండో సారి జరిగిన పేలుడు ప్రాంతాన్ని సందర్శించింది. తొలి పేలుడు సమయంలో ఓ వ్యక్తి గాయపడగా సమీప భవనాల్లోని అద్దాలు పగిలిపోయాయి. మే 8న సంభవించిన రెండో పేలుడు తీవ్రత కొంత తక్కువే అయినా మరో వ్యక్తి గాయపడ్డాడు. పేలుళ్లకు ఉపయోగించిన ట్రిగ్గర్ కానీ, ఎలాంటి పరికరం కానీ ఆ ప్రాంతంలో పోలీసులు ఇప్పటి వరకు లభ్యం కాలేదు.

# తెలంగాణలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అద్భుతం

## సచివాలయాన్ని సందర్శించిన మహారాష్ట్ర రైతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 11:** తెలంగాణ లో అమలవుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని మహారాష్ట్ర కిసాన్ సంఘటన్ ప్రతినిధులు ప్రశంసించారు. బుధవారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో సమావేశమైన కిసాన్ సంఘటన్ ప్రతినిధులు.... గురువారం సచివాలయాన్ని సందర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు దేశానికి రోల్ మోడల్ అని... రాష్ట్రంలో సాగు,తాగు నీటి ప్రాజెక్టులు అద్భుతమని కొనియాడారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం గొప్ప విషయమని పేర్కొన్నారు. దేశానికి తెలంగాణ మోడల్ అవసరమన్న కిసాన్ సంఘటన ప్రతినిధులు... దేశంలో రైతులు, పేద, అణగారిన వర్గాల నాయకుడు కెసిఆర్ మాత్రమే అని అన్నారు. తెంగాణలో అమలవుతున్న పథకాలు దేశవ్యాప్తంగా అమలు కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలంగాణ పథకాలు అమలు చేయాలని మహారాష్ట్ర ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న పథకాలను మహారాష్ట్రలోని ప్రతి గడపకు చేరవేస్తామని పేర్కొన్నారు. 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' అన్న నినాదాన్ని కెసిఆర్ చెబుతున్నారని, మహారాష్ట్రలో రానున్నది బిఆర్ఎస్ అని కిసాన్ సంఘటన్ ప్రతినిధులు తెలిపారు.

# విపక్షాలతో కలిసేది లేదు.. ఒంటరిగానే బిజెడి పోటీ

## ఢిల్లీలో ఒడిశా సిఎం నవీన్‌పట్నాయక్

**న్యూఢిల్లీ, మే 11:** బిజు జనతాదళ్ పార్టీ అధ్యక్షుడు, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ విపక్షాలకు షాక్ ఇచ్చారు. 2024 ఎన్నికలకు విపక్షాలతో తన పార్టీ చేతులు కలపబోదని ఒంటరిగానే ముందుకువెళతామని ప్రకటించారు. గురువారంసాయంత్రం ఆయన ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. పూరిలో ఎయిర్‌పోర్టుకు సంబంధించి తానుప్రధానిని కలిసానని అందుకు ప్రధానికూడ ఆసహకరిస్తానని హామీ ఇచ్చారనే విషయాన్ని ఆయన తెలిపారు. అయితే ఎన్నికలకు ఒంటరిగానేవెళతారా అన్నప్రశ్నకు ఆయన స్పందించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకోసం బిజెడి విపక్షాలతో కలవదు. మా పార్టీ ఎప్పుడూ ప్రణాళికా బద్ధంగానే ముందుకు సాగుతుందని తెలిపారు. అలాగే తన ఢిల్లీపర్యటనలో ఏ రాజకీయ పార్టీతోనూ భేటీ కాబోనని వెల్లడించారు. తనకు తెలినంత వరకూ థర్డ్ ఫ్రంట్‌కు అవకాశమే లేదని



ఆయన అన్నారు. రెండురోజుల క్రితమే బీహార్ సిఎం నితీష్‌కుమార్ పట్నాయక్‌తో భేటీ అయ్యారు. దీనితో పొత్తులపై భేటీ అనే ప్రచారం జరగ్గా పట్నాయక్ ఖండించారు. తర్వాత ఢిల్లీకివెళ్లిన సిఎం పలు పార్టీలనేతలతో భేటీ అవుతారని వినిపించింది. అయితే అంచనాలను తల్లకిందులుచేస్తూ ఎలాంటి చేతులు కలపబోమని వివరించారు.

# మావోయిస్టుల గుట్టు రట్టు

### 76.53 లక్షల నగదు, ఇతర వస్తువుల స్వాధీనం

## మవోయిస్టులకు సహకరిస్తున్న నలుగురి అరెస్ట్ : ఎస్పీ సురేందర్‌రెడ్డి

**భూపాలపల్లి, మే 11, ప్రభాతవార్త :** నిషేదిత మావోయిస్టులకు చేరాల్సిన నగదుతో పాటు ఇతర వస్తువులను పోలీసుల ఆకస్మిక తనిఖీలో బయట పడగా స్వాధీనం చేసుకున్నారు. పెద్ద ఎత్తున మావోయిస్టులకు చేరాల్సిన రూ. 76,57,000 నగదుతో పాటు ఇతర వస్తువులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈనెల 10న సాయంత్రం 5 గంటల సమయంలో కాటారం పోలీసులు మహాదేవ్‌పూర్ రోడ్డు కాటారం ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా కరీంనగర్‌కు చెందిన అబ్దుల్ అజీజ్, ఒక బ్లాక్ కలర్ స్కార్పియో నెంబర్ బిడబ్ల్యూ94పి4855 గల వాహనంలో నలుగురు వ్యక్తులతోపాటు భారీ మొత్తంలో డబ్బు అనుమానస్పదంగా వస్తువులు కనిపించాయి. ఆ వస్తువులను తనిఖీ చేయగా సాంసంగ్ ట్యాబ్, జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, కార్డెక్స్ వైర్, వైట్ టవల్స్ కనబడగా వెంటనే వాహనంతో నలుగురు వ్యక్తులను కాటారం పోలీస్‌స్టేసన్‌కు తరలించి ఇద్దరు పంచుల సమక్షంలో విచారణ నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన అబ్దుల్ అజీజ్, హుజురాబాద్ మండలం మామిడిగడ్డ వాడకు చెందిన మహమ్మద్ అబ్దుల్ రజాక్, చత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా భూపాలపట్నం తాలుకా చందూరుకు చెందిన జనగామ రాఘవ్, వేస్ట్ బెంగాల్‌కు చెందిన కౌసర్ అలీ అనుమానస్పదంగా కనబడటంతో విచారణ జరిపారు.

**బీడీ ఆకుల కాంట్రాక్ట్‌గా మొదలు..**

కరీంనగర్‌కు చెందిన అబ్దుల్ అజీజ్ 1981లో బతుకుదెరుకు కోసం సౌదికి వెళ్లి అక్కడ ఒక కంపనీలో గుమస్తాగా పనిచేసి 1989లో ఇండియాకు వచ్చి 1990లో లారీ కొనుక్కోని ట్రాన్స్‌పోర్ట్ పనిచేసి తిరిగి 1996లో మళ్లి సౌదికి అక్కడ కుబేర హోటల్‌లో మేనేజర్‌గా చేరాడు. 1998లో ఇండియాకు తిరిగి వచ్చి 2001 నుండి 2006, 2006 నుండి 2011 వరకు హుజురాబాద్ మండలం మావిళ్లవాడ ఎంపిటిసిగా పనిచేసిన క్రమంలో 2009లో పెద్దపల్లికి చెందిన ఆజాద్ అలీ అనునతని ద్వారా చత్తీస్‌గడ్‌లోని భూపాలపట్నం ప్రాంతంలో బీడీ లీవ్స్ వ్యాపారం చేశాడు. ఈ క్రమంలో ఆత్రం నారాయణ అనే వ్యక్తి ద్వారా వర్గీస్, భాస్కర్, దిలీప్ ఉంగ, వెళ్లాల్ అను నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులతో పరిచయం ఏర్పడింది. 2014 నుండి ప్రతి ఏటా మావోయిస్టు నాయకులకు కలుస్తూ వారికి కావలసిన వస్తువులను ఆత్రం నారాయణ ద్వారా అజీజ్ మరో యూనిట్ గుమస్తా అయిన మారుపాక రామయ్య ద్వారా సమకూర్చుతున్నాడు. 2022లో అజీజ్, రవూఫ్ పేరు మీద కాంట్రాక్ట్ తీసుకోని వ్యాపారం చేస్తున్నారు. ఈ




సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సురేందర్‌రెడ్డి

సమయంలో నిషేదిత వర్గీస్, భాస్కర్, దిలీప్ ఉంగ, వెళ్లాల్‌లకు 13 లక్షలను ఇచ్చాడు. ఎప్పటిలాగే యధావిధిగా 2023 సంవత్సరానికి ఫిబ్రవరి నెలలో ఆత్రం నారాయణ పిలుపు మేరకు మారుపాక రామయ్యను నక్సలైట్లను కలవటానికి పంపించటం జరిగింది. రామయ్య అక్కడ నక్సలైట్లకు కావలసిన వస్తువులు అప్పగించగా వారు రామయ్యతో ఈ సారి అజీజ్‌కు మూడు బీడీ లీవ్స్ యూనిట్స్ ఉన్నందున అధిక మొత్తంలో పార్టీ ఫండ్ కావాలని తెలిపారు. మావోయిస్టులకు కావల్సిన మెడిసిన్స్, సిరప్, వాచెస్ ఇతర వస్తువుల లిస్ట్ వారు రామయ్యకు ఇవ్వటం జరిగింది.

**తనీఖీలో బయటపడ్డ వైనం**

అజీజ్ ఇంటి వద్ద ఉంచిన డబ్బులను ఈనెల 10న తన కొడుకు ద్వారా కాటారం తీసుకొని వచ్చి ఇవ్వవలసిందిగా చెప్పగా అజీజ్ కొడుకు తన స్నేహితులతో కలసి సాయంత్రం నాలుగు గంటల సమయంలో కొయ్యూరు, కాటారం మద్యలో గల గంగారం క్రాస్ రోడ్డు వద్ద 76 లక్షల 57 వేలను మావోయిస్టులకు చేరాల్సిన డబ్బులు, కాటారం వచ్చి బొప్పారం క్రాస్ రోడ్ దగ్గర మావోయిస్టులకు సంబందించిన వ్యక్తుల ద్వారా మందుగుండు సామాగ్రిని తీసుకోవటం జరిగింది. వాటిని తీసుకొని మహాదేవ్‌పూర్ మీదుగా చత్తీస్‌గడ్ వెళుతున్నారు.

# నాగోల్‌లో ఐశ్వర్య అంత్యక్రియలు



ఐశ్వర్యరెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

## నివాళులర్పించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మే 11, ప్రభాతవార్త :** అమెరికా టాక్సెస్ రాష్ట్రంలో దుండగులు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన తాటికొండ ఐశ్వర్యారెడ్డి మృతదేహాన్ని గురువారం ఉదయం 9 గంటల సమయంలో నగరానికి తీసుకువచ్చారు. సరూర్‌నగర్ డివిజన్ హుడాకాలనీలో నివాసం ఉండే రంగారెడ్డి జిల్లా కోర్టు అడిషనల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న తాటికొండ నర్సిరెడ్డి కుమార్తె ఐశ్వర్యరెడ్డి. విద్యాభ్యాసం కోసం వెళ్లిన ఐశ్వర్యరెడ్డి అక్కడే పర్ఫెక్ట్ జనరల్ కాంట్రాక్టర్స్ కంపెనీలో ప్రాజెక్టు మేనేజర్‌గా ఉద్యోగం చేస్తోంది. కాగా గత శనివారం టాక్సెస్‌లోని డల్లాస్కు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న అలెన్ ప్రీమియం అవుట్ లెట్స్ మాల్‌లో జరిగిన దుండగుల కాల్పులలో శనివారం మరణించింది. సమాచారం తెలిసిన ఐశ్వర్యారెడ్డి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు, మున్నీరుగా విలపించారు. కాగా అమెరికా నుంచి ఆరు రోజుల తర్వాత గురువారం ఉదయం ఐశ్వర్యరెడ్డి మృతదేహం నగరానికి చేరుకుంది. గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలో హుడా కాలనీలోని జడ్జి నర్సిరెడ్డి నివాసానికి అంబులెన్స్‌లో మృతదేహాన్ని తీసుకువచ్చారు. సుమారు 11.30గంటల సమయంలో ఐశ్వర్యరెడ్డి పార్థివ దేహాన్ని నాగోల్ స్మశాన వాటికకు తరలించారు. మధ్యాహ్నం స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి. కాగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి జడ్జి నర్సిరెడ్డి నివా సానికి వచ్చి ఆయనను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఐశ్వర్యరెడ్డి మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాన్ని పెట్టి నివాళులు అర్పించారు.

# ధాన్యం రాసులపై మొలకలొస్తున్నాయి!

**హైదరాబాద్ మే 11, ప్రభాతవార్త:** అకాల వర్షాలు తెలంగాణలోని అన్నదాతల జీవితాలను కల్లోలం చేస్తున్నాయి. రాశుల మీదనే ధాన్యం మొలకలెత్తుతుంటే, వాటిని చూసి తట్టుకోలేక రైతన్నల గుండె నిలిచిపోతోంది. వరి పనలు, దాన్యం రాశులు తడిసిపోయి మొలకలు వచ్చాయి. పలు చోట్ల ధాన్యం రంగుమారిపోయింది. కొనేవారు లేక రహదారుల పక్కన, పొలాలు, కల్లాల్లో ఎక్కడ చూసినా మొలకెత్తిన ధాన్యం రాశులే దర్శనమిస్తున్నాయి. తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా, క్షేత్ర స్థాయిలో అది అమలు కావడం లేదు. తేమ పేరుతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తీసుకోకుండా తిరస్కరిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9 లక్షల ఎకరాల్లో ఒక్క వరి పంట దెబ్బతిన్నట్లు అంచనా. కోసిన వరి చేలతో పాటు, ఈదురు గాలులకు కోతకొచ్చిన చేలు నేలవాలి నీటి పాలయ్యాయి. అలాగే రోడ్లు, కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన దాదాపు 40 లక్షల క్వింటాళ్ల ధాన్యం రాశులపైనే తడిసిపోయింది. దీంతో రాశులు పోసిన ధాన్యం తడిసి మొక్కలు మొలుస్తున్నాయి. కామారెడ్డి జిల్లా దోమకొండకు చెందిన కృష్ణమూర్తి అనే రైతు రెండెకరాల్లో వరి పంటను సాగు చేశారు.

> అన్నదాతల జీవితాల్లో కల్లోలం
>
> తడిసిన 40 లక్షల క్వింటాళ్ల ధాన్యం
>
> దిక్కులేని తడిసిన వడ్ల కొనుగోళ్లు

అకాల వర్షాలు, వడగండ్ల వానలకు వరి పంట తీవ్రంగా దెబ్బతిని కంకులకు ఉన్న ధాన్యం నేలపాలయింది. దీంతో ఆందోళన చెందిన కృష్ణమూర్తి వెనువెంటనే గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయారు. ఒక్క మెదక్ జిల్లాలోనే ధాన్యం మొలకలు వచ్చి 24 వేల మంది రైతులు నష్టపోయారు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాలో 15 లక్షల క్వింటాళ్ల ధాన్యం కల్లాల్లోనే తడిసి నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా వేసింది. ఇక కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో విక్రయానికి తీసుకొచ్చిన ధాన్యం పూర్తిగా నీటిపాలై సుమారు 5.50 వేల క్వింటాళ్ల తడిసిపోయాయి. మొలకలొచ్చిన ధాన్యాన్ని చూసి కన్నీటి పర్యాంతమవుతుండగా, మరోపక్క కొనుగోలు కేంద్రానికి తరలించిన వాటిని కొనుగోలు కేంద్రాల్లో తీసుకోవడం లేదని, కొన్ని చోట్ల అయితే అసలు కాంటా పెట్టడం లేదని పలువురు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. నల్లగొండ జిల్లాలో పండించిన పంట నీటిపాలై మొక్కలు రావడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. జిల్లాలోని కోదాడ తదితర ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యానిన త్వరగా సేకరించకపోవడమే కాకుండా, టార్పాలిన్లు అందించకపోవడంతో ధాన్యం తడిసి మొలకలు వచ్చాయి.



# జార్ఖండ్ సిఎంతో నితీశ్ భేటీ

**రాంచి, మే 11:** సార్వత్రిక ఎన్నికల్లో విపక్షాలను ఐక్యం చేయడంపైనే ఫోకస్‌పెట్టిన బీహార్‌సిఎం నితీష్‌కుమార్ గురువారం జార్ఖండ్‌ముఖ్యమంత్రి జార్ఖండ్ ముక్తిమోర్చా పార్టీ చీఫ్ హేమంత్‌సోరెన్‌తో భేటీ అయ్యారు. రాంచీలో నితీష్, ఆర్జేడి కీలకనేత తేజస్వియాదవ్‌తోకలిసి సోరెన్‌తో చర్చలు జరిపారు. బిజెపిని ఓడించడం, విపక్షాలను ఏకతాటిపైకి తీసుకురావడంపైనే చర్చించినట్లు తెలిపారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఈ భేటీ కనిపిస్తుందని, చరిత్రను తిరగరాయాలన్న బిజెపి సర్కారు కుతంత్రాలను మేం తిప్పికొడతామని హిందూ ముస్లిం ఐక్యతను మళ్లీ పునఃప్రతిష్టిస్తామని నితీష్ చెప్పారు. ఎన్డీయేతర పార్టీలను ఏకంచేసేక్రమంలో విపక్ష పార్టీల అగ్రనేతలతో వరుసగా భేటీలను నితీష్‌కొనసాగిస్తున్నసంగతి తెలిసిందే. ఇందులోభాగంగానే జార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌తో చర్చలుజరిపారు.

# ఎన్ఇపి, ఎన్‌పిఎస్‌ల రద్దు కోరుతూ జులైలో పాదయాత్ర.. నవంబర్‌లో పార్లమెంట్ మార్చ్

## ఎస్‌టిఎఫ్ఐ జనరల్ కౌన్సిల్ తీర్మానం

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** తెలంగాణ జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ), జాతీయ ఫించన్ పథకం(ఎన్‌పీఎస్)లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులైలో పాదయాత్ర చేయాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌టీఎఫ్ఐ) జనరల్ కౌన్సిల్ తీర్మానం చేసింది. గురువారం కేరళలోని తిరువనంతపురంలో జరిగిన జాతీయ జనరల్ కౌన్సిల్‌లో తీర్మానం చేసినట్టు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. జాతీయ ఫించన్ పథకం(ఎన్‌పీఎస్) రద్దు చేసి షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టిన ఉద్యోగుల ఫించన్ సొమ్మును వెనక్కి ఇవ్వాలని, జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)-2020 ఉపసంహరించాలని చరిత్ర పాఠాలు, శాస్త్రీయ అంశాలను తొలగించి, చరిత్రను వక్రీకరించే పాఠశాలను ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ దేశ వ్యాప్త దశలవారీ పోరాట కార్యక్రమాలను ఎస్‌టీఎఫ్ఐ జనరల్ కౌన్సిల్‌లో నిర్ణయించినట్టు తెలిపారు.
అందులో భాగంగా జులైలో పాదయాత్రలు చేయాలని.. ఆగస్టు 12న దేశ వ్యాప్తంగా మండల, జిల్లా కేంద్రాల్లో 24 గంటల నిరాహార దీక్షలు చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. అలాగే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కలిసివచ్చే విద్యార్థి, యువజన, ఉద్యోగ, ఉపాధ్యాయ, మహిళా, కార్మిక సంఘాలను కలుపుకొని సీపీఎస్, ఎన్ఈపీ-2020, చరిత్ర పాఠాలు తొలగింపుకి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని.. నవంబర్ 3న పార్లమెంట్ మార్చ్‌ను నిర్వహించాలని జనరల్ కౌన్సిల్ సమావేశం తీర్మానం చేసిందని తెలిపారు.

# ఎపి సిఎం జగన్‌ను కలుసుకున్న క్రికెటర్ అంబటి

**విజయవాడ,మే11, ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీ యాల పట్ల తనకు ఆసక్తి ఉన్నట్లు ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయన సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. రాష్ట్రంలో క్రీడలఅభివృద్ధి, క్రీడారంగంలో యువతకు అవకాశాలు, శిక్షణ తదితరంశాలపై రాయుడు సిఎం జగన్‌తో చర్చించినట్లు సమా చారం. రాష్ట్రంలో క్రికెట్ ఆటగాళ్లను ప్రోత్సహించే దిశలో అంబటి ముందుకు వస్తే అందుకు అన్ని విధాలుగా సహకరం అందిస్తామని సిఎం జగన్ రాయుడికి తెలిపారు. ఆయన సాధించిన క్రికెట్‌రంగ విజయాలను సీఎం జగన్ ప్రస్తావించి, ఆయనను అభినందించారు. అంబటి తిరుపతి రాయుడు 2019లో అంతర్జాతీయ క్రికెట్ వీడ్కోలు పలికిన అంబటి రాయుడు ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్-2023లో చెన్నయి సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక అంబటి ఇటీవల తనకు రాజకీయాల పట్ల అత్యంత ఆసక్తి ఉన్నట్లు ప్రకటించారు. కొన్ని రోజుల కిందట సీఎం జగన్ శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టుకు శంకుస్థాపన చేసారు.



# తాతయ్యగుంటగంగమ్మ చల్లంగా చూడవమ్మా

## అమ్మవారికి తిరుపతి కమిషనర్ సారె

**తిరుపతి,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత ప్రాధాన్యత ఉన్న, తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చెల్లెలుగా భక్తులను కరుణిస్తున్న తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర వేడుకల్లో గురువారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత సారెను సమర్పించారు. తిరుపతి ప్రజలనేగాక తెలుగురాష్ట్రాల్లో ఉన్న ప్రజలు, భక్తులను గంగమ్మతల్లి చల్లంగా చూడాలని వేడుకున్నారు. గురువారం ఉదయం జాతరలో భాగంగా కమిషనర్ హరిత తన కుటుంబసభ్యులతో కలసి పసుపు, కుంకుమ, పూలు, పళ్ళు, రవికె, పట్టు చీరల సారెను భక్తిశ్రద్ధలతో తీసుకువచ్చి ఆలయంలో అందజేశారు. నగరవాసులు, తిరుపతి నగరపాలక సంస్థ అధికార, అనధికారులు గంధం బొట్టుపెట్టుకుని వేపాకు చేతబూని వివిధ వేషధార ణలతో శోభాయాత్రగా సారెను సమర్పించారు. ఆలయంలోనికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరు పతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష, ఉపమే యర్లు ముద్రనారాయణ, భూమన అభినయ్‌రెడ్డి, కార్పొరేటర్లు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు భక్తితో అమ్మవారికి వేపాకులతో మొక్కులు తీర్చుకున్నారు.


శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)
కేశవాపురం-జగన్నాధపురం గ్రా॥, పాల్వంచ మం॥, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలం-4

RC No.SKDD/29/2023 తేది: 11.05.2023

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో నందు గల శ్రీకనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)నకు చెంది 2023-2024 సంవత్సరమునకు చెందిన వివిధ రకముల వేలములు టెండర్-కం-బహిరంగవేలంపాట ద్వారా తేది: 17.05.2023 ఉదయం 11.00 గంటలకు దేవస్థాన ఆవరణలో జరుపుటకు నిర్ణయించడమైనది. తేది: 11.05.2023 నుండి తేది: 17.05.2023 ఉదయం 10.00గం.వరకు దేవస్థాన కార్యాలయం నందు టెండర్స్ లభించును. ఈ వేలంపాటలో పాలొనువారు రూ.5.00/- చెల్లించి షెడ్యూల్ పొందవలయును. క్రింద షెడ్యూల్ నందు చూపబడిన విధముగా ధరవత్తు డి.డి. జతపర్చి టెండర్ వేయవలయును. ఇతర వివరములకు ఫోన్ నెం. 8897817896 కానీ దేవస్థాన కార్యాలయము నందు కానీ సంప్రదించగలరు.

| క్ర.సం. | పాట వివరము | డిపాజిట్ సొమ్ము రూ. | పాట కాలపరిమితి |
|---|---|---|---|
| 1. | [illegible] | 2,00,000/- | తేది:18.05.2023 నుండి 17.04.2024 వరకు (11 నెలల కాలము) |
| 2. | [illegible] | 1,00,000/- | |
| 3. | [illegible] | 50,000/- | |
| 4. | [illegible] | 2,00,000/- | |
| 5. | [illegible] | 20,000/- | |
| 6. | [illegible] | 20,000/- | |
| 7. | [illegible] | 20,000/- | |

సం/- కార్యనిర్వహణాధికారి

DIPR.No.1519-PP/CL/Advt/1/2023-24 తేది: 11.05.2023

వార్త

మితభాషి ఎక్కువగా వినగలుగుతాడు గనుక, అతనే అధికంగా నేర్చుకుంటాడు.

–లాబ్ సాంగ్‌రపా

# జల జగడాలు తీరేనా?


జలవివాదం విషయంలో ఎటూ తేల్చకుండా నాన్చినాన్చి 'తాంబూలాలిచ్చాం తన్నుకు... అన్నట్టు కేంద్రపెద్దలు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలను తోసిపుచ్చలేం. ఈ పార్టీ, ఆపార్టీ అని కాదు. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా జలవివాదాల పరిష్కారంలో అంతులేని జాప్యం చేస్తున్నారు. ఏళ్లతరబడి కాదు దశాబ్దాలకాలం పెండింగ్‌లో పెడుతున్నారు. తాజాగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారాల విషయంలో కూడా ఇదే తరహాగా వ్యవహరించడంతో సమస్య రానురాను జటిలమవుతున్నదేమోననిపిస్తున్నది. రెండు రాష్ట్రాల మధ్య కృష్ణానది నీటి వినియోగం విషయంపై బుధవారం హైదరాబాద్‌లో కృష్ణానది యాజమాన్యం బోర్డు సమావేశం వాడివేడిగా జరిగినట్టు వార్తలు వెలువడ్డాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టిఎంసిల కృష్ణానీటిని చిన్ననీటి వనరులకు మినహాయించి మిగిలిన నీటిని 66.34 నిష్పత్తిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విని యోగించుకోవాలని విభజన తర్వాత తాత్కాలిక ఆమోదం పొందాయి. వాస్తవంగా బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 800టిఎంసిలలో ఎపి 512, తెలంగాణ 299 టిఎంసిలు వాడుకునేలా 2015లో రెండు రాష్ట్రాల మధ్య ఒక తాత్కాలిక అవగాహన కుదిరింది. అప్పటి నుంచి అదే పద్ధతిలో నీటి వినియోగం రెండు రాష్ట్రాలు చేసుకుం టున్నాయి. అయితే ఇప్పుడు యాభై శాతం కావాలని తెలంగాణ డిమాండ్ చేయడంతో ఏకాభిప్రాయం కుదరక నిర్ణయం కోసం కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు లేఖ రాస్తామని ఛైర్మన్ సమావేశంలో ప్రకటించారు. ఇక ఈ సమస్యపై జలశక్తి శాఖనుంచి అఫెక్స్‌కౌన్సిల్‌కు చేరుకొని ఎప్పటికి నిర్ణయం తీసుకుంటారేమో. అంతవరకు నీటి విడుదలపై రెండు రాష్ట్రాల ఇంజినీరింగ్ చీఫ్‌లతో పాటు కృష్ణాబోర్డు సభ్యుడితో కూడిన త్రిసభ్య కమిటీ నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. ఇదేకాదు దేశంలో ఎన్నో నదీజలాల వినియోగంపై రాష్ట్రాల మధ్య ఏర్పడుతున్న వివాదాల విషయంలో నిర్ణయం తీసుకోవడంలో కేంద్రం తీవ్రమైన జాప్యం చేస్తున్నది. వాస్తవంగా నదీ జలాల నియంత్రణ అధికారం మొదట్లో కేంద్ర ప్రభుత్వానికే ఉండేది. 1935నాటి భారత ప్రభుత్వ చట్టం ప్రకారం నదీజలాలు రాష్ట్ర ప్రభుత్వ జాబితాలోని అంశంగా మారింది. అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ అవసరాలను అందుబాటులో ఉన్న నిధులకు అనుగుణంగా నీటిపారుదల పథకాలను రూపొందించుకుంటున్నాయి. వాటి నిర్వహణ బాధ్యతను కూడా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చేపడుతున్నాయి. నిధుల కొరత ఎదుర్కొనే రాష్ట్రాలు రుణాలు పొందేందుకు కేంద్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాల పరిష్కారానికి చట్టంలో వీలు కల్పించారు. అంతర్ రాష్ట్రాల నదీజలాలకు సంబంధించి దేశంలో వివిధ రాష్ట్రాలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. జనాభాతోపాటు నీటి అవసరాలు పెరగడంతో జలాల పంపిణీ విషయంలో రాష్ట్రాల మధ్య వివాదాలు మరింతగా ముదిరాయి. పరిస్థితిని పరిశీలించిన ఆనాటి కేంద్ర పెద్దలు అంతర్ రాష్ట్ర నదీజలాల వివాదంపై 1956లో పార్లమెంటు ఒకచట్టాన్ని ఆమోదించింది. నదీ జలాలపై రాష్ట్రాల మధ్య ఉత్పన్నమయ్యే వివాదాల పరిష్కారానికి ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడానికి వీలు కల్పిస్తున్నది. పరస్పర చర్చల ద్వారా రాష్ట్రాలు జలవివాదాలపై ఒక అంగీకరానికి రాలేని పక్షంలో వివాద పరిష్కారానికి ఏ ఒక్క రాష్ట్రం అభ్యర్థించినా ట్రిబ్యునల్‌ను కేంద్రం నియమించవచ్చు. ఈ నిబంధన మేరకే కృష్ణా, గోదావరి, కావేరి, నర్మద, తదితర నదుల జలాల ట్రిబ్యునళ్లు ఏర్పాటు అయ్యాయి. అయితే ఈ ట్రిబ్యునళ్ల తీర్పును వెలువరించడంలో తీవ్రజాప్యం చేయడంతో కొన్ని రాష్ట్రాల మధ్యఉద్రిక్తత పరిస్థితులు తలెత్తాయి. ఈ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించిన సర్కారియా కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. ఏ రాష్ట్రమైనా అభ్యర్థిస్తే యేడాది వ్యవధిలో ట్రిబ్యునల్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించాలి. సమగ్ర విచారణ తర్వాత మూడేళ్లలో అది తీర్పు ప్రకటించాలి.ఆ తీర్పును రెండేళ్లలో కేంద్రం అమలు చేయాలి. నదిలో యేటా లభించే నీటి పరిమాణం, దాని వినియోగం వంటి అంశాలపై సమాచారాన్ని సేకరించి ఇచ్చే ట్రిబ్యునల్ తీర్పును సుప్రీంకోర్టు తీర్పుతో సమానంగా పరిగణించడం లాంటిఎన్నో నిబంధనలను సర్కారియా కమిషన్ సూచించింది.ఈ మేరకే సంబంధిత రాష్ట్రాల అభ్యర్థనల మేరకు కేంద్రప్రభుత్వం గోదావరి, కృష్ణాజలాల వివాదంపై 1969ఏప్రిల్‌లో జస్టిస్ బచావత్ నేతృత్వంలో రెండు ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేసింది.అలాగే నర్మదా నది జలాల వివాదంపై అక్టోబరులో,రావి- బియాస్ నదీజలాల వివాదంపై 1986 ఏప్రిల్‌లో, కావేరి జలాల వివాదంపై 1990జులైలో కేంద్రప్రభుత్వంవేర్వేరు ట్రిబ్యునళ్లుఏర్పాటు చేసింది. నదీజలాలపై ట్రిబ్యునళ్లు ఇచ్చే తీర్పులు సుప్రీంకోర్టు పరిధిలో విచారణలోకి రావని నిబంధనలు పేర్కొంటున్నా వివాదాల పరిష్కారానికి కొన్ని రాష్ట్రాలు ఏదో ఒక మిషతో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే అటు ట్రిబ్యునల్ తీర్పును కానీ,సుప్రీంకోర్టు ఉత్తర్వులు కానీ పట్టించుకోకుండా కొన్నిరాష్ట్రాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి.ఫలితంగా నదీజలాల వివాదాలుదేశంలో రావణకాష్ఠంలా రగులుతూనేఉన్నాయి.కావేరి నదీజలాల విషయంలో జరుగుతున్న వివాదం కర్ణాటక, తమిళనాడు ప్రజలమధ్య ఎంతటి విద్వేషాలు, చిచ్చు రేపుతున్నదో ప్రత్యక్షంగానే చూస్తున్నాం. ఇప్పటికైనా కేంద్ర పెద్దలు ఈ నదీజలాల వివాదాల విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకొని ఆలస్యానికి అవకాశం లేకుండా సకాలంలో ఆమోదయోగ్యమైన తీర్పులుఇచ్చి అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా నీటి వివాదాలు చెలరేగితే ఆచిచ్చును ఆపడంఎవరితరం కాదు.

చేతిలో పెద్దకర్ర ఉంచుకో కానీ మృదువుగా మాట్లాడు. అలా చేసినప్పుడు ఎంతదూరమైనా వెళ్లగలవు.



జాన్ రస్కిన్

మనలోని ప్రతిభను గుర్తించి, దానిని వెలికితీసి రాణింపునకు తీసుకురావడానికి ప్రయత్నించేవారే మంచి మిత్రులు.




హెన్రీఫోర్డ్

# ఇన్నేళ్లుగా ఒబిసిలకు ఒరిగిందేమిటి?

పేదల ఇళ్ల స్థలాల కోసంఎస్సీ అసైన్డ్ భూముల సేకరణఆపాలి. కులాంతర వివాహాల ప్రోత్సాహమివ్వాలి. దళితబంధు పథకం ఇచ్చి రాష్ట్ర పారిశ్రామిక విధానంలో బిసి,ఎస్సీ,ఎస్టీలకు స్థలాల కేటాయింపు, విద్యుత్, నీరు చార్జీలలో రాయితీ ఉండాలి. శిథిలమైన హాస్టళ్లకు నాడు నేడు ద్వారా బాగుచేసి మౌలిక, ఆధునిక సౌకర్యాలు కల్పించాలి. మూతపడిన ఎపి స్టడీసర్కిల్ స్థలాన్ని కాపాడి బిసి స్టడీసర్కిల్ తెరిచి బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. ఉన్నత విద్య అభివృద్ధిలో భాగంగా విశ్వవిద్యాలయాలను యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపట్టి విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలి.

డా. ముచ్చుకోట సురేష్‌బాబు

భారతదేశంలోని ఇతర వెనుకబడిన తరగతులు అనేది దేశంలో చారిత్రాత్మకంగా అట్టడుగున ఉన్న సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన వర్గాల సమూహం. భారత ప్రభుత్వం ఓబిసిలను ప్రత్యేక వర్గంగా గుర్తిస్తుంది. వారి సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని అధిగమించడానికి వారికి విద్య, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ వంటి ప్రత్యేక నిబంధనలను అందిస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఓబిసిలు విద్య, రాజకీయాలు, వ్యాపారంతోసహా వివిధ రంగాలలో అణగద్రొక్కబడుతున్నారు.విద్యవైద్యం, ఉపాధి రంగాలలో ప్రభుత్వాల చేయూత లేకపోవడంతో అప్పులపాలై జీవితాలు దుర్భరంగా తయారయ్యాయి. ఓబిసిలు అనేక సవాళ్లను ఎదుర్కొంటూనే ఉన్నారు. వారిలో డెబ్బైశాతం ఇప్పటికీ పేదరికంలో జీవిస్తున్నారు. స్వచ్ఛమైన నీరు పారిశుధ్యం వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో లేవు. వివక్ష, హింసకు గురవుతున్నారు. కొన్ని ఓబిసి కమ్యూనిటీలు మెరుగైన ఓబిసి సమూహాలు అలాగే షెడ్యూల్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వంటి ఇతర వర్గాల నుంచి గట్టిపోటీని ఎదుర్కొంటున్నందున, నిశ్చయాత్మక చర్య విధానాల ప్రయోజనాలు కూడా సంవత్సరాలుగా పలుచనబడ్డాయి. ఓబిసిల ఆందోళనలను పరిష్కరించడంలో రిజర్వేషన్ విధానం సమర్థతపై కూడా చర్చలు జరుగుతున్నాయి. మరికొందరు ఓబిసి కమ్యూనిటీలను చేర్చడానికి రిజర్వేషన్ విధానాన్ని విస్తరించాలని వాదిస్తున్నారు. అయితే మరికొందరు రిజర్వేషన్లు కులం లేదా కమ్యూనిటీ కంటే ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ఉండాలని వాదిస్తున్నారు. దేశంలో ఓబిసిల విధి సంక్లిష్టమైన బహుముఖ సమస్య. వారు వివిధ రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించినప్పటికీ, అనేక సవాళ్లు మిగిలి ఉన్నాయి. ఈ సవాళ్లను పరిష్కరించడానికి కేవలం నిశ్చయాత్మక కార్యాచరణ విధానాలు మాత్రమే కాకుండా, ఓబిసిలను చారిత్రాత్మకంగా అట్టడుగున ఉంచిన నిర్మాణాత్మక అసమానతలు, వివక్షలను పరిష్కరించే చర్యలను కూడా కలిగి ఉన్న సమగ్ర విధానం అవసరం. ఎంతో ఆర్భాటంగా బీసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్ల పాలక మండళ్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించి మూడు సంవత్సరాలవుతుంది.మొత్తం 139బిసి కులాలకు గానూ ప్రస్తుతం 56 కార్పొరేషన్లు సృష్టించి 728 ఛైర్మన్, డైరెక్టర్ల పదవులను ఎవరి కులపరిధిలో వారికి ఇవ్వడం జరిగింది. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించగా, ఛైర్మన్, డైరెక్టర్ పదవుల్లో అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించామని చెబుతున్నా వాస్తవానికి చాలా జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. బడుగుల కార్పొరేషన్ ఛైర్మన్ డైరెక్టర్ల ఎంపికలో రెడ్డి కులస్తులు ప్రధాన భూమిక పోషించారు. కులాల పుట్టుక, జీవనశైలి, సామాజిక స్థితిగతుల గురించి ఏమాత్రం తెలియనివారు కార్పొరేషన్ల క్రియాశీలక సభ్యులను ఏర్పాటు చేస్తే ఇలా అఘోరిస్తాయి. అగ్రకులానికి మాత్రం రాష్ట్రంలో ఉన్న కీలకమైన పదవులను రాష్ట్ర సంపద లభించే పదవులను ఇచ్చుకోవడంతోపాటు విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, హైకోర్టు, జిల్లా కోర్టుల జిపిలను, స్కిల్ డెవలప్‌మెంట్, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సమాచార కమిషనర్ల, సలహాదారులు అంతా రెడ్లే. ఆర్థికంగా పటిష్టంగా ఉన్న శాఖలు, ఆదాయ వనరులున్న శాఖల నామినేటెడ్ పదవులు రెడ్డిసామాజిక వర్గానికి 720పైగా ఇచ్చి వారిని సమాజానికి తక్కువ చేసి చూపించే ప్రయత్నంలో భాగమే. విద్య, ఆరోగ్యం, ప్రాజెక్టులు, స్కిల్ డెవలప్‌మెంట్, మీడియా, టెంపుల్ కమిటీలు, మార్కెట్ కమిటీలు, విశ్వవిద్యాలయాల పాలక మండలి సభ్యులు, రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర ఇంచార్జులు, స్థానికంగా ఉన్న రేషన్ షాపులు, ఆహార పంపిణీ, వంట ఏజెన్సీ, డిష్ కేబుల్‌నెట్, రవాణా ఏజెన్సీ, కస్టమర్ హైరింగ్ సెంటర్లు, డిసిసిబి, డిసిఎంఎస్ ఛైర్మన్లు, అది ఇది అనికాదు లాభం వచ్చే అన్నిరంగాల్లో ఈ కులస్తులు తిష్టవేశారు. బిసి కులాల అభివృద్ధికి పాటుపడుతున్నామని ప్రకటనలు గుప్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో ఈ కులాల అభివృద్ధికి కనీస చర్యలు తీసుకోవడం లేదు. అత్యంత వెనుకబడిన కులాలు, సంచార జాతులను ఆర్థిక, విద్య,ఉద్యోగ, ఉపాధి,సామాజిక రంగాల్లో అభివృద్ధి చేయవలసిన రాజ్యాంగ బాధ్యతను ఈ ప్రభుత్వం విస్మరిస్తోంది.ప్రజల్లో కూడా




దానికి అనుగుణంగా మార్పులు వస్తున్నాయి.సైన్స్ అండ్ టెక్నాలజీ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. అన్ని రంగాల్లో మెకనైజేషన్ పెరుగుతోంది.ఆర్థిక,సామాజిక, పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక రంగాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. ఆధునిక టెక్నాలజీ అన్ని రంగాలకూ విస్తరిస్తోంది. ఈ పరిణామక్రమంలో కులవృత్తులు,చేతివృత్తులు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంతవరకు ఈ వృత్తులపైనే ఆధారపడిన కులాలు, వర్గాలకు యాంత్రీకరణ, కార్పొరేటీకరణ దక్కాలి. కానీ ప్రస్తుతం వ్యవస్థలో అలా జరగడం లేదు. స్టీల్, ఐరన్ పరిశ్రమలతో కమ్మరి, కుమ్మరి, వడ్రంగి కులాలు తమ వృత్తులను కోల్పోయాయి. ప్లాస్టిక్ పరిశ్రమ కారణంగా మేదరి, కుమ్మరి వృత్తులు మరుగునపడ్డాయి. జేసిబిలు, హిటాచీ మెషిన్లతో వడ్డెర్ల బతుకులు ఆగమై కూలీలుగా మారారు. ట్రాక్టర్లు, సామిల్లులు రావడంతో వడ్రంగి,కమ్మరి పని దెబ్బతింది. డ్రై క్లీనింగ్ షాపులు వల్ల చాకలి, నేత మిల్లులు రావడంతో నేత వృత్తి బ్యూటీపార్లర్లు, హేర్ కటింగ్ సెలూన్ల రాకతో మంగలి, రెడీమేడ్ దుస్తులతో దర్జీలు,జ్యూయెలరీ షాపులతో విశ్వ బ్రాహ్మణుల వృత్తులు దెబ్బతిన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతి దరఖాస్తుదారునికి సబ్సిడీ రుణాలు ఇస్తామని ప్రకటించారు. మరోవైపు నాలుగేళ్లగా కొత్త రుణాలకోసం నోటిఫికేషన్లు ఇవ్వడంలేదు. దీంతో దరఖాస్తు చేసుకోవడానికి లక్షలమంది ఎదురుచూస్తున్నారు. బిసి కార్పొరేషన్లు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. కులాల సమస్యలపై అవగాహన ఉన్నవారు తమకు కావలసిన పథకాలను డిజైన్ చేయగలరు. కానీ కార్పొరేషన్ల ఛైర్మన్, డైరెక్టర్ల నియామకం అస్తవ్యస్తంగా తమ చెప్పుచేతల్లో ఉన్న వారికి ఇచ్చారు. సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్నికోరినా స్పందించడంలేదు. కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను కిందిస్థాయిలో అర్థం చేసుకుని పరిష్కరించే అవకాశం కలుగుతుంది. మిగతా కులాలకు ఎంబిసి కార్పొరేషన్ ద్వారా సంచార జాతుల కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటే ఈ కులాల్లో సమగ్ర అభివృద్ధికి పునాదులు పడతాయి. యాంత్రీకరణతో కార్పొరేట్ ప్రాబల్యం పెరిగిపోతోంది. మరోవైపు కరోనా మహమ్మారి దెబ్బతో కులవృత్తులు, చేతివృత్తులు దెబ్బతిన్నాయి. కరోనా కల్లోలంతో దెబ్బతిన్న కులవృత్తుల కుటుంబాలకు కులవృత్తులు, చేతివృత్తుల వారికి చేయూత అందిస్తామనే ప్రకటన కూడా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలనుంచి రావడంలేదు.కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇవ్వకపోగా, బిసిలకు రూ.లక్ష నుంచి రూ. రెండు లక్షల రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు కూడా ముందుకు రావడం లేదు. కానీ బడాకంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రుణాలు ఇస్తున్నారు. వారు వాటిని కట్టకపోతే మాఫీ చేస్తున్నారు. పేదలకు రుణాలు ఇవ్వడానికి మాత్రం ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా బ్యాంకులు తమ వైఖరి మార్చుకుని బిసిలకు సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలి. అందుకు బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేసి ప్రతి దరఖాస్తుదారుకు బ్యాంకు రుణాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.ఆకలి,అజ్ఞానం, అమాయకత్వం, అనారోగ్యం, పేదరికం లేనటువంటి సమాజ నిర్మాణం జరగాలంటే జాతి, వనరులు, సంపద, అధికారం అన్ని వర్గాలకూ సమానంగా దక్కాలి. శ్రమ సంస్కృతి పెరగాలి. మానవ వనరులు పూర్తిస్థాయిలో వాడుకోవాలి.శ్రమకు తగ్గ ప్రతిఫలందక్కాలి.నాలుగు సంవత్సరాలుగా సూక్ష్మబిందు సేద్యానికి ఒక్కరూపాయి కేటాయించలేదు. రైతుభరోసా కేంద్రం ద్వారా వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు ఇస్తామని బూటకపుహామీ ఇచ్చిన ప్రభుత్వం మూడేళ్లయినా ఒక్క పనిముట్టు ఇవ్వలేదు.ఇక ఇంటిపన్ను,చెత్తపన్ను, ఛార్జీల మోత, కరెంట్ చార్జీల పెంపుతో పేద మధ్యతరగతి ప్రజలు అల్లాడుతున్నారు. నవరత్నాలలో బిసి,ఎస్సీ,ఎస్టీలకు ఒక రత్నం కూడా లేదు.సబ్‌ప్లాన్ నిధులతో ఎస్సీలకోసం ఒక ప్రత్యేకపథకం అమల్లో లేదు. రద్దు చేసిన ఎస్సీ కార్పొరేషన్, ఎన్ఎస్ఎఫ్‌డిసి రుణాలను తక్షణమే పునరుద్ధరించాలి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం పునరుద్ధరణ చేసి బిసిఎస్సీ,ఎస్టీ మైనారిటీ పిజి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పునరుద్ధరించాలి. బెస్ట్ ఎవైలబుల్ స్కూళ్లు పునరుద్ధరించి బహుజన పిల్లలకు సికేటగిరి మెడికల్ సీట్లకేటాయింపులో రిజర్వేషన్లు అమలు పరిచి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకాలు పునరుద్ధరించాలి. పేదల ఇళ్ల స్థలాల కోసంఎస్సీ అసైన్డ్ భూముల సేకరణఆపాలి. కులాంతర వివాహాల ప్రోత్సాహమివ్వాలి. దళిత బంధు పథకం ఇచ్చి రాష్ట్ర పారిశ్రామిక విధానంలో బిసి,ఎస్సీ,ఎస్టీలకు స్థలాల కేటాయింపు, విద్యుత్,నీరు చార్జీలలో రాయితీ ఉండాలి. శిథిలమైన హాస్టళ్లకు నాడు నేడు ద్వారా బాగు చేసి మౌలిక, ఆధునిక సౌకర్యాలు కల్పించాలి. మూతపడిన ఎపి స్టడీ సర్కిల్ స్థలాన్ని కాపాడి బిసి స్టడీ సర్కిల్ తెరిచి బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. ఉన్నత విద్య అభివృద్ధిలో భాగంగా విశ్వవిద్యాలయాలను యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపట్టి విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే తమ హక్కుల కోసం ఈ కులాలు ఉద్యమం చేయడం తప్పదు. ●

# రాజకీయం సామాజిక సేవ కాదు!

డా. లక్ష్మీకాంత్ గోవిందరావు కల్మర్గే

సమాజంలోని అట్టడుగు, బలహీనవర్గాలను సమీకరించడం, వారికి జ్ఞానోదయం చేయడం, అంటే వారి శక్తిని పెంచడం, వారి హక్కుల గురించి వారికి అవగాహన కల్పించడం ద్వారా వారి హక్కులకోసం కృషి చేయడం సామాజిక కారణం. ఒక సామాజిక కార్యకర్త ఒంటరివాడు. అతను నిపుణుల సహాయం తీసుకోలేనందున తన రంగాన్ని విస్తరించుకోలేడు. అందువల్ల పాలనలో అతని అనుభవం అపరిమితం కావచ్చు. నేడు ఆర్థిక వ్యవస్థ,విదేశాంగ విధానం ముఖ్యమైనవి. ధైర్యవంతమైన రాజకీయ నాయకుడు అనుభవం కలిగి ఉండాలి. లేదా నిపుణుల సహాయంతో నిర్ణయాలు తీసుకోవాలి. ఒక సామాజిక కార్యకర్త అటువంటి అనుభవాన్ని ఎక్కడ పొందగలడు? అతను తన పనిలో నిమగ్నమై ఉన్నాడు. రాజకీయాలు, రాజకీయ నాయకులు సర్వసాధారణమైపోయాయని కాదు, రాజకీయ నాయకులు లేకుండా మన సామాజిక సేవా పేజీని కదలించలేని స్థాయిలో మన అవసరాలు పెరిగాయి. సామాజిక సేవ, ప్రధాన అవసరం ఏమిటంటే శరీరాన్ని, మనస్సును, చివరకు డబ్బును ఇచ్చే, అంకితభావంతో పనిచేసే కార్మికులు! నేడు పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా డబ్బు వదులుగా ఉంది. కాబట్టి డబ్బుకు లొంగిపోయేవారు చాలా మంది ఉన్నారు. కానీ శరీరాన్ని, మనస్సును అప్పగించేవారు ఎంతమంది ఉన్నారు. చివరకు అటువంటి మానవశక్తిని డబ్బు చెల్లించడం ద్వారా మాత్రమే పెంచాలి. లేకపోతే అటువంటి సిద్ధంగా ఉన్న సిబ్బందిని పనిలో నిమగ్నం చేయాలి. అలాంటి వారు రాజకీయ నాయకులు తప్ప మరెవరోకాదు. ఈ రాజకీయ నాయకుల భాగస్వామ్యం లేకుండాకూడా సామాజిక సేవ సాధ్యమవుతుంది. ఆర్థిక పరిస్థితి బాగుంటే తప్ప ఎవరూ రాజకీయాలు, సామాజిక కార్యక్రమాలు చేయలేరు. లేదా రాజకీయాల ద్వారా ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత సామాజిక కారణాలు చేయవచ్చు. అందువలన ఆర్థిక గణితాన్ని పరిష్కరించడం రెండింటికీ ప్రాథమిక అవసరం. ఒక మంచి పనికోసం సామాజిక సేవ చేసేవాళ్లు ఉన్నారు. కానీ వారిని వెంటనే రాజకీయాల్లోకి తీసుకుంటారు. వారి పని కొన్నిసార్లు కొనసాగుతుంది. కొన్నిసార్లు ముగుస్తుంది. కానీ అన్నీ ఆలోచిస్తే సామాజిక వాదం రాజకీయాలలో భాగమే. రాజకీయాల్లో ప్రజల నాయకులు అని పిలవబడే నాయకులు సామాజిక కారణాల ద్వారా క్రియాశీల రాజకీయాల్లోకి వస్తారు. వారు గొప్ప ప్రజాసంబంధాలు, వారి సొంత స్థిరమైన ఓటు బ్యాంకును కలిగి ఉంటారు. రాజకీయాలలో భావోద్వేగ ఆటుపోట్లు అటువంటి నాయకుల అభిప్రాయాలకు పెద్దగా తేడా లేదు. వ్యక్తిగత స్థాయిలో, వారి దాతృత్వం కారణంగా రాజకీయ బరిలోకి దిగిన చాలా మంది నాయకులు,వారు దాతృత్వం ఉన్న వ్యక్తుల సహాయంతో రాజకీయాల్లోకి ప్రవేశించి, విజయం సాధించారు.అన్నింటిలో మొదటిది ఒకరు నమ్మినా,నమ్మకపోయినా విషయం చెప్పుకోవాలి. సమాజం ఎల్లప్పుడూ శైశవదశలో ఉంటుంది. మొత్తం సమాజం ఎప్పుడూ ఒకే పాత్ర పోషించదు. మీరు రాజకీయాలు చేసినా చేయకపోయినా సమాజంలోని ప్రజలసమస్యలను పరిష్కరించండి, నిరుద్యోగ యువకుల ముఖం చూడండి, అతను ప్రతిరోజూ ఎలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాడు,మీరు పనిచేసే ప్రాంతంలోని ఒక గ్రామానికి వెళ్లండి. నేటికీ అక్కడరోడ్లు, కరెంటు, నీరు వంటి కనీస అవసరాల పరిస్థితి ఎలా ఉందో చూడండి. నిజానికి సమాజాన్ని సన్మార్గంలోకి తీసుకురావడానికి రాజకీయం అంతమంచి ఎంపిక మరొకటి లేదు.ఎందుకంటే రాజకీయ అధికారం చాలా శక్తివంతమైనది.ఈఅధికారాన్ని ఏప్రయోజనంకోసం ఉపయోగించుకోవాలో రాజకీయనేతలు నిర్ణయిస్తారు. అందుకే రాజకీయమనేపదం అపఖ్యాతిపాలైంది.రాజకీయ వ్యవస్థ, విధానాలు,నిర్ణయాల అంతిమలక్ష్యం సమాజాన్ని నిర్మించడమే.●

# ప్రజావాక్కు



## సొంత టీమ్ చేతిలో ఇమ్రాన్ క్లీన్‌బౌల్డ్

నిన్న మాజీ క్రికెటర్,పాక్ మాజీప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ని అక్కడి మిలిటరీ బలవంతంగా అరెస్ట్‌చేసి లాక్కెళ్లడం తాజా ఉదంతం. కోర్టు ఆవరణలోనే వేరే కేసు సందర్భంగా హాజరైన ఆయన్ని పారామిలిటరీ ట్రూపుల్ని వినియోగించి అవమానకరంగా ఎత్తుకుపోవడం అక్కడిపాలనా విధానానికి నిదర్శనమే.కానీ ఆశ్చర్యకరంకాదు. అందుకే ఆయన అన్యాయం అన్యాయమని గొంతు చించుకున్నా లాభం లేకపోయింది. క్రికెట్ భాషలో చెప్పాలంటే ఆయన సొంత టీమ్ ఆయన ఔట్ కాకపోతే బలవంతంగా వికెట్ లాగేసినట్టు. బయటకు తోసేసినట్టు. అక్కడ అంపైర్ అయినా, థర్డ్ అంపైర్ అయినా సైన్యమూ, ఐఎస్ఐ మాత్రమే న్యాయస్థానమూ, పౌరసమాజమూ బలంలో కేవలం నామమాత్రం. సైన్యమూ, ఐఎస్ఐ సహకారంతోనే గతంలో ప్రధాని కాగలిగిన ఇమ్రాన్ తరువాత వారి అభిమానానికి దూరం అయ్యాడు. 2018లో తిరిగి ప్రధాని కాగలిగిన ఆయన గడువు ముగియకుండానే పదవీచ్యుతుడయ్యాడు.

-డా.డి.వి.జి.శంకరావు, పార్వతీపురం

## స్టెమీ విధానాన్ని అమలు చేయాలి

రాష్ట్రంలో ఏ కుగ్రామంలోనైనా రోగులకు గుండెపోటు వచ్చినతొలిగంటలోనే అత్యాధునిక చికిత్స అందించి ప్రాణాలు నిలిపే విధంగా స్టెమీ విధానాన్ని అమలు చేయాలని, ఇందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టును శ్రీకాకుళం జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రారంభించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం. గత అయిదేళ్లలో జాతీయ వైద్య విధాన పరిషత్ తాజాగణాంకాల ప్రకారం గోల్డెన్ అవర్‌లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్న వారిసంఖ్య అంతకు ముందు కంటే 22 శాతం పెరిగింది.ఈ దిశగా ఆధునిక దేశాలలో అమలవుతున్న స్టెమీ వైద్య ప్రణాళికలను మన రాష్ట్రంలో కూడా ప్రారంభించి అమలు చేయగలిగితే హృద్రోగుల విలువైన ప్రాణాలను నిలబెట్టినవారవుతారు.

-సి.హెచ్.ప్రతాప్,శ్రీకాకుళం

## రీకాల్ చేసే చట్టం చేయాలి

ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి నాయకులను రీకాల్ చేసే విధానాన్ని అమలు చేయాలి. నాయకున్ని రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకున్నాక ఆ వ్యక్తి ఐదు సంవత్సరాల పాటు ఏం చేసినా చెల్లుతుంది అనేలా ఉంది. మంచైనా, చెడైనా నాయకున్ని ప్రశ్నించే హక్కు కూడా మనకు ఉండదు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించే నాయకుని అడిగే హక్కు ఉన్న చోట మాత్రమే దోపిడీ వ్యవస్థ తగ్గుతుంది.

-గడ్డం వేణు, భూపాలపల్లిజిల్లా

## మీ శాఖలో సమస్యలు చూడండి!

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మీడియా ముందుకు వచ్చారు. నిజానికి ఆయన నిర్వహిస్తున్న విద్యాశాఖలో అనేక సమస్యలున్నాయి.ఉదాహరణకు పాఠ్యపుస్తకాలముద్రణ,పంపిణీ, స్కూల్ బ్యాగ్స్, ఖాళీల రద్దీ ఇంకా అనేక సమస్యలు. మంత్రి ఆ శాఖ సమస్యలు గాలికి వదిలి అమరావతి రైతులపై నిత్యం అవాకులు, చవాకులు పేలుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని సొల్లు కబుర్లు చెబుతున్నారు. వారి సొంత జిల్లాలోనే రైతులు అనేక విధాల నష్టపోయారు. ఇంతవరకు రూపాయి సహాయం చేసింది లేదు. ఒక్క అమరావతి రైతులే కాదు రాష్ట్రంలోని రైతులందరినీ మోసగించారు. ఇంకా మీ కల్లబొల్లి కబుర్లు విశ్వసించే పరిస్థితి లేదు.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## రైతన్నలను ఆదుకోవాలి!

ఈదురు గాలులతో కూడిన వర్షాలు పిలవని పేరంటంగా వచ్చి వరి,మిర్చి,పసుపు,మొక్కజొన్న,అరటి, మామిడి, జీడిమామిడి, ఇతరఅపరా పంటలన్నీ సర్వనాశనమైపోయాయి. పెట్టుబడులు భారీగా పెరిగి కనీస మద్దతు ధర లేకపోయినా ప్రకృతి వైపరీత్యాలలో కూడా భూమిని నమ్ముకుని జాతికి తిండి పెట్టే రైతన్నలకు ఈ అకాలవర్షాలు కోలుకోలేని దెబ్బతీసాయి. అప్పు చేసి సాగు చేసే రైతన్నలు మనోధైర్యం కోల్పోయి ప్రాణత్యాగం చేసుకునేటువంటి దుర్భర పరిస్థితులు తెరమీదకు వస్తున్నాయి. అటువంటి వారిని మానసికంగా ఓదార్చి వ్యవసాయదారులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసిరైతన్నలు పెడదారి పట్టకముందే సాధ్యమైనంత త్వరగా నష్టపరిహారం అందించి రైతన్నలను ఆదుకోవాలి. వారి బాధలను తీర్చాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## ఆర్థిక క్రమశిక్షణ అవసరం

రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో అధికారవైసిపి ఘోర పరాజయం ఆ పార్టీకి ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. ఈ ప్రత్యక్ష ఎన్నికలలో ఎలాగైనా సమైక్యంగా పోటీ చేసి ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలకుండా చేయాలని విపక్షాలు మొదటి నుండి దృఢ సంకల్పంతో ప్రణాళికలు రచిస్తూపోగా, అధికార పార్టీ నేతలు మాత్రం నిర్లక్ష్య భావనతో ప్రవర్తించారు. అన్ని రోగాలకూ ఒకటే మందులా ఎన్నికలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలే తమను గట్టెక్కిస్తాయనుకోవడం ఉత్త భ్రమఅని అధికారపక్ష నేతలు తెలుసుకోవాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

# పెరుగుతున్న ఫీజులను నియంత్రించలేమా?

రామటెంకి శ్రీను

ఉస్మానియా యూనివర్సిటీలో కొన్నాళ్లుగా ఎన్నడూ లేనివిధంగా ఫీజులు మోత మోగిపోతుంది. ఉస్మానియా యూనివర్సిటీ అంటే ఎన్నో ఉద్యమాలకు ఊపిరిపోసి, ఎందరినో ఉన్నతమైన శిఖరాలకు అందించిన గడ్డ. ఇక్కడి నుంచే తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరిపోసుకున్నది. భవిష్యత్తులో ఉస్మానియా యూనివర్సిటీ ప్రభుత్వ యూనివర్సిటీగా ఉంటుందా? ఒకవేళ ఉంటే పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుతారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కాలేజ్, సైన్స్‌కాలేజ్, టెక్నాలజీ కాలేజ్, కామర్స్ కాలేజ్, బిఇడి కాలేజ్, లా కాలేజ్, ఇంజినీరింగ్ కాలేజ్ తదితర కోర్సులున్నాయి. ఈ దశలో ఎన్నడూలేని విధంగా ఒకేసారి ఫీజులు అమాంతంగా పెరిగిపోయాయి. ఒక పేద, మధ్యతరగతి విద్యార్థి ఈఫీజులు ఎలా కట్టగలుగుతాడు అనేది సమస్య. రెగ్యులర్ ఫీజులు ఆర్ట్స్ కాలేజ్ ఫీజు 2800 నుంచి 14వేల పెరిగింది. సైన్స్ కాలేజ్ ఫీజు 3800 నుంచి 20,490 పెరిగింది. లా కాలేజీలో ఐదువేలున్న ఫీజు 16వేలకు పెరిగింది. రెగ్యులర్ కోర్స్ ఫీజు ఈ విధంగా ఉంది. అంటే సెల్ఫ్‌ఫైనాన్స్ కోసం 35 వేల నుంచి 60వేల మధ్యలో ఉన్నాయి. ఇంజినీరింగ్ కాలేజీ, టెక్నాలజీ కాలేజీ, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు ప్రైవేట్, కార్పొరేట్ స్థాయిలో ఫీజులున్నాయి. ఈ విధంగా ఉంటే చదువు ఎలా కొనసాగుతుంది. ఇప్పుడిప్పుడే యూనివర్సిటీకి పేద, మధ్యతరగతి విద్యార్థులు వస్తున్న క్రమంలో ఒకేసారి ఫీజుల మోతమోగిపోవడంతో ఉన్నత విద్యకు విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ఉంది. ఉస్మానియా యూనివర్సిటీలోకి రాష్ట్రంలో నలుమూలల నుంచి పక్క రాష్ట్రాల నుంచి దేశాలనుంచి వచ్చి చదువుకుంటారు. చదివే వాళ్లలో పేద, మధ్యతరగతి నుంచి వచ్చిన వారే ఎక్కువ మంది ఉంటారు. ఈ క్రమంలో ఫీజులు పెంచడంపై కొద్దిమంది విద్యార్థి నాయకుల నిరసనలు చేసినా, పరిపాలన అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకుండాపోయింది. యూనివర్సిటీ సమస్యలపైన ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కి ఇచ్చిన ఒకటే మూసీనదికి సమర్పించిన ఒకటే అని భావన కూడా ఉంది. ఒకేసారి ఫీజులు పెంచడంపై యూనివర్సిటీలో విద్యార్థులకు ఫీజులు పెంచడం పెద్ద సమస్య అయితే యూనివర్సిటీ హాస్టల్ అనేది మరో పెద్ద సమస్యగా మారింది. కనీసం విద్యార్థులకు సరిపడ గదులు లేక, టాయిలెట్స్ లేక, ఒకే గదిలో ఎక్కువ మంది పిల్లలు ఉంటూ చదువు సాగిస్తున్న పరిస్థితి ఉంది. పోనీ యూనివర్సిటీలో పాఠాలు చెప్పడానికి సరిపడా ప్రొఫెసర్లు ఉన్నారా అంటే అదీ లేదు. అనునిత్యం హాస్టల్ ఓపెన్ చేయడం కోసం



ధర్నాలు, బువ్వ కోసం ధర్నాలు, కరెంటు కోసం ధర్నాలు, నీళ్ల కోసం ధర్నాలు, చదువు చెప్పే ప్రొఫెసర్ల కోసం ధర్నాలు ఇలా అనేక రకాల సమస్యలున్నాయి. వీటన్నింటి మీద విద్యార్థులు ధర్నాలు, రాస్తారోకోలు చేసి అధికారులకు చెప్పిన మాటలు, చెప్పే మాటలు వింటే ఆశ్చర్యం వేస్తుంది.యూనివర్సిటీకి సరిపడా నిధులు లేవు.ప్రభుత్వం ఇచ్చే నిధులు జీతాలకే సరిపోవడం లేదు అని విద్యార్థులపై ఫీజుల భారం మోపుతున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్ సరిపడా ఇవ్వడం లేదని యూనివర్సిటీ సమస్యల మీద, స్కాలర్‌షిప్ సమస్యల మీద, వినతిపత్రాలు, సమస్య చెప్పుకోవడం కోసం అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌కి వెళ్దామంటే బిల్డింగ్ చుట్టూ ఫెన్సింగ్ తీగ వేసుకొని, కనీసం గోడు వినిపిద్దామని వెళ్తే తెలంగాణ ఉద్యమంలో కూడా లేనటువంటి భద్రతను అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో ఉంటున్నారు. కనీసం సమస్య చెప్పుకోవడానికి కూడా ఇబ్బందికరంగా ఉంది. ఇక్కడ బయటికి వచ్చి యూనివర్సిటీలో ఉన్నటువంటి కోర్స్ ఫీజు తగ్గించాలని, హాస్టల్ ఫీజులు తగ్గించాలని, మెస్ ఫీజు తగ్గించాలని పాతబకాయిలు విడుదల చేయాలని, విద్యార్థి సరిపడా ప్రొఫెసర్ల నియమించాలని, హక్కుల కోసం పోరాడుతుంటే పోలీసులతో అరెస్టు చేయించి స్టేషన్ పంపిస్తున్నారు. అరెస్టు చేయడమే కాకుండా కేసులు పెట్టి వాళ్ల గురించి కుటుంబ సభ్యులకు నోటీసులు వెళ్లడం బాధాకరమైన విషయం. హక్కుల కోసం పోరాటం చేద్దామన్నా చేయలేని పరిస్థితి. అటు ప్రభుత్వంతో కొట్లాడాలన్నా యూనివర్సిటీలో పోలీసులతో అరెస్టులు. ఇక్కడ అధికారులు మాత్రం వారికి పట్టనట్టుగా అమాంతంగా ఫీజులు పెంచుకుంటూ విద్యార్థులపై భారం మోపుతున్నారు. దేశంలో, రాష్ట్రంలో నిత్యవసర సరుకుల ధరలు, బస్ ఛార్జీలు, పేదవాడికి అందని విధంగా ఒకేసారి ఆకాశమంత పెరిగిపోతూ బతకడానికి కష్టంగా ఉన్న ఈరోజులలో ప్రభుత్వ యూనివర్సిటీలలో ఫీజులు ఎన్నడూ లేని విధంగా పెంచుకుంటూపోతూ విద్యార్థులపై ఫీజులు మోపడం సరైనది కాదు. ఈ మధ్యకాలంలో ఆర్ట్స్‌కాలేజీ పిహెచ్‌డి ఫీజులను విపరీతంగా పెంచారు. వెయ్యి రూపాయలున్న ఫీజును ఒక లక్ష రూపాయలు చేశారు. దీనికి నిరసనగా పరిశోధక విద్యార్థులు గత నెలరోజుల నుండి ఉద్యమం చేస్తున్నారు. కానీ ఉస్మానియా యూనివర్సిటీ వాళ్ల ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. అల్రెడీ ప్రైవేట్ ఉన్నత విద్య అందుకోలేనంత దూరం ఉంది. ఇప్పుడు ప్రభుత్వ విద్యకూడా పేద, మధ్యతరగతి వర్గాలకు కూడా దూరం అయ్యే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వ యూనివర్సిటీలను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపైన, ప్రొఫెసర్లపైన, మేధావులపైన, కవులపైన, కళాకారులపైన ఉంది. ఇన్ని ఇబ్బందులు అడ్డంకుల మధ్యలో యూనివర్సిటీలు ఉన్నాయి అంటే భవిష్యత్తులో కనుమరుగయ్యేపరిస్థితి ఉందని అర్థమవుతుంది. ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలు, శాస్త్రవేత్తలు,డాక్టర్లు, కలెక్టర్లు,కళాకారులు, మేధావులు ఎంతో గొప్ప విద్యావేత్తలను తయారుచేసిన ఈ నేల ఎన్నో ఉద్యమాలకు ఊపిరిపోసిన ఈగడ్డ రానున్న కాలంలో భవిష్యత్తు తరాలకు నన్ను అందించండి అని మౌనంగా నిలబడింది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పంజాబ్‌లో ఆగని గ్యాస్ లీకులు
## విషవాయువులు పీల్చి టీచర్లు, విద్యార్థుల ఉక్కిరిబిక్కిరి

**ఛండీగఢ్, మే 11:** పంజాబ్‌లో గ్యాస్ లీక్ ఘటనలు ఆగడం లేదు. ఇప్పటికే గత వారం లూథియానాలో గ్యాస్ లీక్ ఘటనలో 11 మంది మృత్యువాత పడగా, గురువారం దాదాపు అలాంటిదే మరో ఘటన చోటు చేసుకుంది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న నంగల్ నగరంలో ఈ గ్యాస్ లీక్ ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న ఓ ఫ్యాక్టరీ నుంచి గ్యాస్ లీక్ కావడంతో పక్కనే ఉన్న స్కూల్లో విద్యార్థులు, టీచర్లు ఆసుపత్రి పాలయ్యారు. లూథియానా గ్యాస్ లీక్ ఘటన తర్వాత నంగల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాల సమీపంలోని పరిశ్రమ నుంచి గ్యాస్ లీక్ కావడంతో చాలా మంది పిల్లలు, ఉపాధ్యాయులు ఉక్కిరిబిక్కిరయ్యారు. స్థానికంగా అందుతున్న సమాచారం ప్రకారం ఒక ప్రైవేట్ పాఠశాల సమీపంలోని పరిశ్రమ నుంచి గ్యాస్ లీక్ అయిందని గుర్తించారు. ఆ తర్వాత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడ్డారు. దీంతో హుటాహుటిన పిల్లలు, ఉపాధ్యాయులను నంగల్‌లోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందిన వెంటనే డిప్యూటీ కమిషనర్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ సరిహద్దుల్లోని నంగల్ నగరలోని ఓ ఫ్యాక్టరీ నుంచి గురువారం గ్యాస్ లీకైనట్లు గుర్తించారు. ఈ ఘటనతో చిన్న పిల్లలు, కొందరికి గొంతునొప్పి, తలనొప్పి వచ్చిందని నిర్ధారించారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమీపంలోని పాఠశాలకు చెందిన 7 మంది పిల్లలు కూడా గ్యాస్ పీల్చి అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది.

దీంతో వెంటనే స్థానిక అధికార యంత్రాంగం మొత్తం ప్రాంతాన్ని సీల్ చేసింది. ముందు జాగ్రత్త చర్యగా పాఠశాల విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. నంగల్ గ్యాస్ లీక్ ఘటన నేపథ్యంలో పోలీసులు, ఉన్నతాధికారులు అక్కడికి చేరుకుంటున్నారు. ఇతర విభాగాలు, ఆరోగ్య శాఖ నుంచి బృందాలను కూడా పిలిపించారు. గ్యాస్ లీక్ అయిన ప్రదేశంలో నిత్యం 300 నుంచి 400 మంది ఉంటారని గుర్తించారు.



# అన్ని జిల్లాల్లో డ్రోన్ నిఘా
## తొలిసారి కేరళలో అమలులోకి

**తిరువనంతపురం, మే 11:** దేశంలోనే తొలిసారిగా కేరళలోని అన్ని పోలీస్ జిల్లాల్లో డ్రోన్ నిఘా వ్యవస్థను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 20 పోలీస్ జిల్లాలకు ఒక్కో డ్రోన్‌ను అందించారు. ప్రత్యేకంగా శిక్షణ పొందిన పైలట్లకు లైసెన్స్‌లను పంపిణీ చేశారు. దేశీయంగా అభివృద్ధి చేసిన యాంటీ డ్రోన్ సాఫ్ట్‌వేర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ..పోలీస్ బలగాల ఆధునీకరణలో కేరళ ముందంజలో ఉందన్నారు. నేటి సమాజంలో డ్రోన్ల వినియోగం పెరిగినందున యాంటీ డ్రోన్ వ్యవస్థను అభివృద్ధి చేయడం కీలకమన్నారు. శిక్షణ పొందిన డ్రోన్ పైలట్లు తాము నేర్చుకున్నది తమ సహోద్యోగులకు నేర్పించాలని సూచించారు. డ్రోన్ ఆపరేషన్‌పై ప్రత్యేక శిక్షణ కోసం 25మంది పోలీస్ సిబ్బందిని మద్రాస్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి పంపారు. మరో 20మందికి కేరళలోని డ్రోన్ ల్యాబ్‌లో ప్రాథమిక శిక్షణ ఇచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం విపత్తు నిర్వహణ సమయంలో ఈ డ్రోన్లను వినియోగిస్తామని సైబర్‌డోమ్ నోడల్ అధికారి ఐజి ప్రకాశ్ తెలిపారు. "క్లిష్ట పరిస్థితుల్లోనే పోలీసులు డ్రోన్లను ఉపయోగిస్తారు. అందువల్ల మా సిబ్బందికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలి. కొన్నిసార్లు సాధారణ డ్రోన్లు అందుబాటులో లేని ప్రాంతాల్లోనూ వీటిని వినియోగిస్తాం. రాష్ట్రస్థాయిలో డ్రోన్ ఫోరెన్సిక్ ల్యాబ్, యాంటీ డ్రోన్ వ్యవస్థను అభివృద్ధి చేసిన మొదటి రాష్ట్రం కేరళ. డ్రోన్ ఫోరెన్సిక్ ల్యాబ్ హానికరమైన డ్రోన్లను గుర్తించగలదు. వివరణాత్మక విశ్లేషణ కోసం వాటి నుంచి పూర్తి డేటాను తిరిగి పొందగలదు. అదేవిధంగా యాంటీడ్రోన్ వ్యవస్థ 5 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఇతర డ్రోన్లను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకోగలదు. ప్రత్యర్థి డ్రోన్లను ఇది నాశనం చేయగలద్ను అని ప్రకాశ్ వివరించారు.



# పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ సన్నిహితుడు అరెస్టు

**ఇస్లామాబాద్, మే 11:** పాకిస్థాన్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్ అరెస్టుతో ఆ దేశం భగ్గుమంటోంది. ఈ పరిస్థితుల్లో పిటిఐ పార్టీ నేతల అరెస్టులు ఆగడం లేదు. తాజాగా ఆ పార్టీ ఉపాధ్యక్షుడు, విదేశాంగశాఖ మాజీ మంత్రి షా మహ్మద్ ఖురేషీని అరెస్టు చేశారు. ఆయన ఇమ్రాన్ ఖాన్‌కు అత్యంత సన్నిహితుడు. ఆయన్ను అదుపులోకి తీసుకున్న దృశ్యాలను పార్టీ ట్విట్టర్‌లో షేర్ చేసింది. సాధారణ దుస్తుల్లో వచ్చిన కొందరు ఖురేషీని తీసుకెళ్తున్నట్లు అందులో కనిపిస్తోంది. ఇస్లామాబాద్ పోలీసులు తమ నేతను అరెస్టు చేసి రహస్య ప్రాంతానికి తరలించారని పార్టీ వర్గాలు తెలిపాయి. అంతకుముందు ఇమ్రాన్ హయాంలో మంత్రిగా పనిచేసిన ఫవాద్ చౌధురీ కూడా అరెస్టయ్యారు. ఈ అరెస్టుల నేపథ్యంలో తీవ్ర ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ ఘర్షణలు పాక్ చరిత్రలో చీకటి అధ్యాయం అంటూ ఆర్మీ ఖండించింది. నిరసనకారులు ఆర్మీకి చెందిన ఆస్తులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారని, వీటిని తాము ఏమాత్రం సహించబోమని హెచ్చరించింది. ఈ ఉద్రిక్తతల వల్ల ఎనిమిది మంది మరణించగా, 1900 మందిని అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా, పాకిస్థాన్‌లో నెలకొన్న రాజకీయ అనిశ్చితిపై బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ స్పందించారు. ఇమ్రాన్ ఖాన్ అరెస్టు, ఆ దేశ అంతర్గత వ్యవహారమని వ్యాఖ్యానించారు. అయితే అక్కడి పరిస్థితులను గమనిస్తున్నామని చెప్పారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2102, మృతులు 8
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,74,909

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2102 కేసులు నమోదయ్యాయి. మృతి 8 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,74,909కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,21,781మంది కోలుకోగా 21,406మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,722చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా, 80,17,530మంది వరకు కోలుకున్నారు.1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,01,690కి చేరింది.అందులో 68,23,846మంది కోలుకున్నారు.71,883మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,87,408కి చేరింది.అందులో 40,46,544మంది కోలుకున్నారు. 40,353మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,10,014కి చేరింది. అందులో 35,71,070మంది కోలుకున్నారు. 38,075మంది మరణించారు.

# తమిళనాడులో మంత్రుల శాఖలు పునర్వ్యవస్థీకరణ
## టిఆర్‌బి రాజాకు పరిశ్రమలు, డా.పిటిఆర్‌కు ఐటిశాఖ




**చెన్నై, మే 11:** తమిళనాడులో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేబినెట్‌నుపునర్వ్యవస్థీకరించారు. పళనివేల్ త్యాగరాజన్‌ను ఆర్థిక శాఖనుంచి ఇన్‌ఫర్మేషన్‌టెక్నాలజీ శాఖకు బదలీచేసారు. ఇపుడు తంగం తెన్నారసును కొత్త ఆర్థికశాఖ మంత్రిగా నియమించారు. టిఆర్‌బి రాజా మంత్రిగా ప్రమాణంచేసిన వెంటనే ఆయనకు కీలకమైన పరిశ్రమల శాఖను అప్పగించారు. టిమనో తంగరాజ్ పాలు పాడిపరిశ్రమ అభివృద్ధిశాఖను నిర్వహిస్తారు. ఎస్ఎం నాసర్‌ను ఇపుడు కేబినెట్‌నుంచి ఉపసంహరించారు. ఎంపి సామినాథన్ సమాచార మంత్రిని తమిళభాష అభివృద్ధి శాఖను కూడా అదనంగా కేటాయించారు. పళనివేల్ త్యాగరాజన్ ఇపుడు ఐటిశాఖతోపాటు డిజిటల్‌సేవలు కూడా నిర్వహిస్తారు. తొలిసారిగా అత్యంత కీలకమైన ఆర్థికశాఖను ఇవ్వడంతోపాటు మరో ప్రాధాన్యతకలిగిన శాఖ ఐటిశాఖకు తనను మార్చి మంత్రిపదవిని అప్పగించినందుకు పిటిఆర్ ముఖ్యమంత్రి స్టాలిన్‌కు ధన్యవాదాలుతెలిపారు. ఇపుడు కొత్తగా ఆర్థికశాఖ, మానవవనరుల నిర్వహణ శాఖలమంత్రిగా వచ్చిన తంగం తెన్నారసు ప్రణాళిక, పింఛన్లు, పెన్షనరీ సదుపాయాలు, గణాంక, పురావస్తుశాఖలు కూడా ఆయనపరిధిలోనికి వస్తున్నాయి. ముఖ్యమంత్రి కుమారుడు ఉదయనిధి స్టాలిన్, అల్లుడు శబరీసన్‌లు భారీ ఎత్తున సంపద కూడబెటుకున్నారని పిటిఆర్‌చేసినట్లుగా ఆడియో క్లిప్‌లు విడుదలయి సంచలనం కలిగించాయి. దీనితో పిటిఆర్ మంత్రిపదవికి ఉద్వాసన జరుగుతుందని అందరూ అంచనావేసారు. అయితే ఈ ఆడియోక్లిప్‌లు తనవి కాదని కుట్రపూరితంగా తనను ఇరికించే యత్నంచేస్తున్నారని అన్నారు. ఇలాంటి చీప్ పబ్లిసిటీ రాజకీయాలకు తలొగ్గకూడదని అన్నారు. ఆ తర్వాత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కె అన్నామలై రెండో ఆడియోక్లిప్‌ను విడుదలచేసారు. టిఆర్‌బి రాజా మన్నార్‌గుడి స్థానంనుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయి ఇపుడు స్టాలిన్ మంత్రివర్గంలోకి చేరారు. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మంత్రిగా ప్రమాణం చేసారు. డిఎంకె కోశాధికారి అయిన టిఆర్‌బాలు కుమారుడే టిఆర్‌బి రాజా 2011నుంచి రాజా మూడుసార్లు ఎమ్మెల్యేగా నిలిచారు. ఇపుడు ఆయనకు పరిశ్రమల శాఖను అప్పగించారు.

# పాక్ ఉగ్రవాది అబ్దుల్‌రవూఫ్‌ను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చకుండా అడ్డుకుంటున్న చైనా




**న్యూయార్క్, మే 11:** పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే జైషే మహ్మద్ ఉగ్రసంస్థకు చెందిన కరుడుగట్టిన ఉగ్రవాది అబ్దుల్‌రవూఫ్ అజర్‌ను బ్లాక్ లిస్ట్‌లో చేర్చాలంటూ భారత్ ప్రతిపాదించిన తీర్మానాన్ని చైనా అడ్డుకుంది. ఐక్యరాజ్యసమితి భద్రతామండలి "1267 ఐఎస్ఐఎల్, అల్‌ఖైదా ఆంక్షల జాబితా" కింద భారత్ చేసిన తీర్మానానికి చైనా అడ్డుపుల్ల వేసింది. గతంలో కూడా పాక్ ఉగ్రవాదులపై ఐరాస ఆంక్షలు విధించకుండా అడ్డుకున్న చరిత్ర చైనాకు ఉంది. రవూఫ్ గతంలో భారత్‌లో జరిగిన పలు ఉగ్రదాడులకు సూత్రధారిగా ఉన్నాడు. 1999లో జరిగిన ఐసి 814 విమాన హైజాక్‌లో కూడా ఇతని హస్తం ఉంది. దాంతోపాటు 2001లో పార్లమెంట్‌పై జరిగిన దాడి, 2016లో పఠాన్‌కోట్‌లో జరిగిన దాడివంటి ఉగ్ర ఘటనల్లో రవూఫ్ పాత్ర ఉంది. అతడిపై 2010 డిసెంబర్ నుంచే అమెరికా ఆంక్షలు విధించింది. గతేడాది ఆగస్టులో కూడా రవూఫ్‌ను ఉగ్రవాదిగా ప్రకటించాలని భారత్, అమెరికా చేసిన ప్రతిపాదనను చైనా నిలిపివేసింది. అంతేకాదు, పాక్‌కు చెందిన హాఫీజ్‌సయీద్, షాహిద్ మహ్మద్, సాజిద్‌మిర్‌లపై ఐరాస ఆంక్షలు విధించకుండా కాపాడింది. 2022 జూన్‌లో పాక్‌కు చెందిన లష్కరే ఉగ్రసంస్థకు చెందిన అబ్దుల్‌రహ్మాన్ మక్కీపై ఆంక్షల ప్రతిపాదనను కూడా చైనా అడ్డుకుంది. అయితే, భారత్, అమెరికా తీవ్రంగా ప్రయత్నించడంతో ఐరాస ఈ యేడాది జనవరిలో మక్కీని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. ఇరు దేశాల ఒత్తిడికి చైనా తలొగ్గింది.

# ప్రసూతి మరణాలు ఎక్కువ ఉన్న పది దేశాల్లో భారత్
## ప్రపంచ ఆరోగ్యసంస్థ, యూనిసెఫ్‌ల సంయుక్త నివేదిక

**న్యూఢిల్లీ, మే 11:** ప్రపంచవ్యాప్తంగా 60శాతంవరకూ ప్రసూతి మరణాలు ఎక్కువజరుగుతున్న పదిదేశాల్లో భారత్ కూడా ఒకటిగా నమోదయింది. నవజాత శిశుమరణాలు, జన్మించిన వెంటనే చనిపోతున్న శిశువుల గణాంకాలు కొంతమేర ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచంలో మొత్తం జననాల్లో 51శాతం భారత్ వేనని వెల్లడించింది. నైజీరియా, పాకిస్థాన్, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఇథియోపియా, బంగ్లాదేశ్, చైనా, ఇండోనేసియా, ఆఫ్ఘనిస్తాన్, టాంజానియాలు భారత్ తర్వాత స్థానాల్లో నిలిచినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ, యునిసెఫ్, యుఎన్ఎఫ్ పిఎలు రూపొందించిన సంయుక్త నివేదికలో వెల్లడించాయి. ఆఫ్రికా దేశాలు, దక్షిణ ఆసియా ప్రాంతాల్లో అత్యధిక సంఖ్యలో మరణాలున్నట్లు ఈ నివేదిక "ప్రస్తావించింది. 2021 సంవత్సరంలో ప్రసూతి మరణాలు 0.29 మిలియన్లు, ప్రసవాలు 1.9 మిలియన్లు, నవజాత శిశువుల మరణాలు 2.3 మిలియన్లుకలిపితే మొత్తం 4.5 మిలియన్ల మరణాలు సంభవించినట్లు నివేదికలో ప్రస్తావించారు. భారత్‌దేశంలో 2020లో 7.88 లక్షలు ప్రసూతి మరణాలు, ప్రసవించిన వెంటనే మరణాలు, నవజాత శిశు మరణాలు చవిచూసినట్లు ఈ సంస్థలు వెల్లడించాయి. ప్రపంచంలోని జననాల్లో భారత్‌దేశం మొత్తంగా 17శాతం వాటాతో ఉంది. గర్భంలోను లేదంటే ప్రసవించిన వెంటనే, లేదా ఆ తర్వాత తొలివారాల్లో ప్రతి ఏటా 4.5 మిలియన్లకుపైగా మహిళలు, లేదా పిల్లలు కూడా మరణిస్తున్నట్లు సంస్థలు వెల్లడించాయి. ప్రతి ఏడు సెకన్లకు ఒక మరణం సంభవిస్తోందని, సరైన సంరక్షణ అందుబాటులో ఉన్నట్లయితే వీటిని తగినంతగా కట్టడిచేయవచ్చని వెల్లడించాయి.

కొవిడ్ మహమ్మారి కాలం లోనే గర్భిణీలకు వైద్యపరంగా తగిన వసతులు కల్పించేందుకు అడ్డంకులు సృష్టించినట్లు మహమ్మారి కారణంగానే మరిన్ని మరణాలు సంభవించాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆరోగ్య విభాగం డైరెక్టర్ డా.అన్షుబెనర్జీ వివరించారు.

# మిలన్‌లో పేలిపోయిన కార్లు - భారీ అగ్నిప్రమాదంలో ఒకరు మృతి



**మిలన్,మే 11:** ఉత్తర ఇటలీలోని మిలన్ నగరంలో అత్యంత రద్దీ కూడలిలో అనేకవాహనాలు ఒక్కసారిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ పేలుళ్లలో ఒకరుచనిపోయారని అగ్నిమాపక సిబ్బంది వెల్లడించారు. ముందుగా ఒక వ్యాన్‌లో ఆక్సిజెన్ గ్యాస్ సిలిండర్లను రవాణాకు సిద్ధంచేయడం ఆ వాన్ పేలిపోయిందని, దీనితో పరిసరాల్లో పార్కుచేసి ఉన్న వాహనాలు అన్నీ కూడా దగ్ధం అయినట్లు వెల్లడి అయింది. సమీపంలోనే ఉన్న ఒక ప్రాథమిక పాఠశాల, ఒక నివాసిత భవనాన్ని ముందు జాగ్రత్తచర్యలుగా ఖాళీచేయించారు. పెద్దఎత్తున కార్లు అన్నీ దగ్ధం కావడంతో పరిసర భవనాల్లో ఉన్నవారినిసైతం ఆందోళనకు గురిచేసింది.

# భర్తకు రూ.50వేలు భరణం చెల్లించాలని భార్యకు ఆదేశం
### అత్యంత అరుదైన తీర్పు వెలువరించిన పుణె మేజిస్ట్రేట్

**పూణె, మే 11:** వైవాహిక బంధం దెబ్బతిన్నపుడు సాధారణంగా భార్య పోషణకు భరణంచెల్లించాలని భర్తకు న్యాయస్థానాలు తీర్పులు వెలువరిస్తాయి. ఓజంట విడాకుల కేసులో పూణె కోర్టు అత్యంత అరుదైన తీర్పును చెప్పింది. విడాకుల సమయంలో భార్యకు భర్త భరణం ఇవ్వడం అటుంచితే ఈ కేసులో భార్య భర్తకు శాశ్వత భరణం కింద 50 వేల రూపాయలు చెల్లించాలని తీర్పుచెప్పింది. కేసు వివరాల్లోకి వెళితే పూణెకుచెందిన ఓ జంటమధ్య విభేదాలు రావడంతో విడాకులకోసం సిటీ సివిల్‌కోర్టులో దరఖాస్తుచేసారు. భర్త బిటెక్ చదువుకోగా భార్య 33 ఎంటెక్‌చేసింది. భార్య తనకంటే ఉన్నత విద్యావంతురాలని ఆమెనుంచి తనకు భరణం ఇప్పించాలని భర్తకోర్టును అభ్యర్థించారు. ఇందుకు ప్రతిగా తనకు భర్త భరణం చెల్లించాలని వాదించింది. తాను ఎంటెక్‌చేసిన విషయం దాచిపెట్టిన భార్య తన భర్తనుంచి భరణం కోరుతూ తప్పుడు పత్రాలు మర్పించి కోర్టును తప్పుదోవ పట్టించేప్రయత్నంచేసిందని భర్త వాదనలు వినిపించారు. ఈ విడాకులకేసు విచారించిన పూణె సివిల్‌జడ్జి ఎ స్వీ పుల్బాంధే ఆమహిళ తప్పుడు పత్రాలు అందించినట్లు గుర్తించారు. కోర్టును తప్పుదోవ పట్టించేప్రయత్నంచేసినట్లు గ్రహించిన ఆయన భరణం కింద భర్తకు రూ.50వేలు చెల్లించాలని ఆదేశాలు జారీచేసారు. కోర్టును తప్పుదోవ పట్టించేప్రయత్నాలు, తప్పుడు పత్రాలను అందచేస్తే వచ్చే పరిణామాలను కూడా ఈ కోర్టు తన తీర్పుద్వారా హైలైట్‌చేసింది.

# ఇమ్రాన్‌ఖాన్ అరెస్ట్‌పై పాక్ సుప్రీంకోర్టు ఆగ్రహం
## గంటలోగా కోర్టులో హాజరుపరచాలని ఆదేశం



**ఇస్లామాబాద్, మే 11:** మాజీప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్ట్ చేసిన తీరుపై పాకిస్థాన్ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రిజిస్ట్రార్ అనుమతి లేకుండా హైకోర్టు ప్రాంగణంలోకి ప్రవేశించి ఆయణ్ని అరెస్ట్ చేయడంపై మండిపడింది. అది పూర్తిగా కోర్టు ధిక్కరణే అని అభివర్ణించింది. ఇమ్రాన్‌ను గంటలోగా తమ ముందు ప్రవేశపెట్టాలని జాతీయ జవాబుదారీ బ్యూరో(ఎన్ఎబి)ని ఆదేశించింది. అల్‌ఖదీర్ ట్రస్టుకు అక్రమంగా భూములను కేటాయించి 5000 కోట్ల రూపాయలను దోచుకున్నారని ఆరోపిస్తూ దాఖలైన కేసులో ఇమ్రాన్‌ఖాన్‌ను పారామిలిటరీ రేంజర్లు మంగళవారం అరెస్ట్ చేశారు. ఓ కేసు విచారణ కోసం ఇస్లామాబాద్ హైకోర్టుకు వచ్చిన ఖాన్‌ను పాక్ రేంజర్లు చుట్టుముట్టి బలవంతంగా లాక్కెళ్లిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తన అరెస్ట్‌ను సవాల్ చేస్తూ ఇమ్రాన్‌ఖాన్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా..దానిపై పాక్ చీఫ్‌జస్టిస్ ఉమర్‌అతా బందియాల్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం గురువారం విచారించింది. "90మంది కోర్టు ప్రాంగణంలోకి అక్రమంగా ప్రవేశిస్తే అప్పుడు న్యాయస్థానం మర్యాద ఏముంటుంది..? కోర్టు లోపలే ఓ వ్యక్తిని ఎలా అరెస్ట్ చేస్తారు..? అరెస్ట్‌కు ముందు వారు కోర్టు రిజిస్ట్రార్ నుంచి అనుమతి తీసుకోవాలి. అలా చేయలేదు. ఇది పూర్తిగా కోర్టు ధిక్కరణే. అరెస్ట్ క్రమంలో కోర్టు సిబ్బంది కూడా వేధింపులను ఎదుర్కొన్నార్షు అని సుప్రీంకోర్టు ఆగ్రహించింది. ఇమ్రాన్‌ను గంటలోగా కోర్టు ముందు హాజరుపరచాలని ఎన్ఎబిని ఆదేశించింది. అల్‌ఖదీర్ ట్రస్టు కేసులో ఇమ్రాన్‌ను బుధవారం అవినీతి నిరోధక కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో విచారణ జరిపిన న్యాయస్థానం ఆయనకు 8 రోజుల ఎన్ఎబి కస్టడీకి అనుమతించింది. ప్రస్తుతం ఇమ్రాన్ ఎన్ఎబి రిమాండ్‌లో ఉన్నారు.

# మెట్రోకోచ్‌లో యువతీ యువకుల అశ్లీల చేష్టలు

**న్యూఢిల్లీ, మే 11:** ఢిల్లీ మెట్రో రైళ్లలో తరచూ అశ్లీల చేష్టలతో యువతీ యువకులు దర్శనమిస్తుండటం ఇటీవలికాలంలో మరీ పెరిగిపోయింది. మెట్రోరైలులో కింద కూర్చుని ఒక యువకుడి ఒడిలో యువతి పడుకుని ఇద్దరూ ముద్దులమైకంలో తేలిపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇతర ప్రయాణీకులు కూడా ఉన్నారని చూడకుండా వీరిద్దరూ ముద్దులమైకంలో తేలిపోతుండటం అక్కడ ఎవ్వరూ కూడా పట్టించుకోకపోవడం విచారకరం. పైగా అదే కోచ్‌లో ఏ ఒక్కరూ కూడా వీరిని మందలించినట్లు లేదు. దీనితో వీరిద్దరూ మరింతగా రెచ్చిపోతూ కనిపించారు. ఈ సంఘటనపై ఢిల్లీ మెట్రోరైల్‌కార్పొరేషన్ ఒక ప్రకటన విడుదలచేసింది. లాంటి సంఘటనలు సభ్యసమాజానికి మంచిది కాదని, ఈ సంఘటనలను సమీపంలోని సిఐఎస్ఎఫ్, మెట్రో సిబ్బందికి వెంటనే సమాచారం అందించాలని, వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. కొందరు నెటిజన్లు ఈ విడియోలపై వారిద్దరిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తే మరికొందరు ఆ విడియో చిత్రీకరణను తప్పుపడుతూ పోస్టులుపెట్టారు. గడచిన కొన్ని నెలల్లో ఢిల్లీ మెట్రోకోచ్‌ల్లో అనేక విడియోలు వైరల్ అయ్యాయి. ప్రయాణీకులు బాధ్యతతో వ్యవహరించాలని, సమాజ పరిస్థితులను కూడా అవగాహనచేసుకుని సాంప్రదాయాలను పాటించాలని సమాజం హర్షించేవిధంగా నడుచుకోవాలనిసూచించింది. ఇలాంటి చర్యలు తోటి ప్రయాణీకులకు ఎంతో ఇబ్బందులు కలిగిస్తాయని వివరించారు. సంఘటనపై దర్యాప్తుజరిపిస్తామని, ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండాచూస్తామని తెలిపారు.

# అంబులెన్సులు సిద్ధంగా ఉంచుకోండి
## ఎగ్జిట్‌పోల్స్‌పై బిజెపినేత వ్యంగ్యాస్త్రాలు



**బెంగళూర్, మే 11:** బుధవారం ఎన్నికలు జరిగిన కర్నాటక అసెంబ్లీలో మెజార్టీ సీట్లు కాంగ్రెస్ గెలుచుకుంటుందన్న ఎగ్జిట్‌పోల్ ఫలితాలపై బిజెపి నేత అమిత్ మాలవీయ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ నెల 13న ఫలితాలు వెల్లడి కానున్నాయి. కాగా, ఆరోజు కాంగ్రెస్ నేతలు అంబు లెన్సులు సిద్ధంగా ఉంచుకోవాలని మాలవీయ సూచించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వచ్చిన తర్వాత కాంగ్రెస్ గెలుపుపై ఆశ పెట్టుకున్న వారి సంబరాలు చూస్తుంటే సరదాగా ఉంది. అవి ఎగ్జిట్ పోల్స్. నిజమైన ఫలితాలు కావు. కాంగ్రెస్ శ్రేణులకు నాదో సలహా... ఎందుకైనా మంచిది మీరు అంబులెన్సులు దగ్గర ఉంచుకోండి. ఫలితాలు తారుమారు కావడానికే ఎక్కువ అవకాశం ఉంది. అప్పుడవి ఉపయోగపడ్తాయ్షు అని మాలవీయ అన్నారు. ఇక ఈ ఎగ్జిట్‌పోల్ ఫలితాలను కర్నాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తోసిపుచ్చారు. "క్షేత్రస్థాయి నుంచి మాకు అందిన సమాచారం చాలా స్పష్టంగా ఉంది. 100 శాతం మాకు మెజార్టీ వస్తుంద్షు అని బొమ్మై ధీమా వ్యక్తం చేశారు. అయితే, జాతీయ మీడియాతోపాటు కర్నాటక మీడియా సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్ పోల్స్‌లో మాత్రం మెజార్టీ స్థానాలు కాంగ్రెస్‌కే వస్తాయని తేలింది. కొన్నింటిలో హంగ్‌కు అవకాశమున్నట్లు వెల్లడైంది.

# ప్రపంచదేశాల్లో 68.81కోట్లకుపెరిగిన వైరస్ రోగులు
## 68.73 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, మే 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. కరోనా వేరియంట్లు, ఉపవేరియంట్లు విజృంభిస్తుండటం, మరోపక్క ఇన్‌ఫ్లుయేంజా కేసులు పెరుగుతుండటంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. గురువారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.81 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.73 లక్షలమంది చనిపోయారు. మరో 39,079 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6321 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.38లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకు పైగా బాధజతులుంటే వారిలో 16.30 లక్షల మంది చనిపోయారు. మరో 6317 కోట్ల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. రికవరీలు 12.21కోట్లకు పైగా నమోదుకాగా మరో 25,56 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.70 కోట్లమందిక ఇకరోనాసోకి వారిలో 15.45 లక్షల మంది చనిపోయారు. మరో 15,678 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా ఉంటే మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు.

# ఎన్‌సిపి మహారాష్ట్ర అధ్యక్షుడు జయంత్‌పాటిల్‌కు ఇడి నోటీసు


**ముంబయి, మే 11:** ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కేసులో ఎన్‌సిపి మహారాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే జయంత్‌పాటిల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీస్ జారీ చేసింది. ఈ నెల 12న తమ ముందు హాజరు కావాలని ఇడి ఆదేశించింది. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సంస్థకు సంబంధించి అక్రమ లావాదేవీలు, మనీలాండరింగ్ ఆరోపణలతో 2019లో కేసు నమోదైంది. కోహినూర్ నిర్మాణ సంస్థకు రుణం మంజూరు విషయంలోనూ, అందులో పెట్టుబడుల విషయంలోనూ అక్రమాలు జరిగినట్లు ఇడి ఆరోపిస్తోంది. దాదర్(వెస్ట్) ప్రాంతంలో కోహినూర్ స్క్వేర్ టవర్ పేరుతో కోహినూర్ సిటిఎన్ఎల్ సంస్థ నిర్మాణ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా ఈ ఆరోపణలొచ్చాయి.

# బిజెపిలో చేరిన జెడియు మాజీ అధ్యక్షుడు ఆర్సీపి సింగ్




**న్యూఢిల్లీ, మే 11:** కేంద్ర మాజీ మంత్రి జెడియు మాజీ సీనియర్‌నాయకుడు రామచంద్ర ప్రసాద్‌సింగ్ జనతాదళ్‌కు రాజీనామాచేసి భారతీయ జనతాపార్టీలోచేరారు. గురువారం కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రధాన్, జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్‌లసమక్షంలో ఆయన బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన తర్వాత ఆర్సీపి సింగ్ మాట్లాడుతూ బీహార్‌సీఎం పల్టీమార్ అని అన్నారు. నితీష్‌కుమార్ బీహార్‌సిఎంగా చూడలేదని, నితీష్ ఒక పిఎం అని ఆయన పల్టీమార్(పిఎం)గానే ఉంటారని ఆయన అన్నారు. బీహార్‌ప్రజల సంక్షేమం కోసం ఆయనకు ప్రజలు పట్టం కట్టారని అవేమీ ఇపుడు నితీష్‌కు పట్టవని, ఒకరోజు ఒడిశాలో ఉంటే మరోరోజు జార్ఖండ్‌లోను, ఇపుడు మహారాష్ట్రలోను ఇలా పర్యటనలు చేస్తున్నారరని అన్నారు. ఇపుడు ఆయన ప్రతిపక్షాల ఐక్యతగురించి మాట్లాడుతున్నారని, ఇపుడు ఆయన నాయకుడు ఎవరని ఆయన ప్రశ్నించారు. ప్రధాన నాయకుడెవరూ లేకుండా విపక్ష ఐక్యతను ఎలా కోరుకుంటున్నారని ఆర్సీపి సింగ్ ప్రశ్నించారు. నితీష్‌కుమార్‌కు రాజకీయ నైతిక విలువలు లేవని, ఎంతమాత్రం ఆయన సిఎం పదవిలో కొనసాగేందుకు అర్హత లేదని అన్నారు. 2013నుంచి 2022 వరకూ ఆయన కుటుంబసభ్యుల పేరిట ఉన్న ఆస్తులు వివరాలను వెల్లడించాలని, అంతేకాకుండా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలపై ఆయన్ను వివరణ కోరిన తర్వాత పార్టీక్రమశిక్షణ వేటుకు గురయ్యారు. 1984 బ్యాచ్ ఐఎఎస్ అధికారి యుపికేడర్‌కు చెందిన ఆయన బీహార్‌సిఎం నితీష్‌కుమార్‌వద్ద ఏడేళ్లపాటు ప్రిన్సిపల్ కార్యదర్శిగా కూడా పనిచేసారు. ఆ తర్వాతనే జెడియుకు జాతీయ అధ్యక్షుడుగా నియమితులయ్యారు.

# విడాకులు తీసుకుంటున్న ఫిన్లాండ్ ప్రధాని సనా మారిన్!



**ఫిన్‌లాండ్, మే 11:** అతిచిన్న వయసులోనే దేశ అత్యున్నత పదవి చేపట్టి ఫిన్‌లాండ్‌లో డైనమిక్ ప్రధానిగా పేరు తెచ్చుకున్న సనా మారిన్ ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిపాలైన విషయం విదితమే. తాజాగా వైవాహిక బంధానికి ఆమె ముగింపు పలికారు. భర్త మార్కస్ రైకోనెన్ నుంచి ఆమె విడాకులు తీసుకోనున్నారు. ఈ విషయాన్ని సనా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడించింది."మేమిద్దరం విడాకులకు దరఖాస్తు చేసుకున్నాం. మేం చిన్నప్పటి నుంచి కలిసి ఉన్నాం. కలిసి పెరిగాం. 19 యేళ్లుగా కలిసే ఉన్నాం. ఇప్పటికీ మేం మంచి స్నేహితులమే. మా ప్రియమైన కుమార్తెకు తల్లిదండ్రులమే. ఒక కుటుంబంగా మా కుమార్తె కోసం సమయాన్ని వెచ్చిస్తాం" అని ప్రధాని సనా మారిన్ ఇన్‌స్టా స్టోరీస్‌లో రాసుకొచ్చారు.

వ్యాపారవేత్త, మాజీ ప్రొఫెషనల్ ఫుట్‌బాలర్ అయిన మార్కస్ రైకోనెన్‌తో సనా మారిన్ కొన్నాళ్ల పాటు సహజీవనం చేశారు. వీరి బంధానికి గుర్తుగా ఓ కుమార్తె జన్మించింది. సనా ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన యేడాది తర్వాత 2020లో వీరు పెళ్లి చేసుకున్నారు. అయితే మూడేళ్లకే వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతూ విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. 2019 డిసెంబరులో సనా మారిన్ ఫిన్‌లాండ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటికి ఆమె వయసు 34 యేళ్లు. ప్రపంచంలోనే అతి పిన్న వయసులో ప్రధాని పదవి చేపట్టిన వ్యక్తిగా ఆమె అరుదైన ఘటన సాధించారు. కొవిడ్ సమయంలో ఎన్నో నూతన విధానాలను అమల్లోకి తెచ్చి ఐరోపా సమాఖ్యతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారు.

అయితే ప్రజాధనం వ్యయం, పార్టీల్లో పాల్గొనడం వంటి వ్యవహారాలపై విమర్శలు రావడంతో ఆమె పాపులారిటీ తగ్గిపోయింది.

దీంతో మారిన్ రాజీనామా చేశారు. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు అపద్ధర్మ ప్రధానిగా కొనసాగుతున్నారు.

# రేషన్ డీలర్లు సమ్మె ఆలోచన విరమించుకోవాలి



గురువారం పౌర సరఫరాల మంత్రి గంగుల కమలాకర్ తన నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రధాన సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం కసరత్తు
## ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి గంగుల కమలాకర్

**హైదరాబాద్ మే 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్నార్థులు ఉండొద్దని, ఏ ఒక్కరు ఆకలితో అలమటించకూడదనే గొప్ప సంకల్పంతో సిఎం కెసిఆర్ సర్కార్ పేదలకు రేషన్ పంపిణీ చేస్తున్నారని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సంవత్సరానికి వేల కోట్లను వెచ్చిస్తూ నాణ్యమైన పోషకాల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ రేషన్‌దారులకు ఇబ్బందులకు రానివ్వవద్దని సూచించారు.

గురువారం మంత్రి గంగుల కమలాకర్ తన నివాసంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతినెల 90లక్షల కార్డుదారులకు 2.82కోట్ల మందికి 1.80 లక్షల మెట్రిక్ టన్నులను కేటాయిస్తుందన్నారు. దీని కోసం రూ.298కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. యేటా రూ.3580 కోట్ల రూపాయలు రేషన్‌కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. రాష్ట్రంలో 17,220కు పైగా రేషన్ షాపులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ డీలర్లందరికి నెలకు రూ.12కోట్ల రూపాయలను కమిషనర్ రూపంలో అందజేస్తున్నామన్నారు. ఇప్పటికే పలు దఫాలుగా రేషన్ డీలర్లతో చర్చించినట్లు, వారి ప్రధాన సమస్యల పరిష్కారంపై కసరత్తు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 22న రేషన్ డీలర్ల సంఘాలతో సమావేశం అవుతామన్నారు. సమ్మె ఆలోచన విరమించుకోవాలని డీలర్లకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉషారాణి, లక్ష్మీభవానిలు పాల్గొన్నారు.




ఐఎస్‌సదన్ పోలీస్‌స్టేషన్ భవనాన్ని ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ

# శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ మొదటి స్థానం

### హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ
### ఐఎస్ సదన్, సైదాబాద్ పోలీస్ స్టేషన్ల నూతన భవనాల ప్రారంభం

**సైదాబాద్, మే 11, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణా దేశంలోనే మొదటి స్థానంలో ఉందని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. నూతనంగా నిర్మించిన సైదాబాద్ పోలీస్ స్టేషన్ భవనాన్ని డిజిపి అంజని కుమార్, నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్, ఎమ్మెల్యే బలాల, ఎమ్మెల్సీ వాణిదేవిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణాలో అన్ని ఆధునిక సదుపాయాలతో అత్యుత్తమ పోలీస్ స్టేషన్ల నిర్మాణం జరుగుతుందన్నారు. సిసి కెమెరాల ఏర్పాటులో తెలంగాణా దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. ఓల్డ్ సిటీ కాదని గోల్డ్ సిటీ అని ఇక్కడ పనిచేసిన అధికారులు స్థానికులు చూపించే ఆప్యాయతను ఎప్పటికి మరచిపోలేరని అన్నారు. డిజిపి అంజని కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో నగర పోలీసుల పాత్ర అభినందనీయమన్నారు. నగర ం సేఫ్ సిటీగా ఉందన్నారు. నగర పోలీస్ కమీషనర్ సివి ఆనంద్ మాట్లాడుతూ నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ పటిష్టంగా ఉందని. మహిళలు ఏ సమయంలోనైనా నిర్భయంగా తిరగగలుతున్నారని అన్నారు. ఏదైనా నేరం జరిగితే 24 గంటల్లోనే నిందితులను పట్టుకుంటున్నామని అన్నారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల సంఖ్యను కూడా పెంచుతున్నామని అన్నారు. ప్రతి జోన్‌లో ఒక మహిళా పోలీస్ స్టేషన్ రానుందన్నారు.

ఎమ్మెల్యే బలాల, ఎమ్మెల్సీ వాణిదేవిలు మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని ఆధునిక సదుపాయాలతో తెలంగాణాలో పోలీస్ స్టేషన్లు ఉన్నాయని, పోలీసులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కాగా సైదాబాద్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం పూర్తి కావడంలో చొరవ చూపిన సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి రూపేష్, మలక్‌పేట ఎసిపి శ్యామ్, ఎస్‌హెచ్‌ఓ సుబ్బరామిరెడ్డిలను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

**ఐఎస్ సదన్ పోలీస్‌స్టేషన్ ప్రారంభం..**

సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ కోసం నూతనంగా నిరి ్మంచిన భవనంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్‌ను హోంమంత్రి మహమూద్ అలీ గురువారం ఎమ్మెల్యే పాషాఖాద్రి, ఎమ్మెల్సీ వాణిదేవి, డిజిపి అంజని కుమార్, నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిపిలు విక్రమ్ సింఘ్ మన్, జి.సుధీర్ బాబు, జాయింట్ సిపి ఎం.శ్రీనివాస్‌లతో పాటు పలువురు డిసిపిలు, ఎసిపిలు, ఇతర పోలీసు ఉన్నాతాధికారులు. కార్పొరేటర్లు కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, జంగం శ్వేత మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులను బ్లాక్‌మెయిల్ చేయడం తగదు

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్ మే 11, ప్రభాతవార్త:** ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులు వెంటనే విధుల్లో చేరకపోతే ఉద్యోగాలు తొలగిస్తామని బ్లాక్ మెయిల్ చేయడం రాజ్యాంగ విరుద్ధం వారి హక్కులను హరించివేయడమే అవుతుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. గురువారం ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇచ్చిన హామి నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయమని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వారిని పిలిచి సామరస్య పూర్వకంగా పనులు చేయాల్సింది పోయి ఇలా బెదిరించడం ఏమిటన్నారు. సిఎం కెసిఆర్, మంత్రుల మాటలు, వారు బ్లాక్‌మెయిల్ ప్రకటనలు నియంతృ తృత్వానికి, రాచరికపోకడలకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్యదర్శులను పిలిచి మాట్లాడాలన్నారు. వారి డిమాండ్‌లను నెరవేర్చాలన్నారు. లేకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈప్రభుత్వం కార్యదర్శుల డిమాండ్‌లను నెరవేర్చకపోతే రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్యదర్శుల పోస్టులను క్రమబద్ధీకరణ చేస్తామన్నారు.

# సన్‌ఫ్లవర్ కొనుగోళ్లలో మార్క్‌ఫెడ్

**హైదరాబాద్ మే 11, ప్రభాతవార్త:** తెలంగాణ మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్) ద్వారా పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి మార్క్‌ఫెడ్ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలోని కామారెడ్డి, సంగారెడ్డి, సిద్దపేట్ తదితర జిల్లాల్లో 18,500 ఎకరాల్లో పొద్దుతిరుగుడు పంటను రైతులు సాగు చేశారు. తద్వారా ఎకరానికి సుమారు 8.40 క్వింటాళ్ల చొప్పున మొత్తంగా 1.55 లక్షల టన్నుల పొద్దుతిరుగుడు దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది.

# జిఎస్టీపిలో 3వ స్థానంలో తెలంగాణ

**హైదరాబాద్ మే 11, ప్రభాతవార్త:** స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (జీఎస్టీపీ)లో దేశంలో తెలంగాణ మూడో స్థానంలో నిలిచింది. రిజర్వ్ బ్యాంక్, ఆర్థిక సర్వే గణాంకాల ప్రకారం దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఆర్థిక రంగంలో ముందుకు దూసుకు పోతున్నాయి. పారిశ్రామిక, విద్య, సామాజిక రంగాల్లో మొదటి నుండి ముందున్న తమిళనాడు 24.8 లక్షల కోట్ల రూపాయల మేర స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి సాధించగా, తదుపరి 22.4 లక్షల కోట్ల రూపాయలతో కర్ణాటక, 13.3 లక్షల కోట్ల రూపాయలతో తెలంగాణ, 13.2 లక్షల కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్, 10 లక్షల కోట్ల రూపాయలతో కేరళ జీఎస్టీపీని సాధించాయి.

# నర్సింగ్ డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలి

### స్టాఫ్‌నర్స్ హోదాను నర్సింగ్ ఆఫీసర్‌గా మార్చాలి
### తెలంగాణ నర్సింగ్ సమితి అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నర్సుల కోసం ప్రత్యేకంగా నర్సింగ్ డైరక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ నర్సింగ్ సమితి అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే స్టాఫ్ నర్సు హోదాను నర్సింగ్ ఆఫీసర్‌గా మార్చాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షలు కురుమెట్టి గోవర్ధన్ ప్రభుత్వాన్ని కోరారు. భారతేతర దేశాల్లో నర్సుల యొక్క సేవలకు ఎంతో ఆదరణ, గౌరవం మరియు విలువైన హోదా, గొప్ప వేతనాలు ఉన్నాయని గుర్తు చేశారు. కానీ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ నర్సులని చులకన భావంతో చూస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. మరీ ముఖ్యంగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా నర్సులు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2016 సంవత్సరంలో భారత అత్యున్నత న్యాయస్థానం నర్సులయొక్క హోదాను స్టాఫ్ నర్స్ నుంచి నర్సింగ్ ఆఫీసర్‌గా మార్చాలని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వం ఈ విషయాన్ని పట్టించుకోకుండా నర్సుల హోదాను పెంచకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డులో ఒక్క నర్స్ కూడా లేకపోవడం బాధాకరమన్నారు. జీవో 317 ద్వారా స్థానికులకు అన్యాయం జరగడమే కాకుండా హైదరాబాద్‌లో ఉన్న స్థానికులకు వేరువేరు జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వడం వలన ప్రతి జిల్లాలో స్థానికులకు అన్యాయం జరగడమే కాకుండా ఉద్యోగ ఖాళీలు కూడా తగ్గిపోయాయని తెలిపారు.

# 'యాదవులను కించపరిచేలా మాట్లాడిన పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిని తొలగించాలి'



ప్రసంగిస్తున్న బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 11, ప్రభాతవార్త:** యాదవ సామాజిక వర్గం మనోభావాలు దెబ్బతినే విధంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యా నించడం శోచనీయమని బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ అన్నా రు. యాదవులకు సంబంధించే పనులను కించపరిచే విధంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు గురువారం బాగ్‌లింగంపల్లిలోని బిఆర్‌టియు రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి కులవృత్తులను ప్రోత్స హించాల్సిందిపోయి, ఆ వృత్తులను కించపరిచే విధంగా మాట్లాడడం ఎంతవరకు సబబు అని, వెంటనే యాదకుల పట్ల మాట్లాడిన అంశాలను వెనక్కి తీసుకోవాలని, అంతేకాకుండా యాదవ సమాజానికి వెంటనే క్షమాపణలు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై వివిధ రకాలుగా మాట్లాడిన మాటలు అభ్యంతరకం ౖమైనవని, యాదవులంతా నిజాయితీపరులనే విషయం అనే రాజకీయ పార్టీలోని పెద్దలు చెప్పిన విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. కాని అటువంటి యాదవ సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం సరైంది కాదని, కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి మాట్లాడడం సమర్థిస్తున్నారా అని అన్నారు. రేవంత్‌రెడ్డి కనుక యాదవ సమాజానికి క్షమాపణలు చెప్పకపోతే భవిష్యత్తులో తగిన బుద్ధిచెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ విధంగా ఒక సామాజిక వర్గాన్ని వారి కులవృత్తులను కించపరిచేలా మాట్లాడిన రేవం త్‌రెడ్డిని టిపిసిసి అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# ఎక్సైజ్ నిబంధనలు సరళతరం

### నేడో, రేపో ఉత్తర్వులు విడుదల

**హైదరాబాద్ మే 11, ప్రభాతవార్త:** మద్యం అమ్మకాలు, లైసెన్సింగ్ తదితర అంశాలకు సంబంధించి ప్రస్తుతం ఉన్న నిబంధనలను సరళతరం చేస్తూ ఎక్సైజ్ శాఖ నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా బార్లు తదితర వాటికి ఆర్థిక వెసులు బాటు కల్పించేందుకు నిబంధనల్లో మార్పులు తెస్తోంది. ఈ మార్పులకు సంబంధించి నేడో రేపో ఉత్తర్వులు విడుదల కానున్నట్లు సమాచారం. ప్రధానంగా లైసెన్సింగ్ విధానం, కమిషన్ పెంపు, లైసెన్స్ ఫీజుల చెల్లింపులో మార్పులు, బ్యాంకు హామీల తగ్గింపు తదితర వాటిపై ఎక్సైజ్ శాఖ పలు మార్పులు తీసుకొస్తోంది. ఇందులో భాగం ఇప్పటి వరకూ వైన్ షాపుల్లో క్వార్టర్, హాఫ్ బాటిళ్లు అందుబాటులో ఉన్నాయి. అయితే ఇప్పుడు ఈ విధానాన్ని బార్ అండ్ రెస్టారెంట్లకు కూడా అనుమతి ఇవ్వనుంది. అలాగే లైసెన్స్ ఫీజు మూడు వాయిదాల నుండి నాలుగు వాయిదాల్లో చెల్లించే వెసులుబాటు కల్పించడం, బ్యాంకు గ్యారెంటీగా ఇంత వరకూ ఉన్న సగం లైసెన్స్ ఫీజును 25 శాతంకు తగ్గింపు, లైసెన్స్ ఫీజు కంటే ఏడు రెట్లు మద్యం విక్రయాల వరకూ 20 శాతం కమిషన్, ప్రభుత్వానికి 10 శాతం, మరో 10 శాతం బార్ల యజమానులకు కమిషన్ తదితర నిర్ణయాలను తీసుకున్నట్లు సంబంధిత అధికారవర్గాలు వెల్లడించాయి.

# ప్రజాసమస్యల్ని పట్టించుకోని ముఖ్యమంత్రి

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్ మే 11, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా సమస్యలపై కాకుండా అనవసర రాజకీయాలపై దృష్టిసారించారంటూ బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అసహనం వ్యక్తం చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శులు వాళ్ల హక్కుల కోసం పోరాటం చేస్తుంటే వారిని బెదిరిస్తూ సమ్మెను నీరుగారేన ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జెపిఎస్‌లను ఉద్యోగాలను తీసివేస్తామంటూ బెదిరిస్తున్నారన్నారు. జెపిఎస్‌ల సమస్యలను తక్షణమే పరిష్కరించి, రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఐదువేలకుపైగా విఆర్‌ఓలు తమ హక్కుల కోసం పోరాటంన చేస్తే విఆర్‌ఓ వ్యవస్థనే లేకుండా చేశారన్నారు. ఆర్టీసిపైన ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపో యారు. రైతులకు అందించే పరిహారం విషయంలో ముఖ్యమంత్రికి సమీక్ష చేసే తీరిక లేకపోవడం చూస్తే అన్నదాల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు.



గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి లక్ష్మణ్

రాష్ట్రంలో రైతులు పంట నష్టపోయి ఇబ్బందులు పందుతుంటే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అంటూ దేశమంతా తిరుగుతున్నారన్నారు. ప్రచారం కోసం వెయ్యికోట్లు ఖర్చు పెట్టేందుకు బిఆర్ఎస్ సర్కార్ సిద్దంగా ఉంది తప్ప రైతుల కోసం రూ.300కోట్లు ఖర్చుచేసేందుకు సిద్దంగా లేదన్నారు. ఉగ్రవాద కార్యకలాపాలను ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేయాలన్నారు. దేశంలో ఎక్కడేమి జరిగినా దాని మూలాలు హైదరాబాద్ ముడిపడి ఉంటున్నాయి. ఇది తెలంగాణ రాష్ట్ర భద్రతకు ముప్పుగా వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. మరోవైపు కర్ణాటక ఎన్నికల ఎగ్జిట్ పోల్స్‌పైనా లక్ష్మణ్ స్పందించారు. ఎగ్జిట్ పోల్స్‌ను ఆయన నమ్మడం లేదని, పీపుల్స్ పోల్స్‌ను మాత్రమే నమ్ముతారని అన్నారు. కర్నాటకలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందనే విశ్వాసం తనకు ఉందన్నారు. మోడీ నాయకత్వాన్ని కర్ణాటక ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

# దొరకు రైతుల ఓట్లు కావాలి.. బాధలు వద్దు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్ మే 11, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ దొరకు రైతుల ఓట్లు కావాలి, కానీ రైతుల బాధలు మాత్రం వద్దు అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. వడ్లు మొలకెత్తి గుండె భారమై ఓ కౌలు రైతన్న ప్రాణం పోయిందన్నారు. చనిపోతానని ముందే చెప్పినా ఆదుకోని అసమర్థ ప్రభుత్వం అన్నారు. కండ్లు ఉన్నా చూడలేని సర్కార్, చెవులు ఉన్న వినలేని ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. ఓట్ల కోసం రైతుల నినాదం కావాలని, కానీ ఆదుకునే విధానం వద్దన్నారు. దీనికి సిఎం కెసిఆర్ సిగ్గుపడాలని, తొమ్మిది సంవత్సరాల పాలనలో తొమ్మిది వేల మంది రైతులను బలి తీసుకున్నాడన్నారు. మరోరైతు ప్రాణం తీసుకోకముందే ఇచ్చిన మాట ప్రకారం ఆఖరి గింజ వరకు కొనాలన్నారు. ఐకెపి సెంటర్లు అన్ని తెరుచుకోవ్, 12 కిలోల తరుగు దోపిడి ఆపాలన్నారు. తడిసిన వడ్లు సైతం కొనాలన్నారు. కనీసం రూ.10వేల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఇప్పటికే 2023లో 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినా, పంట భీమా లేని దిక్కులేని పాలన అన్నారు.

# పక్కదారి పట్టిన ఇళ్ల నిర్మాణ నిధులు

### ఆత్మగౌరవ దీక్షలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



ఆత్మగౌరవ దీక్షలో మాట్లాడుతున్న బండి సంజయ్

**హైదరాబాద్ (మూసాపేట), మే 11, ప్రభాతవార్త:** అర్హులైన పేదలకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయించాలంటూ గురువారం కూకట్‌పల్లి మూసాపేటలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో 24 గంటల ఆత్మగౌరవ దీక్ష చేపట్టారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ఆత్మగౌరవ దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో లక్షకు పైగా ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించిందని, ఆ నిధులను ముఖ్యమంత్రి కెసిఆర్ తప్పుదోవపట్టించారని ఆరోపించారు. బిజెపి అధికారంలోకి వచ్చాక అరు ్హలైన వారికి ఇళ్ళు కేటాయిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పేదల ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించిందని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి, దాని ద్వారా 3కోట్ల మందికి ఇళ్లను కేటాయించడం జరిగిందన్నారు. కెసిఆర్ నిర్మించిన రెండు పడక గదుల నిర్మాణంలో నాణ్యత లేదన్నారు. రెండు పడక గదుల ఇళ్ల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలకు నిరసనగా కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆత్మగౌరవ దీక్షకు సంజయ్ పాల్గొన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ వైఫల్యాలను, మోసాలను లేవనెత్తుతున్నారనే భయంతో బిజెపి నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, తమ పార్టీ నాయకులను అడ్డుకోలేరని, భయపెట్టలేరని తేల్చి చెప్పారు. ధర్మం కోసం బిజెపి నాయకులు నిరంతరం ప్రజల తరపున పోరాటం చేస్తూ ఉంటారని గుర్తు చేశారు.

# నేటితో ముగియనున్న ఐసెట్ దరఖాస్తు గడువు

### అపరాధ రుసుం రూ. 500తో 18 వరకు అవకాశం

**హైదరాబాద్ మే 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2023 దరఖాస్తు గడువు నేటి (శుక్రవారం)తో ముగియనుంది. ఇప్పటికే రెండు సార్లు గడువును పెంచిన అధికారులు.. రేపటి(శనివారం) నుంచి అపరాధ రుసుంతో దరఖాస్తులను స్వీకరించనున్నారు. నేటి సాయంత్రం వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు ఐసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పి వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలపారు. అపరాధ రుసుం 250తో మే 15 వరకు.. రూ. 500 అపరాధ రుసుంతో మే 18 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు ప్రకటించారు. అభ్యర్థులు తమ దరఖాస్తుల్లో తప్పులను సరి చేసుకోవడానికి ఈ నెల 12 నుంచి 15 వరకు అవకాశం కల్పించినట్టు కన్వీనర్ ప్రకనటలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు 46వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. పరీక్షను ఈ నెల 26, 27 తేదిల్లో నిర్వహించ నున్నారు. ప్రతిరోజూ రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు. తెలంగాణలో 16 రీజినల్ కేంద్రాల్లో.. ఏపీలో 4 రీజినల్ కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 75 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# 2021-22 యాసంగి లెవీగడువు మళ్లీ పెంపు

**హైదరాబాద్ మే 11, ప్రభాతవార్త:** తెలంగాణలో 2021-22 సంవత్సరం యాసంగి సీజనుకు సంబంధించి భారత ఆహార సంస్థకు ఇవ్వాల్సిన లెవీ బియ్యం గడువును కేంద్రం మరో మారు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఆ ఏడాది యాసంగికి సంబంధించి భారత ఆహార సంస్థకు బియ్యాన్ని అందించడానికి ఉన్న గడువును పలుమార్లు పెంచినప్పటికీ తెలంగాణ సర్కార్ దాన్ని పూర్తి స్థాయిలో సరఫరా చేయలేదు. దీంతో మారో మారు లెవీ బియ్యం ఇచ్చే గడువును పెంచాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు ఈ గడువును ఈ నెలాఖరు వరకూ పెంచినట్లు కేంద్రం సమాచారమిచ్చింది. కాగా 2021-22 యాసంగి, 2022-23 వానాకాలం సీజన్లకు సంబంధించి మొత్తం 13.73 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం సేకరణకు, లక్ష్యానికి తగినట్లుగా మిగిలిన దాన్ని ముడి బియ్యం రూపంలో నిర్దేశించిన గడువులోపు భారత ఆహార సంస్థకు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వానికి అనుమతినిస్తూ కేంద్ర ఆహార, వినియోగదారుల మంత్రి పీయూష్‌గోయల్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌ను బలోపేతం చేయాలి

### వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి సమీక్ష

**హైదరాబాద్ మే 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పన్ను ఆదాయాన్ని పెంచడానికి సామర్థ్యాలను పెంపొందించుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు సూచించారు. ఆదాయాన్ని పెంచేందుకు విన్నూత సూచనలతో ముందుకు వచ్చిన శాఖ ఉన్నతాధికారులను ఆమె అభినందించారు. గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వాణిజ్య పన్నుల శాఖలోని సీనియర్ అధికారుతో సమగ్ర సమీక్ష నిర్వహించి, అదనపు వనరులను పెపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలను చర్యలపై చర్చించారు. 2022-23 సంవత్సరానికి అసాధారణ పనితీరు కనబరిచేందుకు వాణిజ్య పన్నుల శాఖ అధికారులను సిఎస్ అభినందించారు. ఎగవేతపై దృష్టిసారించడంతో పాటు ఈయేడాది రూ.85000 కోట్ల ఆదాయ లక్ష్యాన్ని సాధించేందుకు తమ ప్రయత్నాలను విస్తరించాలని అధికారులకు సూచించారు. పన్ను ఆదాయాన్ని పెంచడానికి సామర్థ్యాలను పెంపొందించుకోవాలని అధికారులను కోరారు. పన్ను చెల్లింపుదారుల సంఖ్యను పెంచడంతో పాటు ఎగవేతలను తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. అప్పిలేట్ జాయింట్ కమిషనర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రతి 15 రోజులకు ఒక సారి సమీక్షించాలన్నారు. ఆదాయం ఎక్కువగా సమకూరే ప్రాంతాలను మ్యాప్ చేసి, క్రమపద్ధతిలో ముందుకు సాగాలన్నారు.



గురువారం వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

ఆదాయాన్ని పెంపొందించేందుకు కమర్షియల్ టాక్స్ అధికారులు పలు సూచనలు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌ను బలోపేతం చేయడం, స్వచ్ఛంద సమ్మతిని ప్రోత్సహించడం వంటివి ఇందులో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ టాక్స్ కమిషనర్ నీతకుమారి ప్రసాద్, అదనపు కమిషనర్లు సాయికిషోర్, హారిత, జాయింట్ కమిషనర్లు పాల్గొన్నారు.

# భవిష్యత్ ప్రయోజనాల కోసం సెమిక్రయోజనిక్ ఇంజిన్ పరీక్షలు

## మహేంద్రగిరిలో విజయవంతంగా ప్రారంభించిన ఇస్రో శాస్త్రవేత్తలు



మహేంద్రగిరిలోని సెమిక్రియో టెస్ట్‌స్టాండ్ నిర్వహించిన విశాల దృశ్యం

**శ్రీహరికోట (తడ), మే 11 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ భవిష్యత్ రాకెట్ల ప్రయోజనం కోసం మరో కీలక పరీక్షలకు సిద్ధమైంది. మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపిఆర్‌సి)లో నూతనంగా ప్రారంభించబడిన సెమిక్రోజనిక్ ఇంటిగ్రేటెడ్ ఇంజన్ మరియు స్టేజ్ టెస్ట్ ఫెసిలిటిలో మొదటి ఇంటిగ్రేటెడ్ టెస్ట్‌ను నిర్వహించింది. 2వేల కెఎన్ సెమిక్రోజనిక్ ఇంజన్ యొక్క ఇంటర్మీడియట్ కాన్ఫిగరేషన్‌పై పవర్ హెడ్ టెస్ట్ ఆర్టికల్‌గా పేర్కొనబడిన ఈ టెస్ట్ విజయ వంతమైంది. తక్కువ పీడనం, అధిక పీడనం టర్బోపంపులు, గ్యాస్ జనరేటర్ మరియు నియం త్రణ భాగాలతో సహా ప్రొపెల్లెంట్ స్పీడ్ సిస్టం రూపకల్పన ధృవీకరించడానికి చేపట్టిన పరీక్షలలో ఇది మొదటిది. ఈ ప్రయోగం వల్ల భవిష్యత్‌లో జరిగే రాకెట్ ప్రయోగ సమయంలో బూస్టర్ దశలకు శక్తినిస్తుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. పూర్తి ఇంజన్ మరియు దాని అర్హతను ఏకీకృతం చేయడానికి ఈ పరీక్షలు ఒక మైలురాయిగా పేర్కొం టున్నారు.
మహేంద్రగిరిలో 15 గంటల వ్యవధిలో సంక్లిష్టమైన ఛిల్‌డౌన్ ఆపరేషన్లను దీన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇటువంటి పరీక్షలు ప్రారంభ దశలోనే విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తలు హుషారుగా ఉన్నారు. ఎక్కువ రాకెట్లను తయారు చేసి పదేపదే వాటిని ప్రయోగించడానికి సిద్ధమవుతున్న సమయాన ప్రపంచ అగ్ర దేశాలకు పోటీనివ్వడానికి ఇటువంటి టెస్టులు అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలకు సరికొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి.

# ఎస్ఐ, ఎఎస్ఐ మెయిన్స్ కీ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 11:** రాష్ట్రంలో నిర్వహించిన ఎస్ఐ, ఏఎస్ఐ(ఫింగర్ ప్రింట్స్) మెయిన్స్ పరీక్షల ప్రిలిమినరీ కీని పోలీస్ నియామక మండలి టిఎస్ఎల్‌పిఆర్‌బి విడుదల చేసింది. ప్రాథమిక కీని టిఎస్ఎల్‌పిఆర్‌బి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 14న సాయంత్రం 5 గంటల వరకు తెలపవచ్చని అధికారులు సూచించారు. అయితే సంబంధిత ఆధారాలను నిర్ణీత నమూనాలో అప్‌లోడ్ చేయాలని తెలిపారు.

# విజయవాడలో నేటి నుంచి శ్రీలక్ష్మీ మహాయజ్ఞం

## మహాసంకల్పానికి హాజరు కానున్న ఏపి సీఎం జగన్

**విజయవాడ,,మే11, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఈ నెల12 నుంచి 17వ తేది వరకు ప్రజా సంక్షేమం, అభ్యున్నతి, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యసాధన కోసం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం జరుగుతుంది. విజయవాడ ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో మహాయజ్ఞం నిర్వహణ కోసం దేవాదాయ, ధర్మాదయ శాఖలు ఈ ఏర్పాట్లు పూర్తి చేసింది. దేవాదాయశాఖ మంత్రిత్వశాఖను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, దేవాదాయశాఖ కమీషనర్లు స్వయం పర్యవేక్షణలో ఇందుకోసం స్వయంగా పర్యవేక్షణ సాగిస్తున్నారు. డిసిపి విశాల్ గున్ని స్వయంగా భద్రత ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. అన్ని ప్రధాన దేవాలయాల కార్యనిర్వాహణాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మహాయజ్ఞానికి హాజరుకావాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సీఎం జగన్‌కు ఆయన కార్యాలయానికి వెళ్ళి ఆహ్వానం అందించారు. మహా యజ్ఞానికి మహా సంకల్పం చేసేందుకు ఉదయం 9గంటల ప్రాంతంలో సతీసమేతంగా సీఎం జగన్ రానున్నారు. 108 కుండాలతో, నాలుగు ఆగమనాలతో, 500ల మంది రుత్వికులతో మహాయజ్ఞం నిర్వహిస్తున్నారు. ఈ విధంగా నాలుగు ఆగమాలతో దేవాదాయశాఖ యజ్ఞం నిర్వహించడం ఇదే ప్రథమం.

# 16 నుంచి దోస్త్ దరఖాస్తులు

≫ అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ తిరువెంగళచారి, హెల్ప్‌డెస్క్ కోఆర్డినేటర్ విజయారెడ్డి, డాక్టర్ డి వసుంధర తదితరులు పాల్గొన్నారు. ఈ ఏడాది దోస్త్ ద్వారా మూడు విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టనున్నట్టు ప్రొఫెసర్ లింబాద్రి తెలిపారు. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 16న చేపట్టి.. అదే రోజు నుంచి ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. జులై 17 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించనున్నారు. మొత్తం మూడు విడతల్లో దోస్త్‌లో దరఖాస్తుకు అవకాశం కల్పించారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. రూ. 200తో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రాష్ట్రంలోని 1054 డిగ్రీ కాలేజీల్లో 3,86,544 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయని తెలిపారు. ఈ ఏడాది కొత్తగా కాల్‌సెంటర్స్‌ను రెట్టింపు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ఏడాది బీఎస్సీ కంప్యూటర్ సైన్స్(హానర్స్) కోర్సుతోపాటు స్కిల్ ఓరియంటెడ్ కోర్సులను ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ప్రారంభిస్తున్నట్టు కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ తెలిపారు. ఈ ఏడాది అదనంగా భారత్ పేతోనూ ఫీజును చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. విద్యార్థి ఫోన్ నంబర్ ఆధార్‌తో లింక్ అయి ఉంటే నేరుగా దోస్త్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఆధార్‌తో ఫోన్ నంబర్ లింకు కాకుంటే తల్లి లేదా తండ్రి ఫోన్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి టీ యాప్ పోలియో మొబైల్ యాప్ ద్వారా ఫోటో అథెంటికేషన్‌ను చేసుకోవడానికి వీలవుతుంది. ఈ సారి దోస్త్ యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించినట్టు తెలిపారు. ప్రత్యేకంగా వాట్సాప్ నంబర్‌ను దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ కోసం ఏర్పాటు చేశారు. 7901002200 నంబర్‌కు హాయ్ అని పంపిస్తే దోస్త్ మెను రావడమే కాకుండా ఎలా దరఖాస్తు చేసుకోవాలో చెబుతుంది. ఫేస్‌బుక్ అకౌంట్‌తోపాటు, ట్విట్టర్ అకౌంట్‌కూడా ఓపెన్ చేశారు. అలాగే దోస్త్ యూ ట్యూబ్ ఛానల్‌లో హెల్పింగ్ వీడియోలను కూడా చూడవచ్చు.

**రిజిస్ట్రేషన్ వివరాలు..**

మొదటి విడత రిజిస్ట్రేషన్ మే 16 నుంచి జూన్ 10 వరకు
వెబ్ ఆప్షన్లు మే 20 నుంచి జూన్ 11 వరకు
మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 16న
ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 16 నుంచి 25వరకు
రెండో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జూన్ 16 నుంచి 26 వరకు
వెబ్ ఆప్షన్లు జూన్ 16 నుంచి 27 వరకు
సీట్ల కేటాయింపు జూన్ 30
సెల్ఫ్ రిపోర్టింగ్ జులై 1 నుంచి జులై 5 వరకు
మూడో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జులై 1 నుంచి జులై 5 వరకు
వెబ్ ఆప్షనున జులై 1 నుంచి జులై 6 వరకు
సీట్ల కేటాయింపు జులుఐ 10
సెల్ఫ్ రిపోర్టింగ్ జులై 10 నుంచి జులై 14 వరకు
మూడు విడతల్లో ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ చేసిన విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో అలాట్ అయిన కాలేజీల్లో జులై 10 నుంచి 15 వరకు సమర్పించాల్సి ఉంటుంది.
స్టూడెంట్స్ ఓరియంటేషన్ ఇన్ కాలేజెస్‌ను జులై 11 నుంచి 15 వరకు
జులై 17 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభం కానున్నాయి.

# పేదలకు ఇచ్చిన భూములు వారే సాగు చేసుకోవాలి

- బడాబాబులు ఆక్రమించుకున్న భూములలో తిరిగి నాగలి కట్టాలి: భట్టి విక్రమార్క పిలుపు
- శంషాబాద్‌లో రెండోరోజు సాగిన పీపుల్స్ మార్చ్



పీపుల్స్ మార్చ్‌లో నడుస్తున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**శంషాబాద్, మే 11, ప్రభాతవార్త :** ఘన్సీమియాగూడ, బహదూర్ గూడ గ్రామాలలో ఇందిరమ్మ హయాంలో పేదలకు ఇచ్చిన భూములను బడాబాబులు స్వాధీనం చేసుకున్నారని ఆ భూములలో తిరిగి నాగలి కట్టిదున్నాలని కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్ష నాయకుడు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఆయన చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మహేశ్వరం నియోజకవర్గం నుండి శంషాబాద్‌లోకి బుధవారం రాత్రి ప్రవేశించింది. గురువారం ఉదయం రాళ్లగూడ నుండి ప్రారంభమైన యాత్ర శంషాబాద్ మండలంలోని నర్కుడ, సుల్తాన్‌పల్లి, కాచారం మల్కారం, కావేలిగూడ గ్రామాల మీదుగా షాబాద్ మండలంలోనికి ప్రవేశించింది. బుధవారం రాత్రి అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ హయాంలో పేదలు సాగు చేసుకుని బతకడం కోసం ఇచ్చిన భూములను గోల్డ్ స్టోన్ తదితర బడా కంపెనీలు రైతులను భయపెట్టించి భూములను లాక్కున్నాయని ఆ భూములలో తిరిగి నాగలికట్టి దున్నాలని రైతులకు అండగా మేము ఉంటామని బట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కార్పొరేట్ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు కలసి రైతులను భయబ్రాంతులకు గురిచేసి వారి భూములను కారు చౌక ఖరీదు చేసి అన్యాయం చేస్తున్నారని న్యాయపోరాట చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో దుర్మార్గ పాలన సాగుతున్నదని దీనికి చరమగీతం పడాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతున్నదని ప్రతిపక్షాలపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ నియంతల పాలన సాగిస్తున్నారని బట్టి విక్రమార్క ఆరోపించారు. ప్రజా గాయకుడు యుద్ధ నౌక గద్దర్ మాట్లాడుతూ.... మోడీ కెసిఆర్ పాలన విధివిధానాలపై తనదైన ధోరణిలో తీవ్రంగా ధ్వజమెత్తానతరు. ధరణి పేరుతో కనికట్టు చేసి పేదల భూములను లాక్కున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ట్రిబుల్ వన్ జీవో పరిధిలో సైతం రైతులను మభ్యపెట్టి బడాబాబులు భూములు ఖరీదు చేస్తున్నారని పేద రైతుల నోట్లు మట్టి కొట్టి బడాబాబులు కోట్లకు పడగలు ఎత్తుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తిరుగుబాటు చేయాల్సిన సమయం వచ్చిందని గద్దర్ సూచించారు. మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి హనుమంతురావు మాట్లాడుతూ... కుల మతాల పేరుతో బిజెపి, బిఆర్ఎస్ రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. ముస్లింలకు ఇచ్చిన రిజర్వేషన్లను రదునద చేస్తామని పేర్కొనడం ఎంతో దారుణమైన విషయమని అన్నారు. అందరూ సంఘిటితమైన బిఆర్ఎస్‌కు గోరి కటాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ముదనద గోని వేణు గౌడ్, జిల్లా అధ్యక్షుడు నరసింహా రెడ్డి, శంషాబాద్ మండల శాఖ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, పార్టీ నాయకులు మైలారం సులోచన జలపల్లి నరేందర్, నసీరుద్దీన్, ధనుంజయ్, శీధర్ యాదవ్, గుంటి ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సర్కారు నిధుల వేట

- అదనపు ఆదాయంపై దృష్టి
- హామీల అమలు తప్పనిసరి
- బడ్జెట్ కేటాయింపులన్నీ ముందుగానే వ్యయం
- నిధుల సమీకరణ దిశగా ఆర్థిక శాఖ కసరత్తు

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24లో తెలంగాణ సర్కార్ అదనపు ఆదాయంపై దృష్టిసారించింది. సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే వార్షిక బడ్జెట్‌లో వివిధ పథకాలకు జరిపిన కేటాయింపులను ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను అవసరమైన నిధుల సమీకరణపై ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. ఇచ్చిన హామీలను విధిగా అమలు చేయడం ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి తప్పనిసరి కానుంది.
అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది జరుగు తుండటంతో కీలకమైన దళిత బంధు, గృహలక్ష్మి, గొర్రెల పంపిణీ, వ్యవసాయ రుణాల మాఫీ, కొత్త పెన్షన్ల మంజూరు, డబుల్ బెడ్ రూం ఇళ్లు తదితర పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాల్సి ఉంటుంది. అలాగే కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సాగర్ తదితర సాగు నీటి ప్రాజెక్టుల పనులను కొంత వరకూ అయినా చేపట్టాల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో ఇచ్చిన లక్ష రూపాయల వరకూ పంట రుణాల మాఫీ ఇప్పటి వరకూ పూర్తి చేయలేకపోయింది. ఇప్పటికే దీనిపై విమర్శలు ఎదుర్కొనాల్సి వస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల లోపుగా పూర్తి చేయాలని భావిస్తోంది.
అయితే వార్షిక బడ్జెట్‌లో రుణ మాఫీకి కేవలం 6,385 కోట్ల రూపాయలనే కేటాయించింది. ఇది రుణ మాఫీకి మూలకూ సరిపోదు. పూర్తి స్థాయిలో రుణ మాఫీ కావాలంటే దాదాపు 20 వేల రూపాయల వరకూ అవసరం ఉంటుందని అంచనా. అలాగే దళిత బంధు పథకాన్ని 118 నియోజకవర్గాల్లోని 1.30 లక్షల మంది లబ్ధిదారులకు అమలు చేయాలంటే భారీగా నిధులు అవసరం ఉంది. ఇందుకు బడ్జెట్‌లో దాదాపు 13 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. అంతేకాకుండా సొంత జాగా ఉన్నవారికి ఇండ్లు కట్టుకునేందుకు గృహలక్ష్మి మరోపక్క విద్యుత్ ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించి ప్రభుత్వంపై అదనపు భారంగా పరిణమించింది.
ఈ నేపథ్యంలో వీటికి అవసరమైన నిధులను సమీకరించే పనిలో ఆర్థిక శాఖ కసరత్తును ముమ్మరం చేసింది. ఇప్పటికే అప్పులను సమకూర్చుకునే విషయంలో కేంద్ర ఆర్థిక ఆంక్షలు, గ్రాంట్లలో కోత వంటి వాటి ప్రభావం రాష్ట్ర ఆర్థిక ప్రణాళికపై చూపిస్తోంది. ఈ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2,90,396 కోట్ల రూపాయలతో వార్షిక అంచనా బడ్జెట్‌ను తీసుకొచ్చింది. ఇందులో పన్నుల ద్వారా 1,52,499.49 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని అంచనా వేసింది. అయితే రుణాల సేకరణ విషయంలో కేంద్ర ఆర్థిక నియంత్రణ చర్యలు సర్కార్‌ను ఇబ్బందులపాల్చేసేవిగా ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరం కంటే తక్కువ మొత్తాన్ని ప్రస్తుత కొత్త వార్షిక బడ్జెట్ ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్ఎంబి) రుణంగా ప్రతిపాదించింది. కేంద్రం నుండి ఇప్పటి వరకూ ఆశించిన గ్రాంట్లు రానప్పటికీ మరోమారు 41 వేల కోట్ల రూపాయలను అంచనా బడ్జెట్‌లో పేర్కొంది. నేపథ్యంలో అందుకు అనుగుణంగా నిధులను సమకూర్చు కోవడంపై దృష్టిసారించినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

# క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు

## ఆనంద పారవశ్యంలో భక్తులు

## కిటకిటలాడిన ఆలయం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తి ఉత్సవం దృశ్యం

**శ్రీకాళహస్తి,మే 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరా లయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులిం గేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చ కులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతోనిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలు మోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపం చాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచా రంగా వస్తుంది.

**ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వ హించటం ఆనవాయితీ. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్ప దోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:**
ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురు వారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితీ. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు.
అంతేకాక గురువారం షోడశాభిషేకాలు నిర్వహిం చారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.
ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ లోకేస్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం, నాగభూషణం స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# ఈడెన్ గార్డెన్స్‌లో చిత్తయిన నైట్‌రైడర్స్

- తొమ్మిది వికెట్ల తేడాతో రాజస్థాన్ 'రాయల్' విక్టరీ



**కోల్‌కతా, మే 11:** ఐపిఎల్ 2023సీజన్‌లో 56వ మ్యాచ్ అత్యంత సులువుగా రాయల్స్‌కు విజయాన్ని తెచ్చిపెట్టింది. స్థానిక ఈడెన్‌గార్డెన్స్ మైదానంలో కోల్‌కత్తానైట్‌రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన పోటీలో రాజస్థాన్‌జట్టు సులువుగా విజయం సాధించింది. ముఖ్యంగా మ్యాచ్‌లో యువ బ్యాటర్ యశస్విజైస్వాల్ శివతాండవం చేసాడు. సంజూశాంసన్‌కూడా విజృంభించి ఆడాడు. దీనితో సొంతగడ్డపై కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌ను రాజస్థాన్ రాయల్స్ చిత్తుగా ఓడించింది. 150 పరుగుల టార్గెట్‌ను కేవలం 13.1 ఓవర్లలోనే పూర్తిచేసింది. మరో 41 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యంఛేదించింది. తొమ్మిది వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. యశస్విజైశ్వాల్ 47 బంతుల్లో 98 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 13ఫోర్లు, ఐదుసిక్స్‌లు కూడా బాదేశాడు. విధ్వంసం అంటే ఏమిటో కెకెఆర్‌కు జైస్వాల్ రుచిచూపించాడు. సంజూశాంసన్‌కూడా తగ్గేదేలేదనన్నట్లు 29 బంతుల్లో 48 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రెండుఫోర్లు, ఐదు సిక్సర్లుకూడా చేసాడు. ఈ విక్టరీతో ఐదోస్థానంలో ఉన్న రాజస్థాన్ ఏకంగా మూడోస్థానానికి ఎగబాకింది. ఈ ఓటమితోకోల్‌కత్తా జట్టు ప్లేఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. 150 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన రాజస్థాన్ ఓపెనర్లు చెలరేగి ఆడాదరు. నితీష్‌రాణా వేసిన మ ఒదటి ఓవర్‌లోనే ఏకంగా రెండుసిక్సర్లు, మూడుఫోర్లసాయంతో 26 పరుగులు చేసాడు యశస్వి, జోస్ బట్లర్ రనౌట్‌రూపంలో డకౌట్ అయినా తన విధ్వంసం జైస్వాల్ ఆపలేదు. దొరికిన బంతి దొరికినట్లుగా ఎడాపెడా బాదేసాడు. ఆకాశమే హద్దుగా చెలరేగాడు. బౌలర్ ఎవరైనాసరే తగ్గేదేలేదన్నట్లు జైస్వాల్ బ్యాటింగ్‌సాగింది. ఈ క్రమంలోనే 13 బంతుల్లోనే అర్ధసెంచరీపూర్తిచేసాడు. ఐపిఎల్‌లోకొత్తచరిత్ర సృష్టించాడు. ఐపిఎల్‌లో శరవేగంగా ఫిఫ్టీ సాధించిన బ్యాటర్‌గా యశస్వినిలిచాడు. కేవలం 13 బంతుల్లోనే అర్ధసెంచరీ అందుకున్నాడు. కెఎల్‌రాహుల్ 14 బంతుల్లో అర్ధసెంచరీ రికార్డు బ్రేక్‌చేసాడు. ఈసీజన్‌లో 500 పరుగుల మార్కును దాటేసాడు. జైస్వాల్‌కూడా తోడైన సంజూశాంసన్‌కూడా వీలుచిక్కితేచాలు బౌండరీలు బాదాడు. ఈ క్రమంలోచూస్తుండగానే రాజస్థాన్‌జట్టు 100 పరుగులు చేసింది. అర్ధసెంచరీ తర్వాతకూడా జైస్వాల్ తన ధనాధన్ బ్యాటింగ్‌తో కెకెఆర్ బౌలర్లకు వణుకుపెట్టించాడు. మరో ఎండ్‌లో సంజూశాంసన్‌కూడా కెకెఆర్ బౌలర్లకు చెమటలు రప్పించాడు. కెకెఆర్ టార్గట్‌ను రాజస్థాన్ ఊదిపారేసింది. ఇద్దరూ గ్యాప్ ఇవ్వకుండాజోరు కొనసాగించడంతో రాజస్థాన్ సులువుగా విజయం సాధించింది. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన కోల్‌కత్తాజట్టు సాధారణ స్కోరుకే పరిమితం అయింది. చాహల్ స్పిన్‌ధాటికి జట్టుబ్యాటర్లు అల్లాడిపోయారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కెకెఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లనష్టానికి 149 పరుగులుచేసింది. కెకెఆర్ బ్యాటర్లలో వెంకటేష్ అయ్యర్ 42 బంతుల్లో 57 పరుగులు రెండుఫోర్లు, నాలుగుసిక్సర్లతో రాబట్టాడు. కెప్టెన్ నితీస్‌రాణా 16 బంతుల్లో 22పరుగులుచేస్తే గుర్బాజ్ 12 బంతుల్లో 18 పరుగులుచేసి పర్వాలేదనిపించారు. ఇక జ.ట్టులో మిగతా బ్యాటర్లు విఫలం అయ్యారు. రాజస్థాన్ బౌలర్లలో చాహల్‌నాలుగు ఓవర్లు వేసి 25 పరుగులచ్చి నాలుగు వికెట్లుతీసి ఇకెకెఆర్‌జోరుకు బ్రేకులువేసాడు. బౌల్ట్ రెండు వికెట్లుతీస్తే కెఎం ఆసిఫ్, సందీప్‌శర్మలకు తలొక వికెట్ దక్కింది.

యంగ్ హీరో నాగచైతన్య, లీడింగ్ ఫిల్మ్ మేకర్ వెంకట్ ప్రభుల తెలుగు, తమిళ ప్రాజెక్టు కస్టడీ.. మోస్ట్ ఎవైటెడ్ మూవీస్‌లోఒకటి... కృతిశెట్టి కథనాయికగా నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్ స్రీకన్ బ్యానర్‌పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి భారీ నిర్మాణవిలువలు, సాంకేతిక నిపుణులతో ఈసినిమాను నిర్మించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. శ్రీనివాసచిట్టూరి నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. మే 12న విడుదల కాబోతున్న నేపథ్యంలో నాగచైతన్యతో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..



# నా కెరీర్‌లో మంచి సినిమా అవుతుంది

**సినిమా పూర్తయ్యాక దర్శకుడు చెప్పింది వచ్చిందనకున్నారా?**
నాకు కథ ఏమిచెప్పారో అది తీశాను... మొన్ననే ఆర్ఆర్ అన్నీ అయ్యాక థియేటర్‌లో సినిమా చూశాను.. మంచి సినిమా ఇవ్వబోతున్నామనే కాన్ఫిడెన్స్ వచ్చింది..ఇది ఏ రేంజ్‌లో ఉంటుందనేది ప్రేక్షకుల తీర్పును బట్టి ఉంటుంది.

**చేసిన సినిమాల్లో తప్పొప్పులు గురించి ఆలోచిస్తారా?**
నటుడిగా నాకు నేనే తప్పులు వెతుకుతుంటాను. అదే నా ఇంప్రూవ్‌మెంట్ కూడ

**అరవింద్‌స్వామి నుంచి ఏం నేర్చుకున్నారు?**
అరవింద్‌గారికి స్క్రిప్టు పేపర్ ఏం ఇస్తారో దాన్ని ఓన్‌గా తన శైలిలో ఇంప్రూవ్‌మెంట్ చేసుకుంటారు.. పేకప్ అయ్యాక కూడ ఆ పాత్ర గురించే ఆలోచిస్తారు.. నైట్ మెసేజ్ కూడ ఫలానా సీన్ గురించి ఇలా ఉండాలంటూ చెబుతారు.

**కస్టడీలో పోలీసుగా ఫ్యాన్స్ ఏవిధంగా రిసీవ్ చేసుకుంటారు?**
నేను పర్టిక్యూలర్‌గా పలానా పాత్ర అనేది చేయను.. కథను బట్టి పాత్రను బేరీజువేసుకుంటాను.. లవ్ స్టోరీలను గతంలో చేశాను. కంటి న్యూగా అవే చేస్తే నటుడిగా ఎదగలేను.. చైతన్య ఎలాటి కథలోని పాత్రలైనా బాగా చేస్తాడు అన్పించుకోవాలి..



**పోలీసు పాత్ర యాంగ్రీగా ఉంటుంది... అండర్ డాగ్ ప్లే చేయటానికి ఎలాంటి కేర్ తీసుకున్నారు?**
కానిస్టేబుల్ పాత్ర ఫస్టాఫ్‌లో ఎంజాయ్ చేసేవిధంగాఉంటుంది.. సెకండాఫ్‌లో వచ్చే సరికి కానిస్టేబుల్ గ్రోత్ మారుతూ ఉంటుంది..ఇది అందరికీ కనెక్ట్ అవుతుంది కూడ..

**నటి పరంగా కృతిశెట్టిలో మీరు గమనించింది ఏంటి?**
ఫ్యామిలీ ఎమోషన్స్ బాగా పండించింది.. నటిగా తను చాలా మెచ్యూర్డ్ . తమిళం బాగా నేర్చుకుంది.

**మీరు తమిళ్ డబ్బింగ్ చెప్పారా?**
నటుడిగా వాయిస్ ముఖ్యం.. అందుకే తమిళంలో నేను డబ్బింగ్ చెప్పాను.. మొదట్లో చిన్నచిన్న లోపాలున్నా బాగానే చెప్పగలిగాను.

**అక్కినేని ఫ్యాన్స్ గొప్పగా ఫీలయేట్లు ఉంటుందా?**
నూరుశాతం వారికి పాజిటివ్‌గా ఉంటుంది.. అక్కినేని అభిమానులకు మంచి సినిమా ఇచ్చాననే నమ్మకం నాకుంది.

**కూల్‌గా ఉండే మీరు ఫెరోషియస్ పాత్ర ఎలా చేయగలిగారు?**
అది వృత్తిపరంగా చేస్తాం... కూల్ అనేది వ్యక్తిగతం.. ఏ నటుడికైనా వర్క్‌షాప్ చాలా ఉపయోగపడుతుంది.. అది నాకు ఉపయోగపడింది.. దానివల్ల బడ్జెట్ పరంగా నిర్మాత కొంత సేవింగ్ కన్పిస్తుంది..

**కస్టడీ 2 ఉంటుందా?**
ప్రేక్షకులు హిట్ చేస్తే తప్పకుండా చేస్తాం..

**అందరూ పాన్‌ఇండియా వైపు వెళ్తున్నారు?**
తెలుగు, తమిళ, ఆడియెన్స్‌నా టార్గెట్.

**నటుడిగా వాయిస్ ముఖ్యం.. అందుకే తమిళంలో నేను డబ్బింగ్ చెప్పాను.. మొదట్లో చిన్నచిన్న లోపాలున్నా బాగానే చెప్పగలిగాను.**

**నేను సినిమాచూశా.. చాలా నమ్మకంతో ఉన్నా.. ఆడియెన్స్ ఎలా స్వీకరిస్తారో వారి తీర్పే ఫైనల్..**

**ఈచిత్రం నూరుశాతం అక్కినేని అభిమానులకు పాజిటివ్‌గా ఉంటుంది.. వారికి మంచి సినిమా ఇచ్చాననే నమ్మకం నాకుంది.**

**కస్టడీ అనేది సీరియస్ యాక్షన్ సినిమా కదా..? మీకున్న ప్రజెంట్ మూడ్‌ను షూటింగ్‌లో ఎలా మ్యాచ్ చేస్తుకున్నారు.. మీకు అన్పించిన ఛాలెంజ్ ఏంటి?**
ప్రతి సినిమాకు రెండు నెలలు వర్క్ షాప్ చేస్తాను.. క్యారెక్టర్ ఎలా ఉండాలి.. అనేవి కథలోని కొన్ని సీన్స్‌ను 5డి కెమేరాతో షూట్ చేస్తాం.. ఈ కథ పరంగా కొంత మంది పోలీసు కానిస్టేబుళ్లను పరిశీలించారు.. కొంతమందిని కలిశాను కూడ.. ఇలాంటివి కొంత మంది దర్శకులు ఎంక రేజ్ చేస్తారు. అలా వెంకట్ ప్రభు నాకు ఫ్రీడమ్ ఇచ్చారు.. పోలీసు కానిస్టేబుళ్లను కలిశాక వారి కష్టాలు విన్నాక నాకే ఇన్‌స్పైరింగ్‌గా అన్పించింది.. అందుకే వారి కథలు చెప్పాలనుకున్నా.

**యాక్షన్ సినిమాల్లో పోలీసు పాత్రల్లో మీకు ఎవరు ఫేవరేట్?**
ఘర్షణ ఆల్ టైం... ఇక ఇంటర్నేషనల్ పరంగా జేమ్స్ బాండ్ 007 సినిమాలు అంటే ఇష్టం.

**మానాడు సినిమా తర్వాత ఈ సినిమా అనుకున్నారా?**
వెంకట్ ప్రభు గారి మానాడు సినిమాకు ముందే కస్టడీ కథ ఓకే అయ్యింది.. ఈ కథ నాకు చాలా ఎక్సయిటింగ్‌గా అన్పించింది.. అందుకే చేశాను.

**వెంకట్ ప్రభు దర్శకత్వంలోసినిమా చేశాక ప్రేక్షకులు, ఎలా రెస్పాండ్ అవుతారని అన్పిస్తుంది?**
నేను సినిమాచూశా.. చాలా నమ్మకంతో ఉన్నా.. ఆడియెన్స్ ఎలా స్వీకరిస్తారో వారి తీర్పు ఫైనల్.. నేను చేసే ప్రతి సినిమా డిఫరెంట్‌గా ఉంటుంది. ఇలాంటి రోల్ నాకు కస్టడీలో వర్కవుట్ అయిందిఅనుకుంటా.. ఈసినిమా తర్వాత పూర్తి భిన్నమైన సినిమా చేయబోతున్నా.

**యాక్షన్ పార్ట్ చేసేటపుడు ఎటువంటి కేర్ తీసుకున్నారు?**
యాక్షన్ సీన్స్ చాలా నాచురల్‌గా ఉంటాయి.. ఫైట్ మాస్టర్లతో రిహార్సల్స్ చేశాక షూట్‌కు వెళ్లాం... పైకి ఎగిరే సన్నివేశాలు, అండర్ వాటర్ వంటి సీన్స్ వారితో చర్చించాక చేసినవే.. కస్టడీ ట్రైలర్ టీజర్‌లోఅది మీకు కన్పిస్తుంది.. మనం ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రేక్షకులు ఇట్టే పట్టేస్తారు.. అందుకే యాక్షన్ పార్ట్ చాలా కీలకం

**ఈ సినిమాలో.. మీరు ఏ పాత్ర చేస్తున్నారు?**
నేను కానిస్టేబుల్‌గా నటించా..నా పాత్ర పరంగా వెంకట్‌ప్రభుతారుచెప్పింది చెప్పినట్టు తీశారు.. పూర్తి న్యాయంచేశాను. ఎంజాయ్ చేస్తూ చేసిన పాత్ర ఇది.

**తెలుగు దర్శకులతో నటించారు. తమిళ దర్శకుడిలో మీకు గమనించిన వ్యత్యాసం ఏంటి?**
ఒక్కో దర్శకుడిది ఒక్కో శైలి... వెంకట్‌ప్రభు గారి స్క్రీన్‌ప్లే చాలా వెరైటీగా ఉంటుంది.. మానాడు అనే సినిమాలో చాలా కన్‌ఫ్యూజ్ పాయింట్‌ను తేలిగ్గా చూపించేవారు.. మెచ్యూర్డ్ డైరెక్టర్ .





న్యూ ఫొటోషూట్ కృతిసనోన్

# ఈసారి పెర్ఫామెన్స్ బద్ధలైపొద్ది

**'ఉస్తాద్ భగత్‌సింగ్' ఫస్ట్ గ్లింప్స్**



గబ్బర్ సింగ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత పవర్‌స్టార్ పవన్ కల్యాణ్, స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్ర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ఇప్పటికే మొదటి షెడ్యూల్ పూర్తయింది. అలాగే మ్యూజిక్ సిట్టింగ్స్ కూడ మొదల య్యాయి.. ఇక ఇపుడు ఈ సినిమా నుంచి మాసివ్ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసి అభిమానుల్లో ఉత్సాహం నింపారు మేకర్స్..ఈసారి కేవలం వినోదం మాత్రమే కాదు. అంటూ గబ్బర్ సింగ్‌ను మించి సంచలన విజయాన్ని అందుకోవటానికి పవన్ -హరీష్‌ల ద్వయం సిద్ధమవుతోంది.. కేవలం పవన కల్యాణ్ అభిమానులుమాత్రమే కాదు. తెలుగు సినీప్రేక్షకులు సైతం గబ్బర్ సింగ్ ప్రభంజనాన్ని అంత తేలికగా మర్చిపోలేరు. మే 11కే ఉస్తాద్ ఫస్ట్ గ్లింప్స్ విడుదలకావటం మరింత ప్రత్యేకంగా నిలిచింది. గురువారం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు.. సాయంత్రం ఈ ఫస్ట్ గ్లింప్స్ అభిమానుల అంచనాలకు మించిఉంది.. ఏ కాలమున దర్మమునకు హాని కలుగునో.. అధర్మము వృద్ధి నొందునో... ఆయా సమయములయందు ప్రతి యుగమునా అవతారము దాల్చుతున్నాను. అంటూ ఘంటసాల గాత్రంతో భగవద్గీతలని శ్లోకంతో గ్లింప్స్ ప్రారంభమైంది.. అభిమానుల సమక్షంలో పండగలా జరిగిన ఈ వేడులో పవన్ వీరాభిమాని సతీష్ కోట చేతులమీదుగా గ్లింప్స్‌ను విడుదల ఏశారు.. ఈసందర్భంగా దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడారు. గబ్బర్‌సింగ్ మన పదేళ్ల ఆకలి తీరిస్తే.. గబ్బర్‌సింగ్ నుంచి భగత్‌సింగ్ వరకు ఇది 11 ఏళ్ల ఆకలి అన్నారు. ఈ క్షణం కోసం 11 ఏళ్లుగా ఎదురుచూస్తున్నానని అన్నారు. అందుకే ఈ ఎగ్జయిట్‌మెంట్‌ని ఫ్యాన్స్‌తో పంచుకోవాలని మీ సమక్షంలో గ్లింప్స్‌ను విడుదల చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నిర్మాత నవీన్ యెర్నేని, దర్శకుడు దశరథ్, చంద్రమోహన్, నిర్మాత ఎస్‌కెఎన్ తదితరులు పాల్గొన్నారు..

# 'హ్యాపీ ఎండింగ్'..రిలీజ్‌కు రెడీ ...


యశ్‌పూరీ, అపూర్వరావు జంటగా రూపొందుతున్న చిత్రం హ్యాపీ ఎండింగ్.. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహిస్తునానరు. ఈచిత్రాన్ని హామ్స్ టెక్ ఫిల్మ్స్, సిల్లీ మాంక్స్ నిర్మించారు. త్వరలోనే విడుదలకు ముస్తాబవుతున్న హ్యాపీ ఎండింగ్ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది మూవీ టీం.. ఈ పోస్టర్‌ను చూడగానే ఆకట్టుకునేలా ఉంది.. టైటిల్ భిన్నంగా హీరో యశ్ కూర్చొని ఉండగా, వెనక గణపతి ఫొటో ఉంది.. ఒక మునీశ్వరడుతో పాటు విల్లునుఎక్కుపెట్టిన వ్యక్తి, విల్లు చేతబట్టి యుద్ధానికి వెళుతన్నాడా అనేలా మరోవ్యక్తి ఫొటోస్ కన్పిస్తుండగా, పోస్టర్‌లో ఏంటి బాబా శాపం ఇచ్చాడా.. అనే ట్యాగ్‌లైన్ ఆకట్టుకుంటోంది.. అన్ని వర్గాలకు నచ్చేలా ఉంటూనే యువతరాన్ని టార్గెట్ చేసుకుని రూపొందిన చిత్రమిది.. యష్ పూర్తి, అపూర్వ రావు, అజయ్ ఘోష్, విష్ణు ఓయ్, ఝాన్సీ, అనిత చౌదరి, హర్ష రోషన్,జియా శర్మ నటిస్తున్నారు.






# నాగశౌర్య 'రంగబలి' రిలీజ్ డేట్

యంగ్ అండ్‌ప్రామిసింగ్ హీరో నాగశౌర్య రంగబలి అనే ఆసక్తికరమైన ప్రాజెక్టు కోసం డెబ్యూ దర్శకుడు పవన్ బాసంశెట్టితో కలిసి పనిచేస్తున్నారు.. ఉగాది నాడు విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో, పల్లెటూరి నేపథ్యంలో సాగే కథతో రంగబలి ఫన్‌రైడ్‌గా ఉండబోతుందనే సూచనలను అందిస్తోంది.. విభిన్నమైన కాన్సెప్ట్‌లతో విభిన్నమైన చిత్రాలను తెరకెక్కిం చటంలో మంచి అభిరుచి ఉన్న ఎస్ఎల్‌వి సినిమాస్‌కు చెందిన సుధాకర్ చెరుకూరిఈచిత్రానిన అత యంత వైభవంగా నిర్మిస్తున్నారు. లేటెస్ట్ అప్‌డేట్ ఏంటంటే.. రంగబలి జూలై 7న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతోంది. నాగశౌర్య ట్రెండీ గెటప్‌లోకన్పిస్తున్న పోస్టర్ ద్వారా మేకర్స్ ఈ వార్తను అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాలో నాగశౌర్య విభిన్నమైన పాత్రలో నటిస్తున్నారు.. అందుకు ఆయన మేకోవర్ అయ్యా రు.. ఈచిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులు వివిధ క్రాఫ్ట్‌లలో పనిచేస్తున్నారు. ఈసినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. హీరోయిన్, ఇతర వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



# వైష్ణవ్‌తేజ్ మూవీకి మ్యూజిక్ డైరెక్టర్‌గా ప్రకాష్‌కమార్...



తెలుగులో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్,పంజా వైష్ణవ్‌తేజ, శ్రీలీల, జోజు జార్జ్, అపర్ణా దాస్ ప్రధానపాత్రలు పోషిస్తున్న పివి 104 (వర్కింగ్ టైటిల్)తో అలరిం చటానికి సిద్ధమవుతోంది... ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్న ఈచిత్రాన్ని శ్రీకరా స్టూడియోస్ సమర్పిస్తోంది.. శ్రీకాంత్ ఎన్.రెడ్డి ఈసినిమాతో రచయితగా, దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై రోజురోజుకీ అంచనాలు పెరిగిపోతున్నాయి.. చిత్ర తారాగణంలోలేటెస్ట్ సెన్సేషనల్ టాలెంట్ శ్రీలీలతోపాటు, ప్రతిభగల నటీనటులు జోజు జార్జ్, అపర్ణాదాస్ చేరటంతో సినిమాపై అంచనాలు రెట్టింపయ్యాయి.. తన తొలి చిత్రం ఉప్పెనతో సంచలన విజయం అందుకున్న వైష్ణవ్‌తేజ్ విభిన్నమైన జోనర్‌లను ఎంచుకుంటున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు జివి ప్రకాష్‌కుమార్ రంగంలోకి దిగుతున్నారు.. ఈచిత్రానికి ఆయన సంగీతం అందించబోతున్నట్టు తాజాగా ప్రకటించారు. ఈచిత్రం అల్బమ్ కచ్చితంగా మరో పెద్ద చార్ట్‌బస్టర్ కానుందని యూనిట్ చెబుతోంది..

# 'మళ్లీ పెళ్లి' ట్రైలర్ రిలీజ్

'నవరసరాయ' డాక్టర్ నరేష్ వికె, పవిత్ర లోకేష్‌తో కలిసి మెగా మేకర్ ఎంఎస్ రాజు దర్శకత్వంలో చేసిన గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి. మే 26న థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమైంది... విలక్షణమైన కథాంశంతో తొలిసారిగా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈచిత్రాన్ని విజయ కృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా నిర్మిస్తున్నారు. సినిమా టీజర్‌తోపాటు పాటలకు మంచిస్పందన వచ్చింది. గురువారం ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్ ఎలా ఉందంటే.. మూడు ప్రధాన పాత్రలను పరిచయంచేసేలా టీజర్ ఉంది.. ట్రైలర్ కథాంశాన్ని వెల్లడిస్తోంది. నరేష్ తన సహనటి పవిత్రా లోకేష్‌లో నిజమైన ప్రేమను తెలుసుకున్న సూపర్‌స్టార్., తోటి వ్యక్తికి కూడ చక్కటి భావాలు ఉన్నాయని గ్రహిస్తాడు.. ఇద్దరికీ అప్పటికే పెళ్లి అయింది మరియు పవిత్ర లోకేష్ నరేష్ పట్ల తన భావాలను దాచటానికి ప్రయత్నిస్తుంది.. నరేష్ మాజీ భార్య వనిత విజయ్‌కుమార్ మీడియాను ఆశ్రయించటంతో విషయాలు గందరగోళంగా మారాయి. కథాంశం చాలా ఆసక్తిని కలిగిస్తుంది మరియు కథనం మరింత ఆకర్షణీయంగా ఉంది. నరేష్, పవిత్ర లోకేష్‌పాత్రలను ఎంఎస్ రాజు ఆసక్తికంగా డిజైన్ చేశారు.. సూపర్‌స్టార్ పాత్రలోనరేష్ బాగా కన్పించారు.. పవిత్ర లోకేష్ తన పాత్రను సమర్ధవంతంగా పోషించారు.. మరికొందరు తమ తమ పాత్రల్లో కన్విన్సింగ్‌గా కన్పించారు.. ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ, నాకు ఊహ తెలినప్పటి నుంచి విజయనిర్మలగారు, కృష్ణగారు



దేవుళ్లు, వారి మేకప్ చైర్‌లో కూర్చుని పండంటికాపురంకు మేకప్ వేసుకున్నానని అన్నారు. నటుడిని, కావాలనేది నా కోరిక, అలా నేను బాలనటుడిగా నటించిన పండంటి కాపురం 1972లో రిలీజ్ అయింది.. ఎస్వీ రంగారావు, వంటి హేమాహేమీల మధ్య నటించానని అన్నారు. 1973లో నాతో అమ్మగారు ఆలోచనలను పంచుకున్నారు. అందుకే ఆ బ్యానర్ విలువ తెలుసు.. ఇక మూడేళ్ల నాటి నుంచి ఎంఎస్ రాజుగారితో ట్రావెల్ అవుతున్నానని అన్నారు. రెబల్ కథతో సినిమా చేయాలనుకున్నా ఈ సినిమా కథ గురించి ఆలోచిస్తుండగా విజయలక్ష్మిమూవీస్ మరలా ప్రారంభించటానికి అద్భుతమైన కాన్సెప్ట్ కుదిరింది అన్పించింది.. అందుకే చేశామన్నారు. నటి పవిత్ర లోకేష్ మాట్లాడుతూ, విజయకృష్ణ ఫిలింస్ బ్యానర్‌లో సినిమాలు ప్రేక్షకులు ఎంజాయ్ చేసేలా ఉంటాయన్నారు. ఎంఎస్ రాజు మాట్లాడుతూ, ఈసినిమా థామ్ ఏంటంటే.. ఫస్టాఫ్ కంటే సెకండాఫ్ బాగుండాలి. .అది సినిమాకే కాదు జీవితం కూడ అలాగే ఉండాలని అనుకుంటాం... ఇది ప్రపంచ సమస్య దీనిపైనే సినిమా తీయాలనుకుని చేసిందే మళ్లీ పెళ్లి అని అన్నారు.. జయసుధ,శరత్‌బాబు కీలకపాత్రలు పోషిస్తున్నారు... .ఈచిత్రంలో వనిత విజయకుమార్, అనన్య నాగళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం, యుక్త, ప్రవీణ్ యండమూరి, మదు తదితరులు నటిస్తున్నారు.. సినిమా ఎమోషన్స్‌తోపాటు వినోదం మరియు ఇతర అంశాలతో కూడి ఉంటుంది ట్రైలర్‌ను బట్టి తెలుస్తోంది.. ఈ వీడియో కుటుంబ సభ్యులన విశేషంగా ఆకట్టుకుంటోంది..

# వేసవిలో అండర్ ఆర్మ్స్ జాగ్రత్తలు

బయటికి కనిపించే శరీర భాగాలపై పెట్టిన శ్రద్ధ.. దుస్తుల లోపల దాగుండే భాగాలపై పెట్టం. చంకల విషయంలోనూ ఇలాంటి నిర్లక్ష్యమే చేస్తుంటారు చాలామంది. దీంతో ఆ



భాగంలో నల్లగా, గరుకుగా తయారవుతుంది. వేసవిలో చెమట కారణంగా ఈ సమస్య మరింత పెరుగుతుంది. తద్వారా అక్కడ పిహెచ్ స్థాయిలు లోపించి.. పలు రకాల ఇన్ఫెక్షన్లు, దుర్వాసనకు దారితీస్తుందంటున్నారు నిపుణులు. అందుకే ఈ కాలంలో చంకల విషయంలో మరింత జాగ్రత్త వహించాలంటున్నారు. మరి, వేసవి వేడిని తట్టుఉంటూ ఆ భాగం తాజాగా, మృదువుగా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు. అవేంటో తెలుసుకుందాం..

- సాధారణంగా చర్మంలో పిహెచ్ స్థాయిలు 5.4-5.9 మధ్యలో ఉండాలి. కానీ చంకల కింద ఈ స్థాయిలు 6.5గా ఉంటాయి. దీన్ని అదుపు చేసుకోవాలంటే. ఆ ప్రదేశంలో తరచూ మాయిశ్చరైజర్ రాసుకోవాలంటున్నారు నిపుణులు. దీని వల్ల ఆ భాగం తేమగా, మృదువుగానూ మారుతుంది. చంకల కింద అవాంఛితం రోమాల్ని ఎప్పటికప్పుడు తొలగించుకోవడం మంచిది. తద్వారా ఆ భాగంలో బ్యాక్టీరియా పెరగకుండా జాగ్రత్త పడచ్చు. అలాగే వెంట్రుకలు పెరిగిన దిశలోనే షేవ్ చేసుకోవడం మర్చిపోవద్దు.



- చంకల కింద భాగం నిర్లక్ష్యం చేయడం వల్ల. అక్కడ మృతకణాలు ఎక్కువగా ఏర్పడు అవకాశం ఉటుంది. వీటిని తొలగించుకోవాలంటే లూఫా చక్కటి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో స్నానం చేసేటప్పుడు చర్మాన్ని లూఫాతో ఎలాగైతే రుద్దుకుంటామో.. అదే విధంగా చంకల్నీ రోజూ శుభ్రం చేసుకోవడం మంచిది.
- మనం సాధారణ చర్మ ఛాయతో పోల్చితే చంకల కింద చర్మం కాస్త నల్లగా ఉంటుంది. ఈ సమస్యను దూరం చేసుకొని ఆ భాగాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా మార్చాలంటే పాలు శెనగపిండి, చక్కెర-నిమ్మరసం, కలబంద గుజ్జు.. వంటి పదార్థాలతో తయారుచేసిన స్క్రబ్స్‌ని ఉపయోగించడం వల్ల ఫలితం ఉంటుంది.
- ఈ వేసవిలో చెమట వల్ల కూడా ఆ భాగంలో పలు చర్మ సమస్యలు తలెత్తుంటాయి. కాబట్టి విపరీతమైన చెమట సమస్య ఉన్నవారు. వాటి పడేసే 'అండర్ ఆర్మ్ స్వెట్ ప్యాడ్స్'ని ఉపయోగించడం మంచిది. ఇవి చెమటను పీల్చుకొని ఆ భాగాన్ని పొడిగా ఉంచుతాయి.
- ఈ కాలంలో చెమట వాసన రాకుండా ఉండడానికి చంకల కింద పెర్‌ఫ్యూమ్స్ స్ప్రే చేసుకోవడం తెలిసిందే! అయితే కొంతమంది మరీ ఎక్కువగా వీటిని వాడుతుం టారు. తద్వారా వాటిలోని రసాయనాలు అక్కడి చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. కాబట్టి తక్కువ మొత్తంలో అది కూడా పారాబెన్స్, థాలేట్స్, సల్ఫేట్స్, వంటి రసాయనాలు లేనివి ఎంచుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.
- సాధారణ చర్మంపై చేరిన మలినాల్ని తొలగించుకోవడానికి ప్యాక్స్ /మాస్కులు ఎలగైతే వాడుతుంటామో. చంకల్నీ అదే విధంగా వారాని కోసారి డీటాక్స్ చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో టేబుల్ స్పూన్ ముల్తానీ మట్టి, రెండు టీస్పూన్ల నీళ్లు, ఒక టీస్పూన్ యాపిల్ సిడార్ వెనిగర్.. ఈ మూడు పదార్థాలు కలిపి తయారుచేసిన మాస్క్‌ని ఆ భాగంలో అప్లై చేయాలి. ఇరవై నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటిలో కడిగేసు కోవాలి. ఫలితంగా చంకల కింద చర్మం ఆరోగ్యంగా, మృదువుగా మారుతుంది. ❑

# గ్రామాల్లోని ఔత్సాహికులకు శిక్షణ..



**అదొక మారుమూల పల్లె. అన్నీ వ్యవసాయ కుటుంబాలే. కానీ వాతావరణంలో మార్పు, చీడపీడల సమస్యలతో పంటలు కరవయ్యాయి. అరకొరగా పండినా.. ధర పలికేది కాదు. కుటుంబాన్ని పోషించడానికీ కష్టపడుతుండే వారు. ఈ నేపథ్యంలో సీమ భర్తతో కలిసి చేసిన ఆలోచన ఎంతోమందికి ఉపాధినిస్తోంది. ఆ కథేంటో తెలుసుకుందాం.**

'మాది కేరళలో పూచక్కల్ అనే కుగ్రామం. వ్యవసాయ కుటుంబం. కొన్నేళ్లుగా సాగు నష్టాలతోనే జీవితం సాగిపోతోంది. రకరకాల తెగుళ్లు.. వాతావరణ అనుకూలతా లేదు. పండిన పంటకి సరైన ధర పలికేది కాదు. చేతిలో పనిలేక, డబ్బొచ్చే మార్గం తెలీక జనం నానా అగచాట్లు పడటం గమనించా. ఈ సమస్యకు పరిష్కారం తయారీ' అని గుర్తుచేసుకుం టారు సీమ. ఆలోచన వచ్చిందే తడవు.. సబ్బుల తయారీ గురించి ఓ చిన్న పాటి పరిశోధనే చేశారు. అవగా హన వచ్చాక దాచుకున్న డుబ్బులన్నీ పోగేసి ఇంట్లోనే వీటి తయారీ మొదలుపెట్టారు. మొదట సన్నిహితులూ, స్నేహితులకు ఈ సబ్బులను ఇచ్చి వారిచేత వాడించారు. ఆపై దగ్గర్లోని సూపర్ మార్కెట్లకూ అందించారు. ఈ సహజ ఉత్పత్తులకు మంచి ఆదరణ లభించడంతో ఆర్డర్లు వరుసకట్టాయి. 'మా ప్రయోగం ఫలించి తయారీకి అవసరమైన ముడిసరకు సేకరణ, అమ్మకాలతో వచ్చిన ఆదాయం చూశాక ఇది మరెందరికో ఉపాధి కల్పిస్తుందనే నమ్మకం కలిగింది. దాంతో 'గ్రామ హోమ్‌కేర్' పేరుతో తయారీ విస్తృతం చేశాం అంటారామె. మావన్నీ సహజ వనరులతో కూడిన పర్యావరణహిత ఉత్పత్తులే కావడంతో ఆదరణ పెరిగింది. హెర్బల్ సోపులు, షాంపూలూ, ముల్తానీ మట్టి, స్క్రబ్ లాంటివే కాకుండా టవళ్లని నేయడం మొదలు పెట్టాం. రసాయనాలు వాడం, ప్యాకింగుకు కూడా రీసైకిల్ చేసిన కాగితాన్నే వాడతాం. కొబ్బరినూనె, ఎర్రచందనం, ఆముదం, కొబ్బరిపాలు, మేకపాలు, తేనె, అలోవెరా, పెసలు, పసుపు.. ఉపయోగిస్తాం. వీటితో చర్మం సురక్షితంగా ఉండటమే కాదు, నునుపు దేలుతుంది. అనారోగ్యాలు తలెత్తవు. నేల తల్లినీ కాలుష్యాలకు దూరంగా ఉంచినట్లవుతుంది.



**శిక్షణ ఇప్పించి...** సౌందర్య ఉత్పత్తుల తయారీ కోసం గ్రామంలోని ఔత్సాహికులకు శిక్షణ ఇప్పించి.. ఆ తర్వాతే వారికి పనులు అప్పగించడం మొదలు పెట్టారు. 'తులసి, శీకాయ, మేకపాలు, పెసలు, దాల్చినచెక్క.. వంటి అనేక రకాల సబ్బులను తయారు చేస్తున్నాం. ప్రస్తుతం కంపెనీ టర్నోవర్ రూ.22 లక్షలు, ఎక్కువమమదికి ఆసరా కల్పించాలన్న ఉద్దేశంతో నోట్‌బుక్ బ్యాంకులు, రీసైక్లింగ్ ప్రాజెక్టులు వంటివీ తీసుకుని గ్రామస్థులకు ఉపాధి కల్పి స్తున్నాం. ఈ పనుల వల్ల ఆదాయం పొందు తున్న వారిలో ఎక్కువమంది మహిళలే అంటారు సీమ. ఈ కార్యక్రమాల వల్ల ఎన్నో కుటుంబాల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయి. పిల్లలు చదువుకుంటు న్నారు. జీవనశైలి మారింది. ఇది మాత్రమే కాదు.. సీమ నెలకొల్పిన 'గ్రామ ఫార్మ్ స్టే' టూరిజం ప్రాజెక్ట్‌కు తాజాగా కేరళ ప్రభుత్వ ఆమోదం లభిం చింది. పర్యటకులకు ఇంటి భోజనం. సైకిల్ రైడ్స్, కాలువ విహారాలు, పల్లె పట్టున నడక లాంటి సరదా కాలక్షేపాలు ఇందులో ఉన్నాయి. ❑

# కళ్లకి.. ఏ క్రీమ్?

**అందంలో కళ్లదీ ప్రధాన పాత్రే. అందుకే స్కిన్ కేర్ రొటీన్‌లో ఐ క్రీమ్ కూడా తప్పనిసరి అయ్యింది. మరి అది మీ అవసరాలకు తగినదేనా? సరిచూసుకోండి.**

- కళ్ల కింద నల్లని వలయాలు.. మనలో చాలామంది సమస్యే. లేత రంగు చర్మం ఉన్నవారికి ఇది మరీ ఎక్కువగా కనిపిస్తుం టుంది. నిద్రలేమి, కొన్ని రకాల అలర్జీలు ఇందుకు ప్రధాన కారణాలు. దీనికి కెఫిన్, విటమిన్ సి గుణాలున్న వాటిని ఎంచుకోవాలి. కెఫిన్ కళ్లకింది రక్తనాళాల వాపును తగ్గిస్తే.. విటమిన్ సి మెరుపును అందిస్తుంది.
- అలసిపోవడం, గంటల తరబడి నీరు తాగకపోవడం వంటివి కళ్ల ఉబ్బినట్లుగా చేస్తాయి. ఇలాంటివాళ్ల యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వాటిని ఎంచుకోవడం మంచిది. గట్టి క్రీమ్ తరహావి కాకుండా జెల్ లేదా నీటి ఆధారిత మైన వాటిని ఎంచు కోవాలి. మసాజర్‌ను వాడితే ఇంకా మంచిది.
- కళ్లకింద ఎర్రబడటం, చిన్న దద్దుర్లు వంటివి అక్కడి చర్మం పొడిబారడం కారణంగా వస్తాయి. నూనె గ్రంథులు కుచించుకుపోవడం వల్ల ఇలా అవుతుంది. గ్లిజరిన్, హ్యాలురోనిక్ ఆసిడ్ ఉన్నవాటిని ఎంచుకోవాలి. ఇవి ఆ సున్నిత చర్మానికి కావాల్సిన తేమను అందిస్తాయి.
- ముఖంపై ముడతలు ముందు కనిపించేది కళ్ల దగ్గరే! మన ముఖకవళికలు, ఎండ ప్రభావం, కొల్లాజెన్ తగ్గడం.. ఇలా దీనికి బోలెడు కారణాలున్నాయి. పరిష్కారంగా రెటినాల్ ఉన్నవి ఎంచుకుంటే సరి. ఇది కొత్త చర్మ కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ❑



## చెలి చిట్కా

దుస్తుల మీద టమాటా సాస్ పడితే.. ఆ ప్రాంతంలో గ్లిజరిన్, సబ్బు నీళ్ల చల్లి గంటయ్యాక రుద్ది ఉతికితే మరకలు మాయం. ❑



# సోంప్ షర్బత్

**వేసవి తాపం నుంచి ఉప శమనం పొందేందుకు మజ్జిగ, నిమ్మరసం తాగుతాం. ఒకంటికి చల్లదనన్ని అందించే** సోంప్ షెర్బత్ మలినాలను కూడా తొలగిస్తుంది. ఈ స్పెషల్ షెర్బత్ తయారీని న్యూట్రిషనిస్ట్ మున్మున్ గనేరివాల్ వివరిస్తున్నారిలా..



**కావలసినవి:** సోంప్ గింజలు - పావు కప్పు, నల్లని ఎండుద్రాక్ష-టేబుల్ స్పూన్, వైట్‌రాక్ షుగర్-రెండు టేబుల్ స్పూన్లు. నీళ్ల - రెండు కప్పులు (కావాలనుకుంటే నిమ్మరసం-టేబుల్‌స్పూన్).

**తయారీ విధానం :** ముందుగా సోంప్ గింజలు మెత్తని పొడిలా చేసుకోవాలి. సోంప్ పొడిని రెండు లేదా మూడు గంటలు నీటిలో నానబెట్టాలి. నల్లఎండుద్రాక్షను విడిగా నీటిలో రెండు గంటలు నానబెట్టాలి. ఇప్పుడు వైట్‌రాక్ షగర్‌ను మిక్సీలో పొడి చేసుకోవాలి. సోంప్ పొడి బాగా నానిన తరువాత నీటిని ఒక పాత్రలోకి వడబోయాలి. నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షను మిక్సీ పట్టి, సోంప్ నీళ్లున్న పాత్రలో వేయాలి. ఇప్పుడు చక్కెర పొడి వేసి బాగా కలిఇతే టస్టీసోంప్ షెర్బత్ రెడీ. చుక్క నిమ్మరసం కలిపి కూడా తాగొచ్చు. ❑

# బరువు ఎప్పుడూ ఒకేలా ..

ఎత్తుకు తగిన బరువే ఉన్నా ఎక్కడ బరువు పెరుగుతావో అనే ఆందోళనలో కొందరు ఉంటారు. తగిన బరువున్నా దాన్ని పెరగకుండా కూడా సవాలే. కొన్ని అలవాట్లను పాటిస్తే బరువు పెరగకుండా జాగ్రత్త పడొచ్చంటున్నారు నిపుణులు.

**ఎనిమిది తర్వాత :** రాత్రి 8 తర్వాత ఆహారాన్ని తీసుకోకూడదు. రాత్రిపూట శరీరం వ్యర్థాలను తొలగించే ప్రయత్నంలో ఉంటుంది. అలాగే కొత్త కణాల ఉత్పత్తీ జరుగుతుంది. ఆ సమయానికి జీర్ణవ్యవస్థ విధులు ముగించుకుని ఉంటేనే ఇవన్నీ వీలవుతాయి. అందుకే రాత్రి ఎనిమిది గంటల్లోపే భోజనం ముగిస్తే అది రెండుగంటల్లోపు జీర్ణమవుతుంది. అలాకాకుండా ఆలస్యంగా, ఎక్కువ మోతాదులో తినడంతో జీవక్రియలకు అంతరాయం కలుగుతుంది. అధికబరువు సమస్య ఎదురవుతుంది.



చక్కెర : ఆహారంలో చక్కెరను తగ్గించుకోండి. పోషక విలువలు, కెలోరీలు లేని చక్కెర అధిక బరువుకు కారణమవుతుంది. ప్రాసెస్డ్ ఫుడ్, బర్గర్లు, పిజా, సమోసా, చిప్స్, కప్ న్యూడిల్స్, వేపుళ్లు, నూనె ఎక్కువగా ఉండే ఆహారానికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. వీటిలో అధికస్థాయి సోడియం, చక్కెర, కొవ్వు వంటివి అనారోగ్యానికి దారి తీస్తాయి. శరీరం బరువు ఎప్పుడూ ఒకేలా ఉండాలంటే ఈ నియమాన్ని తప్పక పాటించాలి. అలాగే వెజిటబుల్, రిఫైన్డ్ నూనెల వాడకానికి దూరంగా ఉండటం మేలు. వీటికి బదులుగా నెయ్యి, ఆవనూనె, ఆలివ్ నూనె వంటివి ఎంచుకోవాలి. శరీరానికి తగినంత నీరు అందేలా నిమ్మరసం, కొబ్బరినీళ్లు, తాజా పండ్లరసం, సూప్స్ వంటివి తీసుకుంటే మంచిది. ❑

# శారదామాత

శారదా.. పిలిచారు పరమహంస. సనాతన వేదాన్ని అతి సులభ భాషలో శిష్యులకు బోధించిన ఆ గొంతు కీచుగా పలుకుతోంది. అలౌకిక ఆధ్యాత్మిక భావనలను అందరికీ పంచిన ఆ కంఠం భరించలేనంత నొప్పితో తడబడుతోంది. అసాధారణ సాధనలకు ఆలవాలమైన ఆ శరీరం బలహీనంగా మారి చూసేవారికి వేదన కలిగిస్తోంది. పక్కన ఉన్న శిష్యులు దీనంగా ఆయనవైపు చూస్తున్నారు. 'ఏవైనా చెప్పదలుచుకుంటున్నారా? చెప్పండి' శారదమ్మ అడిగింది అనునయంగా.. నేనే అన్నీ చేయాలా? నువ్వు ఏమీ చేయవా? సూటిగా ఉన్న పరమహంస మాటలకు ఏం సమాధానం చెప్పాలో ఆమెకు అర్థం కాలేదు. నేనొక స్త్రీని.. ఏం చేయగలను? మీ చరణదాసిగా మీ గాఢమైన భావాలను పంచుకున్నా, మీ బాధ్యతలను పంచుకునేంత శక్తి నాకెక్కడిది? ఒక్కో మాటా కూడదీసుకుని పలికారామె. అప్పుడు పరమహంస.. శారదా.. నువ్వు చేయాలి.. నువ్వే చేయాలి.. ఎవరు చెప్పారు స్త్రీ ఏమీ చేయలదే. అనంతశక్తి నిలయమైన నీకున్నా నా కర్తవ్యాన్ని కొనసాగించే సమర్థులు కనిపించడం లేదు. అచంచల దీక్ష ఉన్న నీకన్నా భారత దేశ సేవా సైన్యానికి దిశానిర్దేశం చేయగలిగే వారు కనిపించడం లేదు నీకు గుర్తుందా.. నన్ను పెళ్లి చేసుకుని మీ స్వగ్రామం జయరాంబాటి నుంచి నా దగ్గరకు వచ్చావు నేను నిన్ను నేను అడిగాను. 'నన్నీ సంసారంలోకి దించడానికి వచ్చావా?' అని అందుకు నువ్వు చెప్పిన సమాధానం.. 'మీరు ఎంచుకున్న పారమార్థిక మార్గంలో సహకరించ డానికి వచ్చాను' అని అప్పుడే నువ్వు నా అర్ధాంగిని మాత్రమే కాదు.. ఆధ్యాత్మిక ఆత్మీయురాలివి కూడా అయ్యావు. నేను అంతుతెలియని సాధనలో ఉండే నువ్వు చేసిన సేవలు ఎన్నని చెప్పేది. అందుకేనేమో నీలో నాకు ఆ జగన్మాత కనిపించేది. ఎన్నో సార్లు నువ్వు త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చావు. 'వివేకానంద, బ్రహ్మానందతో పాటు శిష్యులందరూ నవ యువకులు, నిష్కళంకరమైనవాళ్లు, భావిభారత భాగ్య విధాతలు వాళ్లు. నేను వెళ్లిపోయే సమయం ఆసన్న మైందని నాకు తెలుస్తోంది. ఇకపై ఆ చిన్నారుల బాధ్యత నీదే. వారిలో జ్వాజ్వల్యమానంగా వెలుగుతున్న జ్ఞాన జ్యోతులకు ఇక నువ్వే ప్రాణవాయువువి. వారిని కాపాడి నట్లుగానే వారిలోని అద్భుత ఆధ్యాత్మిక భావనలనూ కాపాడు. వారికి అమ్మగా అన్నం పెట్టుగురువుగా జ్ఞానాన్ని పెట్టు. ఇక నువ్వే వారికి దిక్సూచివి. ఆ రోజు తన భార్య శారదా మాతకు రామకృష్ణ పరమహంస అప్పగించిన ఆ బాధ్యత భారతీయ ఆధ్యాత్మికతకు దారి దీపమైంది. ఆమె ఆశీస్సులతో, బోధనలతో ఎదిగిన శిష్యులు అఖండ సేవా సేనకు నాయ కులయ్యారు. దీనజన బాంధవులయ్యారు. సనాతన విలువలకు ఆయువు పట్టుగా నిలిచారు. ఆధ్యాత్మికవేత్తగా పరమహంస శిఖరసమానంగా నిలిస్తే..అమ్మగా అనురాగమూర్తిగా ఆయన భార్య శారదామాత సరిజోడిగా నిలిచారు. ❑



ఆధ్యాత్మికం

# చిన్నారుల ఊహాశక్తిని పెంచేలా..

**పిల్లల్లో కొత్తగా ఆలోచించే విధానాన్ని, ఊహాశక్తిని పెంచాలంటే ఎక్కువగా కథల పుస్తకాలు చదవడం నేర్పించాలంటున్నారు మానసిక నిపుణులు.**



**ప్రతిరోజూ..** ఏదో ఒక సమయంలో కథలు చదివించడం చిన్నప్పటి నుంచి నేర్పాలి. అదొక పనిలా కాకుండా సరదాగా కథలవైపు వారికి ఆసక్తి కలిగించాలి. వారెదుట కథల గురించి మాట్లాడుకోవాలి. సాహసోపేత లేదా నీతి కథాంశాలపై చర్చలు జరపాలి. వీలైతే పిల్లల స్నేహి తులను కూడా ఆహ్వానించి అందర్నీ కూర్చోబెట్టి కథ చదివి వినిపించాలి. మధ్యలో ప్రశ్నలు వేయాలి. ఆ పాత్రల గురించి అభిప్రాయాన్ని అడుగుతూ.. కథా నాయకుడి పాత్రలో వారినే ఊహిస్తున్నట్లు చెప్పాలి. అది వారిని ఊహ ప్రపంచంలోకి విహారింపచేస్తుంది.

**వరుసగా..** ఒకే కథ అయితే త్వరగా పూర్తవుతుంది. అందుకే సిరీస్‌ను పరిచయం చేయాలి. భాగాల కథను మధ్యలో ఆపలేదు. ఆ తర్వాత ఏం జరుగుతుందనే ఉత్సుకతతో అవన్నీ చదవడం కొనసాగిస్తారు. దీంతో పఠనాసక్తి పెరుగుతుంది. చదవడంలో వారేదైనా కఠిన పదాలతో ఇబ్బంది పడుతుంటే గుర్తించి చేయూతనివ్వాలి.

**పలుసార్లు :** నచ్చిన కథనపై ఆసక్తిని పెంచుతుంది. అంతేకాదు.. పాత్రలు, పదాలు, కథనశైలి వంటివన్నీ గుర్తుండి, జ్ఞాపక శక్తి పెరుగుతుంది. దాంతోపాటు వారికిష్టమైన కథ పూర్తయిన తర్వాత మీరు చదవలేదని చెప్పి, కథ చెప్పమని అడగాలి.ఇది వారిని మంచి స్టోరీ టెల్లర్‌గా మారుస్తుంది.


**గ్రంథాలయం ..** దగ్గరలోని గ్రంథాలయాన్ని ఎంపిక చేసి అందులో పిల్లలను చేర్చాలి. ఇష్టమైన వాటిని ఎంచుకునే స్వేచ్ఛనివ్వాలి. అక్కడ పలువురు రచయితల కథలు పరిచయమవుతాయి. పిల్లలను బుక్ క్లబ్స్ ఏర్పాటు చేసుకోమని ప్రోత్సహించాలి. స్నేహితులతో కలిసి కథల గురించి చర్చించుకోవడం, కొత్త పుస్తకాలపై అవగాహన పెంచుకోవడం అలవడుతుంది. ఇవన్నీ చిన్నారుల్లో ఊహాశక్తిని పెంచి కొత్తగా ఆలోచించే సృజనాత్మకతను అందిస్తాయి. ❑

# పుల్లటి పెరుగుతో ..

ఎన్ని కూరలున్నా.. చివరి ముద్ద పెరుగుతో తింటే మరో సంతృప్తి. అయితే ఈ పెరుగు అప్పుడప్పుడూ పులుపెక్కుతుంది. దాన్నేం చేద్దాం..

ఢోక్లా సరిగా పొంగడం లేదా.. కావాల్సిన పదార్థాలు కలిపే సమయంలో పుల్లటి పెరుగు, సెనగపిండిని 2.1 నిష్పత్తిలో కలపండి. చక్కగా పొంగడమే కాకుండా అద్భుతమైన రుచి.

2. ఇళ్లలో రోటి పచ్చళ్ల సర్వసాధారణం. పచ్చిమిర్చి, వెల్లుల్లి మిశ్రమానికి కాస్త పుల్లని పెరుగూ జత చేయండి. ఆహా అనిపించే చట్నీ సిద్ధం. అయితే పెరుగు మరీ పలుచగా/చిక్కగా ఉండకుండా చూసుకోవాలి.



3. దోశలకు నానబెట్టిన బియ్యంలో కాస్త పుల్లటి పెరు, కాసిన్ని మెంతులు వేసి మూడు గంటలు పక్కన పెట్టండి. రుబ్బాక.. మరికాస్త పెరుగు జత చేస్తే.. దోశలు కరకరలాడుతూ మరింత రుచిగా వస్తాయి. ❑

# ప్లేఆఫ్ ఛాన్స్ ఆ నాలుగు జట్లకే!



## మలిదశకు చేరుకున్న ఐపిఎల్ 2023సీజన్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్ కీలకదశకు చేరింది. గ్రూపుదశ ముగింపునకు వస్తున్నా ప్లే ఆఫ్స్‌కు చేరేజట్ల విషయంలో ఒక క్లారిటీరాలేదు. ఢిల్లీకేపిటల్స్ మినహా ఇతర తొమ్మిదిజట్లు ఇంకా ప్లే ఆఫ్స్ రేసులోనే ఉన్నాయి. దీనితోగ్రూప్‌స్టేజ్‌లో చివరిమ్యాచ్‌లు మరింత రసవత్తరంగా సాగుతున్నాయి. ఇపుడు ఒత్తిడికి తలొగ్గకుండా గెలిచిన జట్లే ముందుకు వెళతాయి. తొమ్మిదిజట్లు ప్లేఆఫ్స్ రేసులో ఉన్నా కొన్ని జట్లకు ప్లే ఆఫ్స్ ఛాన్స్ మరింత ఎక్కువ ఉనానయి. డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్‌కింగ్స్ జట్లు ప్లేఆఫ్స్ చేరడం ఖాయమైనట్లే. ఇప్పటికే 16 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ మరో మ్యాచ్‌గెలిస్తే ప్లేఆఫ్స్‌కు చేరుతుంది. అలాగే ఢిల్లీపై విజయంతో 15 పాయింట్లతో రెండోస్థానంలో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ మరో మ్యాచ్ గెలిస్తేచాలు ప్లేఆఫ్స్ చేరుతుంది. ధోనీ సేన మలిదశకు చేరుకునే అవకాశాలు 98శాతం ఉన్నాయి. అదేసమయంలో క్వాలిఫయర్ వన్‌కు అర్హత సాధించేఛాన్స్‌లు 70శాతంవరకూ ఉన్నాయి. క్వాలిఫయర్‌లో గెలిచినజట్టు నేరుగా ఫైనల్ చేరుతుంది. ఓడినజట్టు ఫైనల్‌చేరడానికి ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టుతో నాకౌట్‌మ్యాచ్ ఆడాలి. ఆర్సీబీపై విజయం సాధించిన ముంబయి ఇండియనన్స పాయింటన లపట్టికలో మూడోస్థానంలోకి రావడమేకాకుండాప్లేఆఫ్స్ ఛాన్స్‌ను మెరుగుపరుచుకుంది. 11 మ్యాచ్‌ల్లో 12 పాయింట్లను ఖాతాలో వేసుకున్న రోహిత్‌సేన మిగిలినమూడు మ్యాచ్‌ల్లో గెలిస్తే నాకౌట్‌కు చేరుతుంది. రెండింట గెలిస్తే మాత్రం భారీ విజయాలుసాధించాలి. ముంబయికి ప్లేఆఫ్స్ 61శాతం ఉంటే ముంబయిక్వాలిఫయర్ వన్ ఆడే ఛాన్స్ 16 శాతం మాత్రమే.ఇక లక్నోసూపర్‌జెయింట్స్ పరంగాచూస్తే జట్టుఖాతాలో 11పాయింట్లు ఉన్నాయి.చెన్నైతోజరిగిన మ్యాచ్‌వర్షంవల్ల రద్దు కావడంతో లక్నోకు కలిసొచ్చింది. గుజరాత్‌చేతిలో 56 పరుగుల తేడాతో ఓడినా జట్టు ఇప్పటికీ ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో ఉంది. ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు 44% ఉన్నాయి. సూపర్‌జెయింట్స్ తదుపరిదశకు చేరుకోవాలంటే మిగిలినమూడు మ్యాచ్‌ల్లోనూ కచ్చితంగా గెలవాల్సి ఉంటుంది. లేదంటే ఇతర జట్ల ఫలితాలకోసం ఎదురుచూడాలి. ఇక రాజస్థాన్‌రాయల్స్‌కు ప్లేఆఫ్‌ఛాన్స్‌లు 25శాతంమాత్రమే. చివరిమూడు మ్యాచ్‌లు కోల్‌కత్తా, ఆర్సీబీ, పంజాబ్‌కింగ్స్‌తో ఆడుతున్న రాజస్థాన్ ఈమూడు గెలిస్తేనే అర్హత సాధిస్తుంది. ఇక కోల్‌కత్తాజట్టుకు ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు 23శాతం మాత్రమే ఉన్నాయి. రాజస్థాన్‌పై మ్యాచ్ గెలిచి తీరాలి. తర్వాత చెన్నై లక్నోలను సైతం గెలవాల్సి ఉంటుంది. కోహ్లీకెప్టెన్సీలోని ఆర్సీబీ జట్టుకు ప్లేఆఫ్స్ అవకాశాలు 22శాతమే ఉన్నాయి. రాజస్థాన్, హైదరాబాద్, గుజరాత్‌జట్లపై భారీ విజయాలుసాధిస్తేనే జట్టు ప్లే ఆఫ్స్‌పై ఆశలుంటాయి. వరుస విజయాలతో సీజన్‌ల దూకుడుగా ఉన్న ప్లే ఆఫ్స్ చేరేఛాన్స్ మాత్రం పంజాబ్‌కింగ్‌సకు 14శాతమే. పంజాబ్‌ప్లేఆఫ్ ఛాన్స్‌లు ఇపుడు ఢిల్లీచేతుల్లో ఉన్నాయి. ఇక పది మ్యాచ్‌ల్లో 4 విజయాలుసాధించిన సన్‌రైజర్స్ జట్టు తొమ్మిదోస్థానంలో ఉంది. జట్టు ప్లేఆఫ్స్ చేరేచాన్స్ 13శాతమే. నాలుగుమ్యాచ్‌ల్లో గెలిస్తేనే ప్లేఆఫ్స్‌కు చేరుతుంది. ఒక్కమ్యాచ్‌లో ఓడినా టోర్నీనుంచి నిష్క్రమించినట్లే. గుజరాత్‌జట్టుతో ఓడినా ఆర్సీబీ, ముంబయి, లక్నోలపై గెలిస్తే ప్లే ఆఫ్స్ ఆజట్లకు కష్టం అవుతుంది. ఇక ఢిల్లీకేపిటల్స్ అవకాశాలు కేవలం రెండుశాతమే ఉన్నాయి. ఏదైనా మిస్టరీ జరిగితే తప్ప ఆ జట్టు లీగ్‌నుంచి నిష్క్రమించక తప్పదు. చివరి మూడు మ్యాచ్లల్ల ఆజట్టు పంజాబ్‌తో రెండుసార్లు, చెన్నైతోను తలపడాల్సి ఉంటుంది.




## చిన్ననాటి కోచ్‌ను గుర్తుచేసుకున్న కింగ్‌కోహ్లీ

**ముంబయి:** టీమిండియా సూపర్‌స్టార్ విరాట్‌కోహ్లీ తనకు అవకాశం వచ్చిన ప్రతిసారి తన కెరీర్‌లో చిననాటి గురువు రాజ్‌కుమార్‌శర్మ పాత్ర ఎంతో ఉందని చెపుతుంటాడు. ఆయే తన సత్తా గుర్తించాడని ఇప్పటికే ఎన్నోసార్లుచెప్పాడు. కోహ్లీకి తొమ్మిదేళ్లవయసునుంచే రాజ్‌కుమార్‌వద్ద శిక్షణ తీసుకున్నాడు. చిన్నవయసులోనే కోహ్లీ ట్యాలెంట్ గుర్తించినరాజ్‌కుమార్‌శర్మ ఆతనికోసం ప్రత్యేకమైన కోచింగ్ రెజిమెన్‌తయారుచేసాడు.ప్రత్యేకశ్రద్ధతో కోహ్లీని తీర్చిదిద్దాడు. అదేకృషి ఇపుడు ప్రపంచం గర్వపడే విధంగా కోహ్లీ గొప్ప ఆటగాడిగా నితలిచాడు. తాజాగా మరోసారి రాజ్‌కుమార్‌శర్మకు కోహ్లీధన్యవాదాలు తెలిపాడు. తన కెరీర్‌లో రాజ్‌కుమార్‌శర్మ పాత్ర ఎంతోకీలకమని చెపుతూ సోషల్‌మీడియాలో ఎమోషనల్‌పోస్టుపెట్టాడు. ఇన్నేళ్లుగా తనకు మార్గదర్శనంచేస్తున్న ఆయనకు ధన్యవాదాలు చెప్పాడు. కొందరుక్రీడలు ఎప్పుడూ రెండో ఆలోచనగానే మిగిలిపోతాయనిఅలాంటిది ఆరంభంనుంచి నీసత్తాను ఎవరైనా నమ్మితే వాళ్లగొప్పతనాన్ని సెలబ్రేట్‌చేసుకోవడం చాలా ముఖ్యం అని ఫీలవుతానని కోహ్లీపోస్టుపెట్టాడు. కోచ్‌గానేకాకుండా ఒక మెంటార్‌గా నాక్రీడాప్రయాణంలో నావెంటే ఉండి మద్దతుగానిలిచిన రాజ్‌కుమార్‌శర్మసర్‌కు నేను జీవితాంతం రుణపడి ఉంటానని తన గురువకు ధన్యవాదాలుతెలిపాడు.

## ఫిట్‌నెస్‌తో ఉన్నా కెప్టెన్ బౌలింగ్‌ఛాన్స్ ఇవ్వడంలే: శార్దూల్‌ఠాకూర్

**న్యూఢిల్లీ:** ఫిట్‌నెస్‌సమస్యలతో తానుబాధపడుతున్నట్లు వస్తున్న వార్తల్లోనిజంలేదని కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బౌలింగ్ ఆల్‌రౌండర్ శార్దూల్‌ఠాకూర్ అన్నాడు. ఫిట్‌గానే ఉన్నా తమ కెప్టెన్ బౌలింగ్ ఇవ్వడంలేదని తెలిపాడు. ఐపిఎల్ 2023సీజన్‌లోఎనిమిది మ్యాచ్లఉ ఆడిన శార్దూల్‌ఠాకూర్ బ్యాటింగ్‌లో 109 పరుగులుచేస్తే బౌలింగ్‌లో 15 ఓవర్లుకూడా వేయలేదు. ఆరు ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు మాత్రమేతీసాడు. సీజన్‌మధ్యలో గాయంతో జట్టుకు దూరం అయిన శార్దూల్ తర్వాత రీఎంట్రీ ఇచ్చినా గతంలోలా ఎక్కువోవర్లు బౌలింగ్ చేయలేదు. దాంతో ఆతడు ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటున్నాడని ఇంగ్లండ్ వేదికగా ఆసీస్‌తోజరిగే డబ్ల్యుటిసి ఫైనల్ ఆడటం కష్టమేననే వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే శార్దూల్‌ఠాకూర్ తాను ఎందుకు బౌలింగ్‌చేయడంలేదో చెప్పాడు. మాజట్టునిండా ఆల్‌రౌండర్లు ఉన్నారని, 11 మందిలో ఎనిమిది మంది బౌలర్లు ఉన్నారని, నాతోపాటు ఆండ్రీ రస్సెల్, సునీల్‌నరైన్, వెంకటేశ్ అయ్యర్‌వంటి ఆల్‌రౌండర్లున్నారని కెప్టెన్ రాణాకూడా ప్రతి మ్యాచ్‌లో ఒకటిరెండుఓవర్లు బౌలింగ్‌చేస్తున్నాడని, సీజన్‌మధ్యలో చిన్నగాయం అయి తగ్గిందని శార్దూల్‌చెప్పాడు.



## ఐసిసి ర్యాంకుల్లో నంబర్‌త్రీ భారత్!

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజాగా విడుదలచేసిన వన్డే ర్యాంకుల్లో భారత్‌మూడోస్థానానికి పడిపోయింది. ఆస్ట్రేలియా టీమ్ ప్రస్తుతం 118 పాయింట్లతో నంబర్‌వన్ స్థానంలో కొనసాగుతుండగా పాకిస్థాన్ టీమ్ 116 పాయింట్లతో రెండులో ఉంది. కానీ కేవలం ఒక పాయింట్ తేడాతో భారత్‌మూడోస్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది. గత ఏప్రిల్‌లోన్యూజిలాండ్‌తో పాకిస్థాన్ జట్టు ఐదు వన్డేల సిరీస్‌ని తమ సొంత గడ్డపై ఆడింది. ఈ సిరీస్‌లో తొలినాలుగు మ్యాచ్‌ల్లో గెలిచిన పాక్ చివరి వన్డేలో ఓటమిపాలయింది. అయితే ఆసిరీస్‌ను 4:1తో దక్కించుకున్న పాక్ ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో రెండుకి చేరింది. మరోవైపు భారత క్రికెటర్లుప్రస్తుతం ఐపిఎల్ 2023లో ఆడుతున్నారు. దాంతో టీమిండియా మరికొన్నిరోజులు వన్డేలు ఆడే అవకాశం లేదు. వన్డే ర్యాంకింగ్స్‌లో ఈ మూడు దేశాలు టాప్3లో ఉంటే తర్వాత న్యూజిలాండ్ 104 పాయింట్లతోను, ఇంగ్లండ్ 101, దక్షిణాఫ్రికా 101, బంగ్లాదేశ్ 97, ఆఫ్ఘనిస్తాన్ 88, శ్రీలంక 80, వెస్టిండీస్ 72 పాయింట్లతో ఉన్నాయి. ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో భారత్‌జట్టు అగ్రస్థానంలో ఉంటే ఇంగ్లండ్,న్యూజిలాండ్, పాకిస్థాన్‌తర్వాతస్థానాల్లో ఉన్నాయి. అలాగే టెస్టు ర్యాంకింగ్స్లఓను భారత్ నంబర్‌వన్‌స్థానంలో ఉంది. పాక్ మాత్రం ఆరోస్థానంలోకి పడిపోయింది.

## భారత్‌లో తమ జట్టు ఆడేందుకు మా సర్కారు ఒప్పకోదు

### పాక్‌బోర్డుఛైర్మన్ నజీమ్‌సేథి



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2023 వేదిక, వివాదం తర్వాతజరిగిన పరిణామా లనేపథ్యంలో పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు ఛైర్మన్‌నజమ్‌సేథీ సంచలన వ్యాఖ్యలుచేసాడు. వన్డే వరల్డ్‌కప్ 2023కోసం తమ జట్టు భారత్‌లో అడుగు పెట్టేందుకు పాకిస్థాన్‌ప్రభుత్వం ఒప్పుకోదని చెప్పాడు. పాకిస్థాన్ ఆడాల్సిన మ్యాచ్‌లు తటస్థ వేదికలపై నిర్వహిస్తేనే తాము ప్రపంచకప్ ఆడతామని లేదంటే లేదని తెగేసి చెప్పాడు. భారత్‌పాక్‌జట్లమధ్య ప్రపంచకప్ మ్యాచ్ అక్టోబరు 15న అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుందన్న ప్రచారంతో పిసిబిఛైర్మన్ వివరణ ఇచ్చాడు. ఆసియాకప్ వేదిక మార్పుతోనే వివాదం మొదలయిందని, భద్రతా కారణాలతో పాక్‌లో ఆసియాకప్ ఆడితే తాము పాల్గొనేదిలేదని బిసిసిఐ చెప్పింది. దీనితో పిసిబి వెనక్కుతగ్గింది. తటస్థవేదికపై అంటే యుఎఇ భారత్ ఆడాల్సిన మ్యాచ్‌లు నిర్వహించేప్రతిపాదన తెచ్చింది. ఒదుకు ఐబిసిసిఐ అంగీకరించింది. దీనితో మెగా టోర్నీ సజావుగా సాగుతుందనిభావించారు. అయితే ఆసియాకప్‌జరిగే సెప్టెంబరు మాసంలో యుఎఇలో ఎండలు అధికంగా ఉంటాయని సాకుగా చూపుతు శ్రీలంక, బంగ్లాదేశ్ దేశాలు యుఎఇ ప్రతిపాదనకు ససేమిరా అంటున్నాయి. దీనితో రంగంలోకి దిగిన ఎసిసి, యుఎఇ పాక్‌లలోకాకుండా టోర్నీ మొత్తం శ్రీలంకలోనిర్వహించేప్రతిపాదన తెచ్చింది. ఈ ప్రతిపాదనకు పాక్‌బోర్డు అంగీకరించలేదు. భారత్ మ్యాచ్‌లను యుఎఇలో నిర్వహిస్తే తాము అంగీకరించినపుడు కొత్తగా శ్రీలంక, బంగ్లాదేశ్‌లు అనవసరమైన లొల్లిచేయడం సరికాదని చెపుతోంది. గతంలో ఐపిఎల్, ఆసియాకప్ టి20 టోర్నీలు ఆగస్టు, సెప్టెంబరునెలల్లో యుఎఇలో జరిగిన అంశాన్ని గుర్తుచేస్తూ కాదూ కూడదని టోర్నీని శ్రీలంకలోనిర్వహిస్తామంటే తాము నిష్క్రమిస్తామని పాక్‌బోర్డు బెదిరిస్తున్నది. అదే వ్యాఖ్యలను ఇపుడు నజీమ్‌సేథి కూడా చెప్పారు.



## తండ్రికాబోతున్న మాక్స్‌వెల్

**ముంబయి:** ఐపిఎల్ 2023లో మంచి ఫామ్ చూపిస్తున్న ఆర్సీబీ బెంగళూరు బ్యాటర్ గ్లెన్‌మ్యాక్స్‌వెల్‌కు మరో గుడ్‌న్యూస్ వినిపించింది. మ్యాక్సీ భార్య వినీరామన్ గర్భవతి అన్న సమాచారం తెలిసింది. ఈ వార్తను తన సోషల్‌మీడియాలో ఆమెప్రకటించింది. గత ఏడాది మార్చిలోనే వినీ, మ్యాక్సీలు పెళ్లిచేసు కున్న సంగతి తెలిసిందే. క్రిస్టియన్ తమిళ సాంప్రదాయాలప్రకారం వివాహంచేసుకున్న ఇద్దరికీ మగబిడ్డపుట్టబోతున్నట్లు వెల్లడించింది. సెప్టెంబరులో మా కన్నులపంట రెయిన్‌బోబేబీ పుట్టబోతున్నట్లు ప్రకటించేందుకు గ్లెన్,నేను చాలా సంతోషంగా ఉన్నామని, ఈజర్నీ అంత ఈజీగా సాఫీగా సాగలేదే ఆవిషయం గుర్తించడానికి కూడా ఈక్షణం చాలా ముఖ్యం అని వెల్లడించింది. వినీ పోస్టుపై టీమ్‌మేట్ కోహ్లీభార్య అనుష్కశర్మతోపాటు ఆరోన్‌ఫించ్‌భార్య అమీ ఫించ్,ఉస్మాన్‌ఖవాజా భార్య రాచెల్ ఖవాజా తదితరులు స్పందించారు. ఈ ప్రత్యేకసందర్భం పురస్కరించుకుని మ్యాక్స్‌వెల్ జంటకు అభినందనలు తెలిపారు.

## అష్నీర్ గ్రోవర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు..

**ముంబై, మే 11:** దేశంలో వేగంగా మార్కెట్లోకి చొచ్చుకొచ్చిన పేమెంట్స్ యాప్ భారత్ పే. అయితే ఈ కంపెనీని స్థాపించిన గ్రోవర్ కుటుంబం నాటకీయ కారణాలతో కంపెనీ నుంచి బయటకొచ్చిన విషయం విదితమే. అయితే తాజాగా భారత్‌పే మాజీ మేనేజింగ్ డైరెక్టర్ అష్నీర్ గ్రోవర్, ఆయన కుటుంబంపై ఎఫ్ఐఆర్ నమోదైంది. మోస, ఫోర్జరీ, నేరపూరిత కుట్ర వంటి 8 సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఎఫ్ఐఆర్‌లో గ్రోవర్‌తో సహా ఐదుగురు కుటుంబసభ్యులు రాడార్ కిందకు వచ్చారు. ఇందులో గ్రోవర్ భార్య మాధురీ జైన్ గ్రోవర్, అతని అన్నదమ్ములు శ్వేతాంక్ జైన్, దీపక్ గుప్తా, సురేష్ జైన్ ఉన్నారు. కుటుంబ సభ్యులు పొందే సేవలకు అనుసంధానించబడిన ట్రావెల్ ఏజెన్సీలకు గ్రోవర్ అక్రమ చెల్లింపులు చేశారని ఆర్థిక నేరాల విభాగం ఆరోపించింది. గ్రోవర్ 86 నకిలీ, తప్పుడు ఇన్




వాయిస్‌లను ఉపయోగించి నకిలీ మానవ వనరుల సలహాదారులకు గ్రోవర్, ఇతరులు రూ.7.6కోట్ల మేర అక్రమ చెల్లింపులు చేశారని ఆరోపించబడింది. ఈక్రమంలో సాక్ష్యాలను నాశనం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. నేరం రుజువైతే గ్రోవర్ కుటుంబ సభ్యులకు గరిష్టంగా 10యేళ్ల జైలు శిక్ష పడనున్నట్లు తెలుస్తోంది. గ్రోవర్ కుటుంబ సభ్యులు ఫిన్‌టెక్ యూనికార్న్‌ను దాదాపు రూ.81 కోట్ల మేర మోసగించారని ఎఫ్ఐఆర్‌లో వెల్లడించబడింది. జనవరి 2022లో ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణలు రావడంతో గ్రోవర్‌ను కంపెనీ మార్చిలో తొలగించింది.

## హిండెన్‌బర్గ్‌కు షాక్..అదానీకి అనుకూలంగా మారిషస్

**ముంబై, మే 11:** జనవరి చివర్లో అమెరికా సంస్థ హిండెన్‌బర్గ్ భారత బిజినెస్ టైకూన్ గౌతమ్ అదానీకి చెందిన వ్యాపారాలపై నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక భారత స్టాక్ మార్కెట్లలో కల్లోలాన్ని సృష్టించిన విషయం విదితమే. ఈ ఆరోపణల నేపథ్యంలో సెబి వంటి సంస్థలు కూడా నిజానిజాలను బయటకు తీసుకొచ్చేందుకు దర్యాప్తు ప్రారంభించాయి. తాము ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని ఇన్వెస్టర్లలో ధైర్యాన్ని నింపేందుకు అదానీ గ్రూప్ చేయని ప్రయత్నాలు లేవు. అప్పులను ముందుగా చెల్లించడం నుంచి విదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షించడం వరకు అనేక ప్రణాళికలను అవలంబించింది. అయితే ఈ క్రమంలో మారిషస్‌లో ఉన్న బూటకపు కంపెనీల నుంచి డబ్బును అదానీ గ్రూప్ రీరూట్ చేసిందంటూ అతిపెద్ద ఆరోపణలను కూడా చేసింది. ఆ కంపెనీలను వినియోగించుకుని షేర్ ధరలను ప్రభావితం చేసిందని అదానీపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసింది. అయితే వీటికి తాజాగా గట్టి సమాధానం దొరికిందని చెప్పుకోవచ్చు. ఈ క్రమంలో మారిషస్ ఆర్థిక సేవల మంత్రి మహేన్ కుమార్ సీరుత్తున్ దేశ పార్లమెంట్‌లో కీలక కామెంట్స్ చేశారు. ఇవి ఆదానీ గ్రూప్‌కు ఊతమిచ్చేందుకు దోహదపడ్డాయి. తమ దేశంలో షెల్ కంపెనీలు ఉన్నాయంటూ అమెరికా రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ నిరాధారమైన, తప్పుడుఏ ఆరోపణలు చేసిందని మంత్రి వెల్లడించారు. మారిషస్ సిఇసిడికి కట్టుబడి ఉందని చెప్పారు. ఒక పార్లమెంట్ సభ్యుడు లిఖితపూర్వక నోటీసుకు మంత్రి ఇలా బదులిచ్చారు. చట్టం ప్రకారం షెల్



కంపెనీలకు మారిషస్‌లో అనుమతి లేదని మారిషస్ ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఇప్పటి వరకు ఎలాంటి ఉల్లంఘనలు కనుగొనలేదని మంత్రి వెల్లడించారు. ఫైనాన్షియల్ సర్వీసెస్ కమిషన్ హిండెన్‌బర్గ్ నివేదికను పరిగణనలోకితీసుకుందని, అయితే రెగ్యులేటర్ చట్టం గోప్యత నిబంధనకు కట్టుబడి ఉందని అందువల్ల వివరాలను వెల్లడించలేమని ఆయన అన్నారు. మొత్తానికి తమ దేశంలో ఎలాంటి షెల్ కంపెనీలు లేవని పార్లమెంట్ సాక్షిగా మారిషస్ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలు అదానీ గ్రూప్‌కు పెద్ద ఊరటను అందిస్తున్నాయి.

## ముడి సోయా, సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై సెస్ రద్దు

**న్యూఢిల్లీ, మే 11:** ముడి సోయాబీన్, పొద్దుతిరుగుడు నూనెల దిగుమతులకు సాధారణ కస్టమ్స్ సుంకం నుంచి కేంద్ర ఆర్థిక శాఖ మినహాయింపునిచ్చింది. అలాగే అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను కూడా తొలగించింది. ఈ మినహాయింపులు జూన్ 30 వరకు కొనసాగుతున్నట్లు తెలిపింది. ఈ మినహాయింపులు పొందడానికి కేంద్రం కొన్ని షరతులు విధించింది. టారిఫ్ రేట్ కోటా లైసెన్స్ ఉన్న దిగుమతిదారులకు మాత్రం సుంకాల నుంచి మినహాయింపులు లభిస్తాయని స్పష్టంచేసింది,. టీఆర్‌క్యూ ప్రకారం కేంద్రం విధించిన పరిమితి మేరకు నూనెలను దిగుమతి చేసుకుంటే తక్కువ సుంకాలు వర్తిస్తాయి. పరిమితి దాటితే అధిక సుంకం వర్తిస్తుంది. ముడి సోయా, సన్‌ఫ్లవర్ నూనెలకు దిగుమతి సుంకం నుంచి మినహాయింపునిస్తూ కేంద్రం నోటిఫికేషన్ కూడా జారీచేసింది. గురువారం నుంచే మినహాయింపులు అమల్లోకి వస్తున్నట్లు ప్రకటించింది.



## మాన్‌కైండ్ ఫార్మాపై ఐటి దాడులు..

**న్యూఢిల్లీ మే 11:** దేశీయ ఫార్మా దిగ్గజాల్లో ఒకటైన మాన్‌కైండ్ ఫార్మా కార్యాలయాలపై ఆదాయపు పన్ను అధికారులు దాడులు చేపట్టారు. అందిన సమాచారం ప్రకారం ఐటి శాఖ ఢిల్లీలోని కంపెనీ కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తోంది. ఈ వారం మార్కెట్లోకి ఐపిఒగా వచ్చి విజయవంతంగా స్టాక్ లిస్ట్ జరిగిన తర్వాత తాజా చర్యలు వచ్చాయి. అయితే కంపెనీ కార్యాలయాలపై ఐటి దాడుల నేపథ్యంలో కంపెనీ షేర్లు దాదాపు 5.5 శాతం మేర క్షీణించాయి. అయితే దీనిపై అటు ఐటి అధికారుల నుంచి కానీ, ఇటు కంపెనీ యాజమాన్యం నుంచి కానీ ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఎందుకు ఈ దాడులు జరుగుతున్నాయనే విషయంపై ఇప్పటి వరకు స్పష్టత లేదు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, పన్ను ఎగవేత ఆరోపణలపై ఆదాయపు పన్ను శాఖ గురువారం మాన్‌కైండ్ ఫార్మా కార్యాలయాల్లో సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. డిపార్ట్‌మెంట్ ఢిల్లీలోని కంపెనీ ప్రాంగణాలు, సమీపంలోని ప్రదేశాలను శోధిస్తోంది. కంపెనీకి సంబంధించిన పత్రాలను తనిఖీ చేస్తోంది. ఈ క్రమంలో కొందరిని ప్రశ్నిస్తున్నట్లు వెల్లడైంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. తర్వాత పరిమిత శ్రేణిలో కదలాడుతూ ఆఖరికి ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 62,158.10 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై ఇంట్రాడేలో 62,168.22 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 35.68 పాయింట్లు క్షీణించి 61,904.52 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 18,357.80 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 18.10 పాయింట్లు క్షీణించి 18,297 పాయింట్ల వద్ద నిలిచింది. టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, మారుతి సుజుకి, ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, టైటాన్ కంపెనీ, విప్రో, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ, నెస్లే ఇండియా, ఐటిసి వంటి షేర్లు అత్యధికంగా క్షీణించాయి. నాలుగోత్రైమాసికంలో ఏసియన్ పెయింట్స్ ఆదాయం 11 శాతం పెరిగింది. నికర లాభంలో 44శాతంవృద్ధి నమోదైంది. ఒక్కోషేరుపై రూ.21.25 డివిడెండ్ ప్రకటించింది. దీంతో కంపెనీ షేరు విలువ 3.34 శాతం పెరిగి రూ.3,143 వద్ద నిలిచింది.



## తొమ్మిదేళ్ల కనిష్టానికి స్టార్టప్‌ల నిధులు!

**న్యూఢిల్లీ, మే 11:** దేశీయ స్టార్టప్ కంపెనీలు నిధులు సేకరించడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. నిధుల సమీకరణతో పాటు ఒప్పందాల సంఖ్యాపరంగా ఈ యేడాది ఏప్రిల్‌లో స్టార్టప్ కంపెనీల నిధుల సేకరణ తొమ్మిదేళ్ల కనిష్టానికి చేరుకుంది. భారత స్టార్టప్‌లలో గత నెల ఏంజెల్ ఇన్వెస్ట్‌మెంట్, వెంచర్ కేపిటల్ ఫండింగ్ 58 ఒప్పందాలు చేసుకోగా, సుమారు రూ.3,120 కోట్ల నిధులను పెట్టుబడిగా పెట్టాయి. ప్రముఖ పరిశోధనా సంస్థ విసి సర్కిల్ ప్రకారం, తొమ్మిదేళ్లలోనే ఎన్నడూ లేనంత ఎక్కువ నిధులను స్టార్టప్ కంపెనీలు రాబట్టాయి. గతేడాది ఏప్రిల్‌లో భారతస్టార్టప్‌లు 146ఒప్పందాల ద్వారా సుమారు రూ.28వేల కోట్ల విలువైన నిధులను సమీకరించాయి. ఈ యేడాదిలో ఇప్పటివరకు గత యేడాది వచ్చిన దాంతో మొత్తానికి దగ్గరగా కూడా లేకపోవడం విశేషం. ఈ యేడాది మార్చిలో స్టార్టప్‌లకు మెరుగైన నిధులు వచ్చాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం పరిస్థితులు చుట్టుముట్టడం, స్టాక్ మార్కెట్లలో అస్థిరత, కీలక వడ్డీరేట్లు పెరగడం వంటి అంశాల కారణంగా పెట్టుబడిదారులు స్టార్టప్‌లలో ఇన్వెస్ట్ చేసేందుకు వెనుకాడారు. దాని వల్లే స్టార్టప్‌లు విపరీతమైన నగదు కొరత సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయని విసి సర్కిల్ పేర్కొంది.




# వాణిజ్యం

## మైక్రోసాఫ్ట్ ఉద్యోగులకు షాక్

**వాషింగ్టన్, మే 11:** మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల కష్టకాలం ఇంకా కొనసాగుతోంది. ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ యాజమాన్యం తాజాగా మరో షాకిచ్చింది. ఆర్థిక సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ యేడాది సంస్థలోని ఫుల్‌టైం ఉద్యోగుల జీతాలను పెంచబోమని తాజాగా స్పష్టం చేసింది. బోనస్‌లు, స్టాక్ అవార్డులు, ఇతర ప్రోత్సాహకాలు మాత్రం యధాతథంగా కొనసాగుతాయని చెప్పింది. ఈ జనవరిలో మైక్రోసాఫ్ట్ ఏకంగా 10వేల మందిని తొలగించిన విషయం విదితమే. ఈ విషయమై మైక్రోసాఫ్ట్ ప్రతినిధి తాజాగా స్పందిస్తూ, సంస్థ ఉద్యో




గులు, వ్యాపారం, భవిష్యత్తుకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సంస్థలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్న తరుణంలో ఇది మరింత ఆవశ్యకమని చెప్పారు. సంస్థ సిఇఒ సత్య నాదెళ్ల సారథ్యంలో మైక్రోసాఫ్ట్ కృత్రిమ మేథపై దృష్టిసారించిన విషయం విదితమే. చాట్‌జిపిటి రూపకర్త ఓపెన్ ఏఐ సంస్థలో పెట్టుబడులు కుమ్మరించింది. అంతేకాకుండా ఏఐ ఉత్పత్తులను బింగ్ సర్చ్ ఇంజిన్‌తో పాటూ మైక్రోసాఫ్ట్ ఇతర ఉత్పత్తుల్లో సమ్మిళితం చేస్తోంది. మైక్రోసాఫ్ట్‌లో ప్రస్తుతం జరుగుతున్న ప్లాట్‌ఫాం షిఫ్ట్‌కు సంబంధించి ఉద్యోగులకు సత్య నాదెళ్ల ఇటీవలే ఓ లేఖ రాశారు. ఆర్థిక అనిశ్చితి, పెరుగుతున్న పోటీ, కృత్రిమ మేథ రంగంలో మార్పుల నేపథ్యంలో మైక్రోసాఫ్ట్‌లో కీలక మార్పులు జరుగుతున్నాయని ఆయన తన లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు.

Mankind
Serving Life

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.